ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

బుధవారము, మార్చి 22, 2006

12 వ శా.స. VI స. వాల్యూం -- V నంబరు --1

శక సంవత్సరము - 1928, చైత్రం - 1

## WEDNESDAY, THE 22nd MARCH, 2006

**12 L.A. VI S. VOL-- V No. - 1**

**1 - Chaitra, 1928 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా.(శ్రీమతి) కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**( ఆరవ సమావేశము : ఇరవైఐదవరోజు )**

**బుధవారము, మార్చి 22, 2006**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. జీరో అవర్

5. స్పెషల్ మెన్షన్

6. సభాసమక్షంలో ఉంచి న పత్రములు

7. ప్రభుత్వ బిల్లు

    1. 2006, ఆంధ్రప్రదేశ్ ఆక్వా కల్చర్ విత్తనాల (నాణ్యత నియంత్రణ) బిల్లు
    2. 2006, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ (సవరణ)బిల్లు
    3. 2006, ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక (సవరణ) బిల్లు

    (ప్రతిపాదించబడినవి)

8. వివరణ

2006, మార్చిలో సంభవించిన భారీవర్షాలు వడగళ్లవా వలన కలిగిన హాని/నష్టాలకు సంబంధించి

&&&&&&

## సభా కార్య క్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: Today I have received the Adjournment Motions:

1. Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao garu and others regarding bringing forward a legislation to prevent the exploitation of people from Telangana Region migrating to other States and countries for employment by contractors and agents is disallowed.

2. Adjournment Motion given notice of by Sri N. Narsimhaiah garu and others regarding encroachment of tribal lands by non-tribals in East and West Godavari Districts and foisting of false cases against people supporting the cause of tribals is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding issue of pattas to all eligible poor people living in Government lands for last 15 years lifting the ban on allotment of house sites in Hyderabad and Ranga Reddy Districts is disallowed.

4. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding attempts of the Government to divert six hundred crores of rupees from T.T.D. funds to Government Treasury by amending the T.T.D. Act is disallowed.

5. Adjournment Motion given notice of by Sri K. Ramulu garu regarding establishment of new market committes at Mallapur, Kathlapur, Medipalli and Ibrahimpatnam of Metpalli constituency is disallowed.

6. Adjournment Motion given notice of by Sri L. Raja Rao garu regarding illegal detention of dalit students of Osmania University by the Mahabubnagar Police is disallowed.

As all the Adjournment Motions have been disallowed, now let us go to the Question Hour. Question No. 4817 is postponed at the request of the Member.

(Interruptions)

Dr. G. Vijaya Rama garu, we will take-up your issue at an appropriate time.

(At this juncture, Members of all the Political Parties representing in the House were displaying the placards consisting of different slogans)

No placards please.

(Interruptions)

Issues raised by Sri N Narasimhaiah, Ch. Vankat Reddy, K.Ramulu, G. Kishan Reddy and others, can be settled during the course of the session while the issue raised by Sri T. Devender Goud, it is very clear, the matter was closed yesterday itself and the Government had also given an elaborate reply over that and that the Government had also come forward to place the files concerned before the Minister for Medium and Major Irrigation. Now, I am appealing to all the Floor Leaders once again that if you are not satisfied with that, you all have various legislative options before you. Your demand has been met. Please cooperate with the Chair.

(Interruptions)

It will be irrelevant if you again try to take-up the issue and go into the subject.

(Interruptions)

I am appealing to all the Floor Leaders once again that if you are not satisfied with that, you all have various legislative options before you. Your demand has been met. Please cooperate with the Chair. I have to take-up the other issues.

(Interruptions)

Sri Ch. Venkat Reddy garu as regards your issue, the Minister concerned has assured to look into the matter, you please meet him.

(Interruptions)

In-principle, the Government has agreed to keep the files before the Minister concerned....

శ్రీ కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం): సార్, మీరు మాకు మాట్లాడడానికి తప్పక అవకాశం కల్పిస్తామన్నారు.అందుకనే గవర్నమెంటు వారు రిప్లై పేరుతో ఐదు గంటల పాటు మమ్మల్ని తిట్టినా ఓపికతో విన్నాము.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ (మేడ్చల్): స్పీకర్ సార్, గవర్నమెంటు వర్శన్ పై మా వర్శన్ ఏమిటన్నది చెప్పడానికి మాకు కూడా అవకాశం ఇవ్వాలి కద సార్? మాకు కూడా మాట్లాడడానికి అవకాశమిస్తామని చెప్పి మీరు మాట ఇచ్చారు. మీరు ఆ మాట నిలబెట్టుకోకుండా అబ్‌రప్ట్‌గా హౌస్‌ను అడ్జర్న్ చేశారు. మా వర్శన్ ఏమిటో కూడా చెప్పుకోవాలి కద సార్?

మిస్టర్ స్పీకర్: దేవేందర్ గౌడ్ గారూ, అచ్చన్నాయుడు గారూ, మీరు ఏదైతే ఇస్యూ రెయిజ్ చేస్తున్నారో...... ఆ మ్యాటర్‌కు సంబంధించి ఇటీజ్ వెరీ క్లియర్....... నిన్ననే ఆ డిబేట్‌కి మినిస్టర్ గారు రిప్లై చెప్పారు. మీకు తెలుసు. సుమారు 16 గంటల 19 నిమిషాలు డిబేట్ జరిగింది. దానికి సుమారు మూడు గంటల 38 నిమిషాల పాటు రిప్లై వచ్చింది. రిప్లై వచ్చిన తరువాత ఫైనల్‌గా మినిస్టర్ గారు మీపరిశీలన కొరకు ఫైల్స్ వుంచుతామన్నారు. కాబటి వెళ్లి ఆ ఫైల్స్ చూడండి. చూసిన తరువాత మీరు సంతృప్తి చెందకపోతే మీ ఆప్షన్స్ మీకున్నాయి. ఇప్పుడుమళ్లీ సబ్జెక్ట్‌లోకి వెళ్లి ఈ విధంగా చేయడం చేయడం మంచిది కాదు. ఇంకా వేరే అజెండాకు వెళ్లాలి. మిగతా ఇస్యూస్ టేకప్ చేయాలి. మిగతా ఇస్యూస్ పైన మీరు మాట్లాడాలి. కనుక దయచేసి కో ఆపరేట్ చేయండి.
ఉ.8.40

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): గిరిజనుల సమస్య సార్ ఇదీ. వాళ్ల మీద కేసులు పెట్టి మూడు నెలలు అయింది . ఐపిసి 370 క్రింద కేసులు పెట్టారు సార్. ఆ జిల్లా కలెక్టర్ పోలీసులతో కుమ్మక్కై హింసిస్తున్నారు సార్ గిరిజనులను . కావాలని గిరిజనుల మీద తప్పుడు కేసులు పెట్టిస్తున్నారు.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి) : హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతున్నాం సార్. నిన్న మంత్రిగారు చెప్పింది అర్బన్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌కు సంబంధించిన విషయం, దీని గురించి వారు చెప్ప లేదు.

మిస్టర్ స్పీకర్ ః నేను మంత్రిగారితో మాట్లాడి మీకు చెబుతాను, దీనికి సంబంధించి నేనొక సమావేశాన్ని ఏర్పాటు చేయిస్తాను, నేను దీన్ని ఎగ్జామిన్ చేస్తాను. I will see that in some other form it is taken up. Kindly resume your seat. వెంకటరెడ్డిగారూ, ఏ ఫార్మ్‌లో ఈ ఇష్యూను హౌస్‌లో డిస్కస్ చేయాలో ఆలోచిద్దాం . కిషన్‌రెడ్డిగారూ, దయచేసి కూర్చోండి.

శ్రీ నోముల నర్సింహయ్య ః సార్, గిరిజనులను పట్టించుకోవడం లేదు ఈ ప్రభుత్వం . వాళ్ల మీద తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ ః ఇప్పుడు క్వశ్చన్ అవర్ టేకప్ చేస్తున్నాం . నర్సింహయ్యగారూ, మీరు లేవనెత్తిన అంశం నాకు తెలుసు, I am not disputing it. Try to understand. దీన్ని చర్చించడానికి I will find a way out. We are losing lot of time. Rajarao garu, you can raise this issue in Zero Hour. Kishan Reddy garu, no placards please.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్)ః ఇవి ప్లకార్డులు కాదు సార్, పోస్టర్స్ సార్.

MR. SPEAKER : No posters, no placards please.

శ్రీ నోముల నర్సింహయ్య ః ఐపిసి 370 క్రింద కేసులు పెడుతున్నారు సార్ గిరిజనుల మీద. ఇంతకంటె దారుణం, అన్యాయం ఏముంది సార్?

MR. SPEAKER : Rajarao garu, I am saying that you will be allowed to raise your issue in Zero Hour. Kishan Reddy garu, you can also raise your issue in Zero Hour.

శ్రీ నోముల నర్సింహయ్య ః అన్ని రకాలుగా గిరిజనులను హింసిస్తున్నారు సార్. పరిస్థితి చాలా ఇబ్బందిగా వుంది.

మిస్టర్ స్పీకర్ ః నర్సింహయ్యగారూ, దయచేసి వినండి. మీరు రెయిజ్ చేసిన అంశాన్ని చర్చించడానికి I will find a way out. ఏ ప్రొసీజర్ ప్రకారం చర్చించాలో I will examine and get back to you. I will sort it out అని చెప్పాను కదా !

శ్రీ నోముల నర్సింహయ్య ః కలెక్టర్ చెప్పిన మాటలు విని పోలీసులు నిర్ధాక్షిణ్యంగా గిరిజనుల మీద కేసులు పెడుతున్నారు సార్.

మిస్టర్ స్పీకర్ ః రాజయ్య గారూ, మీరు ఆ ప్రాంతం నుంచి వచ్చారు కాబట్టి మీకు ఆ ఇష్యూ ఇంపార్టెంట్. దాన్ని ఈ సభలో ఏవిధంగా టేకప్ చేయాలో I will get back to you. You meet me, I will tell you. రాజారావుగారు, మిమ్ములను జీరో అవర్‌లో ఎలౌ చేస్తాను, దయచేసి కూర్చోండి.

శ్రీ నోముల నర్సింహయ్య ః స్పీకర్ సార్, మా ఇష్యూ మీద స్టేటుమెంటు ఇచ్చి చర్చ పెట్టమనండి.

మిస్టర్ స్పీకర్ ః దానికి స్టేటుమెంటు ఇవ్వాలా, లేక చర్చ చేపట్టాలా అన్నది we will sort it out. Already three, four Statements are pending. వాటి గురించి కూడా మాట్లాడాలి. Either Statement or discussion, I will sort it out.

మీతో మాట్లాడుతాను, దయచేసి అర్థం చేసుకోండి. రాజయ్యగారూ, మీతో మాట్లాడతానని చెప్పాను కదా ! I will speak to you and find out a way out. దయచేసి మీరంతా కూర్చోండి.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): 130 కేసులు పెట్టారు సార్.

MR. SPEAKER : I am repeatedly telling you. This is an important issue. దీనిపై మాట్లాడడానికి చర్చ పెట్టాలా లేక స్టేటుమెంటు ఇవ్వాలా, ఏ మార్గంలో దీన్ని టేకప్ చేయాలో చెబుతానన్నాను. You kindly meet me, I will sort it out. నాతో మాట్లాడిన తర్వాత, if you are not satisfied, then we will think of as to what we have to do.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, గిరిజనుల సమస్యల మీద ప్రభుత్వంలో ఏమాత్రం కదలిక లేదు. పరిస్థితి చాలా అన్యాయంగా వుంది. మీతో మాట్లాడాము, , హోం మినిస్టర్‌గారితో మాట్లాడాము . హోం మినిస్టర్‌గారిని భరించే స్థితిలో లేము .

శ్రీ జి. కిషన్ రెడ్డి : ఇప్పటికే టిటిడి నుంచి రూ. 33 కోట్లు తీసుకున్నారు. ఇది అన్యాయం సార్. దేవుని డబ్బులు తీసు కుంటున్నారు. హుండీలో భక్తులు వేసిన డబ్బులు ఇవి . ఈవిధంగా ప్రభుత్వం తీసుకోవడం భావ్యం కాదు అధ్యక్షా .

MR. SPEAKER : I will come to your rescue. I will sort it out as to how it could be taken up. Kindly resume your seats.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నోముల నర్సింహయ్య రెయిజ్ చేసిన ఇష్యూకు సంబంధించి గవర్నమెంటు రేపు ప్రకటన చేస్తుంది. ఆ ప్రకటనలో అన్ని వివరాలు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాం . కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతూ రూ. 600 కోట్లు టిటిడి నిధులు ప్రభుత్వం వాడుకుందని అంటున్నారు. ఇది ఎలా వుందంటే నిన్నటి వరకు ప్రధాన ప్రతిపక్షం వాళ్లు ఏవో కాగితాలు పట్టు కుని వచ్చి మాట్లాడిన బాపతుగా వుంది. కావున అందులో యధార్థం లేదు. అయినా కూడా వారు చేసిన విషయానికి సంబంధించి సంబంధిత మంత్రిగారు ............

(తెలుగుదేశం పార్టీ నుంచి అంతరాయం )

వాళ్లకు మర్యాదంటే ఏమిటోతెలియనే తెలియదు. మాట్లాడడానికి వారికి ఏమీ లేదు, ప్రభుత్వాన్ని తప్పుబట్టడానికి వారి దగ్గర ఏమాత్రం సమాచారం లేదు. అందువల్లే ఈ విధంగా వ్యవహరిస్తున్నారే తప్ప ఈ సభను సవ్యంగా నడుపుకుందామనే ఆలోచనే లేదు వారికి. టిటిడి విషయం కూడా సంబంధిత మంత్రిగారు తెలియజేస్తారు కిషన్‌రెడ్డిగారికి, ఇతర సభ్యులకు .

MR. SPEAKER : Narasimhaiah garu, Statement will be given tomorrow. Now, we will go to the Question Hour. Question No. 5390, Minister for Major & Medium Irrigation.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు – స్పీకర్‌గారు మాటను నిలబెట్టుకోవాలి – అంటూ పదేపదే గట్టిగా నినాదాలు చేశారు. )

మిస్టర్ స్పీకర్ : దయచేసి మీరు అర్థం చేసుకోండి. మీరు లేవనెత్తిన అంశం మీద 16 గంటల 19 నిముషాల పాటు చర్చ జరిగింది. దానికి 3 గంటల 35 నిముషాల పాటు ప్రభుత్వం రిప్లై ఇచ్చింది. ఆవిధంగా జరిగిన తర్వాత ఫైల్స్ పెడతామని ప్రభుత్వంవైపు నుంచి చెప్పారు.

ఉ.8.50

MR.SPEAKER: If you are not satisfied by your perusal of the files concerned with the Minister, you have different options to come back to the House. మీరు లేవనెత్తిన ఇష్యూస్ ప్రభుత్వం దగ్గర నుండి సమాచారం తెప్పించాను. చూసిన తరువాత సంతృప్తి పొందకుంటే మరల చర్చ చేద్దామంటే అంగీకరించకుంటే ఎలా? ఈ ఆప్షన్ మీకు అవైలబుల్ ఉంది. మీకు కావలసిన ఫైల్స్ చూసి సంతృప్తి పొందకుంటే ఎనీ అదర్........

(టిడిపి సభ్యులు వెల్ వద్ద నిలబడి **స్పీకర్‌గారు మాట నిలబెట్టుకోవాలి** అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

నేను చెప్పిన మాటను గౌరవించండి. నిన్న ఇష్యూ మీద మరల చర్చిస్తామని అంటున్నారు. దయచేసి ఫైల్సు చూసిన తరువాత శాటిస్ఫై కాకపోతే రండి. మరల ఇటు వైటు, అటు వైపు ఇంతే నడుస్తుంది. The Government has already agreed to your demand.

శ్రీ కె. రోశయ్య: చాలా దగ్గరలోకి వచ్చాము. చాలా బిజినెస్ ఉంది. సభ నడిచే పరిస్థితి వారికి ఆసక్తికరంగా కనపడడం లేదు.

MR.SPEAKER: I am requesting you to kindly get back to your seats. నేను రిపీటెడ్లీ చెబుతున్నాను. గం .16.19ని.ల చర్చ, 3 గంటల 30 నిమిషాలు సమాధానం అయింది. ఈ చర్చ తరువాత డిమాండ్..... మీరు ఫైల్సు చూడండి. After that you have got various options to come back to the House.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: నిన్న గం .3.30 ఇర్రిలెవెంట్ సమాధానం చెప్పినా మేము ఓపికతో మాకు అవకాశం వస్తుందని ఈచ్ పాయింట్ నోట్ చేసుకొని 1. 20 నిమిషాలు బ్రేక్ చేస్తారేమో మా వర్షన్ అయ్యే వరకు చేయవద్దని అడిగాము. శాసనసభలో జరిగే చర్చలో ఇది పర్మినెంట్ రికార్డ్. మేము వెళ్లి ఫైల్సులో ఏమి చూస్తామో, ఏమి చూడమో కాని దొంగతనం చేసినవారు, పొరపాటు చేసిన వారి దగ్గరకు వెళ్లి చూడమంటున్నారు. మేము మీ దగ్గరకు తీసుకురమ్మంటున్నాము. ఫైల్ లోపల.......

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్: అయామ్ సారీ................మరల మొదటికి తీసుకురావాలంటే ఎలా? నేను నిన్న చెప్పాను. మీరు వెళ్లి చూడండి. రెయిజ్ చేయవచ్చని మూడుసార్లు చెప్పాను. ఆల్‌రెడీ 16 గంటలు అయింది. మరల సభ ముందు మాట్లాడుతాము, మరల రెయిజ్ చేస్తామంటే , it cannot be allowed. డిమాండ్సు అంగీకరించాము కాబట్టి సబ్జక్టులోకి వెళ్లకండి. మీరు ప్రొటెస్ట్ చేయవచ్చని చెప్పాను. మరల అదే సబ్జక్టు అంటే it will not be allowed. మిగతా బిజినెస్ చేయాలి.

శ్రీ కె. రోశయ్య: శాసనసభను గౌరవ ప్రదంగా నడిపించడానికి తమరి అనుమతితో చర్చ తీసుకుంటాను. సిస్టమాటిక్‌గా ప్రప్రథమంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. శాసనసభలో అధికార పార్టీకి ఇంతమంది సభలో ఉన్నారని కాని, బిజెపికి ఇద్దరే ఉన్నారని కాని ఒక ఇండిపెండెంట్ ఉన్నా అందరికి సమయం ఇచ్చి అందరికీ న్యాయం చేయడానికి అందరి ఆలోచనలను అకామడేట్ చేయడానికి తమరు శతవిధాల ప్రయత్నం చేస్తున్నారు. ప్రధాన ప్రతిపక్షం వారి దగ్గర సరుకు అంతా అయిపోయింది. నిన్నటితో ఆంధ్ర దేశ ప్రజానీకం అర్థం చేసుకున్నారు. వేరే మార్గం లేక సభా కార్యక్రమాలకు అడ్డు తగలడానికి ప్రయత్నం

చేస్తున్నారు. ఇలా అడ్డు తగిలితే సభ నడపడం సాధ్యం కాదు. తమరు అనుమతించండి. సెలవు తీసుకుంటారు. బయటకు పంపించాలి.

Mr. Speaker, Sir, I beg to move:

"That under the sub-rule 3 of the Rule 300 of the Rules of Procedure of the Andhra Pradesh Legislative Assembly, the following Members be suspended from the service of the House for two days:

Smt. P. Aruna, Sri K. Achannaidu, Sri Babu Ramakrishna, Sri Bala Ramakrishna, Sri Y. Dayakar Rao, Sri T. Devender Goud, Sri M. Govind Reddy, Sri B.C. Govindappa, Sri K. Hrishwar Reddy, Dr. N. Janardhan Reddy, Sri K. Jogula, Sri Kala Venkata Rao, Sri P. Keshav, Sri Lalith Kumar, Sri Manohar, Sri S. Maruti, Sri K. Manohar, Sri V. Narender Reddy, D. Narendra Kumar, Ch. Rajeshwara Rao, Sri Y. Ramakrishnudu, Sri P. Ranga Naikulu, Sri Ch. Satyanarayana Murthy, Sri G. Sayanna, Smt. A. Sridevi, Smt. P. Sujatha, Sri G.S.S. Shivaji, Smt. A. Uma Madhava Reddy, Sri B. Manohar and Sri N. Chandrababu Naidu.

MR.SPEAKER: Motion moved. The question is:

"That under the sub-rule 3 of the Rule 300 of the Rules of Procedure of the Andhra Pradesh Legislative Assembly, the following Members be suspended from the service of the House for two days:

Smt. P. Aruna, Sri K. Achannaidu, Sri Babu Ramakrishna, Sri Bala Ramakrishna, Sri Y. Dayakar Rao, Sri T. Devender Goud, Sri M. Govind Reddy, Sri B.C. Govindappa, Sri K. Hrishwar Reddy, Dr. N. Janardhan Reddy, Sri K. Jogula, Sri Kala Venkata Rao, Sri P. Keshav, Sri Lalith Kumar, Sri Manohar, Sri S. Maruti, Sri K. Manohar, Sri V. Narender Reddy, D. Narendra Kumar, Ch. Rajeshwara Rao, Sri Y. Ramakrishnudu, Sri P. Ranga Naikulu, Sri Ch. Satyanarayana Murthy, Sri G. Sayanna, Smt. A. Sridevi, Smt. P. Sujatha, Sri G.S.S. Shivaji, Smt. A. Uma Madhava Reddy, Sri B. Manohar and Sri N. Chandrababu Naidu.

(Pause)

Motion was adopted and the named members are suspended from the service of the House for two days.

I request that the suspended members may please leave the House. Kindly cooperate with the Chair.

( మరల టిడిపి సభ్యులు నొక్కద్దు నొక్కద్దు మా గొంతులు నొక్కొద్దని నినాదాలు చేయసాగారు.)

ఉ.9.00

శ్రీ నోముల నర్సింహయ్య: రోజుల తరబడి ఇంత సుదీర్ఘమైన చర్చ జరిగింది. ఈ చర్చలో ప్రధాన ప్రతిపక్షం కొన్ని డాక్యుమెంట్స్ తప్పుడు డాక్యుమెంట్స్ అని చెప్పటం జరిగింది. ఇప్పుడు ఫోర్జరీ డాక్యుమెంట్స్‌కు సంబంధించి ..........

............(కాంగ్రెస్ సభ్యులనుండి అంతరాయం)

శ్రీ ఎమ్.ఎ. గఫూర్ (కర్నూలు): ఇదేమి పద్ధతి సర్?

శ్రీ నోముల నర్సింహయ్య: దయచేసి మీరు అర్ధంచేసుకోండి, సభను ఆర్డర్‌లో పెట్టండి.

శ్రీ నాయని నర్సింహారెడ్డి (ముషీరాబాద్): అధ్యక్షా,............(అంతరాయం)

శ్రీ తమ్మినేని వీరభద్రం (ఖమ్మం ): అధ్యక్షా,............(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఇప్పుడు ప్రధానమైన ప్రతిపక్షాన్ని బయటకు పంపించారు. నేను కొన్ని విషయాలను చెబుతుంటే, మాకు ఉన్న అభిప్రాయాలు చెబుతుంటే అరుపులు, కేకలు వేయనవసరం లేదు. ప్రభుత్వం పారదర్శకంగా ఉందని చెబుతున్నారు. ప్రాజెక్ట్‌లు కట్టటాన్ని మేము వ్యతిరేకించము. మేము ప్రాజెక్ట్‌లకు సానుకూలమే. అయితే ప్రజాధనం దుర్వినియోగానికి గురికావద్దనేదే మా బాధ. ప్రభుత్వం ముందుకువచ్చి చర్చ చేసింది. కొన్ని డాక్యుమెంట్స్ ఛీటింగ్ డాక్యుమెంట్స్ అంటున్నారు. క్రిమినల్ కేసులు పెట్టండి. క్రిమినల్ కేసెస్ పెడితే వారెవరూ సపోర్ట్ చేయరు. గతంలో ఉన్న సాంప్రదాయం ప్రకారం చూస్తే గతంలో పి.పి.ఎ.లపై చర్చ సందర్భంగా మంత్రివద్ద ఫైల్స్ పెట్టారు. ఒకరొకరికి అవకాశం ఇచ్చారు. అది కూడా శాసనసభ్యులకే అవకాశం ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో ఫైల్స్ స్పీకర్‌గారివద్ద పెట్టమని, ఫైల్స్‌పెట్టి స్పీకర్‌గారిని కాంట్రవర్సీ చేయమని, మినిస్టర్‌గారివద్దనే పెడతామని అన్నారు. మా డిమాండ్స్ నిన్ననే చెప్పాము. వారు సీల్డ్ కవర్‌లో డాక్యుమెంట్స్ ఇచ్చారంటే అవి హౌస్ ప్రాపర్టీ. వారు సీల్‌చేసి ఓపెన్ చేయవద్దనటం రూల్స్‌కు విరుద్ధం, యాక్సెస్ట్ చేయటంలేదు. ప్రభుత్వం పారదర్శకతను నిరూపించదలచుకుంటే ప్రభుత్వానికి మేము చెప్పిన సలహా ఏమంటే ............ (అంతరాయం)

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి (వాయల్పాడు): అధ్యక్షా, ............ (అంతరాయం)

శ్రీ తమ్మినేని వీరభద్రం: ఆయన డిస్టబెన్సెస్ ఏమిటి?

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి: ఇప్పుడే రూలింగ్ ఇచ్చారు. సబ్జక్ట్ క్లోజ్ అయినది. సబ్జక్ట్ క్లోజ్ అయిన తరువాత how can you reopen? సబ్జక్ట్ క్లోజ్ అయిన తరువాత how can the opposition parties reopen the same issue?

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: హౌస్‌లో ఒక ఇన్సిడెంట్ జరిగితే చెప్పే అధికారం మాకు లేదా?

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నేను నర్సింహయ్యగారికి, మిగతా స్నేహితులందరికీ ఒకటి మనవిచేస్తున్నాను. సభా కార్యక్రమం ప్రశ్నోత్తరాల సమయంతో ప్రారంభంకావాలి. దానికి అడ్డుతగులుతుంటే తప్పని పరిస్థితులలో వారిని బయటకుపంపాము. మిగిలిన ప్రతిపక్షాలుగాని, ఏ సభ్యుడైనాగాని దీనిగురించి ప్రస్తావించదలచుకుంటే క్వశ్చన్ అవర్ తరువాత తమ అనుమతి తీసుకుని మాట్లాడండి.

శ్రీ తమ్మినేని వీరభద్రం: ప్రొటెస్ట్ కూడా క్వశ్చన్ అవర్ తరువాతనే చేయమంటే ఎట్లా?

శ్రీ జి. కిషన్‌రెడ్డి: మీ తీర్మానం మీదే ప్రొటెస్ట్ చేస్తున్నాము.

ఉ.9.10

శ్రీ కె. రోశయ్య:- సర్, నేను అర్థం చేసుకున్నంతవరకు ఏదైనా ఒక అంశంమీద చర్చ జరిగితే దానిమీద ప్రొటెస్ట్ ఉంటుంది. లేదా వారిని బయటికి పంపించడంపట్ల ప్రొటెస్ట్ ఏదన్నా చెప్పదలచుకొన్నా మేము అభ్యంతరం చెప్పము. ఏ తీర్మానంమీదైనా నిబంధనలకు అనుగుణంగా ఏమైనా మాట్లాడవచ్చు. నరసింహయ్యగారూ, దయచేసి నిబంధనలను అందరమూ

గౌరవిద్దాము. నిబంధనలను తుంగలో తొక్కి మేము ఇష్టము వచ్చినట్లు మాట్లాడతాము, మాట్లాడనిస్తారా, లేదా అని మీలాంటి అనుభవజ్ఞులు అడగడం మర్యాద కాదు.

శ్రీ నోముల నర్సింహయ్య:- నిన్న సుదీర్ఘమైన చర్చ తరువాత మా అభిప్రాయాలను మేం చెప్పాము. మా అభిప్రాయం చెప్పగానే సభ వాయిదా పడింది. మా ప్రొటెస్ట్ ఉండదా సర్? నేనేమంటున్నానంటే ప్రభుత్వం ఎట్టి పరిస్థితులలోనూ ప్రజల అనుమానాలు నివృత్తి చేస్తాము, వారి ముందు పెడుతున్నామని చెప్పారు. ఈ ఫైల్స్‌కు సంబంధించి కొత్త సాంప్రదాయాన్ని అనుసరించి మినిస్టర్‌గారి దగ్గర పెట్టడంవల్ల వారికి ఆరోజు ఉన్నటువంటి చిత్తశుద్ధిని నిరూపించుకోలేకపోయారు. మీ చిత్తశుద్ధిని నిరూపించుకోడానికి రాజకీయాలకు అతీతమైనటువంటి గౌరవప్రదమైనటువంటి స్పీకర్‌గారి దగ్గర ఫైల్స్ పెట్టడంవల్ల స్పీకర్‌గారు జడ్జిగా వ్యవహరించడానికి వీలుంటుంది. అప్పటి ప్రభుత్వం టెక్నికల్ అసిస్టెంట్స్‌ను తీసుకురానివ్వలేదు. ఒక శాసనసభ్యుడే వస్తే అతనికి అన్నీ టెక్నికల్‌గా తెలియవు. టెక్నికల్ అసిస్టెంట్స్ లేదా టెక్నీషియన్స్ విషయంలో స్పష్టత రాలేదు. దాని విషయంలో మాట్లాడడానికి వీలు దొరకాలి. క్వశ్చన్ అవర్ జరగాల్సిందే. ఈ ప్రాజక్టులో నాలుగు వందల కోట్ల రూపాయలు ధనం దుర్వినియోగం కాలేదని, అవి తప్పుడు డాక్యుమెంట్లని అన్నారు. అంతకు ముందు మీరు మూడు వేల కోట్లకు ఎస్టిమేట్స్ మంత్రిగారు ఉన్నాయని చెప్పారు. వారు ఏ రకంగా చేసుకొన్నది ప్రజలకు ఖచ్చితంగా తెలియాలి. దుర్వినియోగం జరగడం లేదనీ, మేం ప్రజలకు అనుకూలమైన ప్రాజెక్టులను చేస్తున్నామని చెప్పి రుజువు చేసుకోండి. మేం వేరే విధంగా అనడంలేదు. రోశయ్యగారు ఆ అభిప్రాయంతో ఉంటే ఎట్లా? మా పార్టీ వాళ్లు ప్రధానమంత్రి పదవి వచ్చినా తీసుకోలేదు. ప్రజాసమస్యల విషయంలో మేము ముందు ఉంటాము. విద్యుత్ ఛార్జీల పెంపుపై జరిగిన ఆందోళనలో అప్పటి ప్రభుత్వం కాల్చి చంపినపుడు ముందు ఉన్నది మేమే. ప్రజలకు అనేక రకాల అనుమానాలున్నాయి. రాజకీయాలకు అతీతమైన స్పీకర్‌గారి దగ్గర మీరు ఫైల్స్ పెట్టడం లేదు. తెలుగుదేశం వాళ్లని ఫోర్జెడ్ డాక్యుమెంట్స్ అయితే మేం మద్దతు ఇవ్వడంలేదు. ప్రజాస్వామ్య విధానంలో ఈ రకమైన సస్పెన్షన్‌లు కూడా సరైనవి కావని మా అభిప్రాయం . ఏదైనా ప్రజాస్వామ్య పద్ధతిలో ఉండాలి అందుచేత ప్రభుత్వం స్పీకర్‌గారివద్ద క్యాటగారికల్‌గా ఫైల్స్ పెడితే ప్రజల, సభ్యుల అనుమానాలను నివృత్తిచేసి ఫోర్జెడ్ డాక్యుమెంట్లు అని రుజువు చేసి క్రిమినల్ కేసులు పెట్టి ప్రజల అనుమానాలు నివృత్తి చేయండి. మీ పారదర్శకత బయటకు వస్తుంది. మీరు ఖచ్చితంగా ప్రాజెక్టులను కమిట్‌మెంట్‌తో చేస్తున్నారని పేరు వస్తుంది. అలా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. నిన్న ముఖ్యమంత్రిగారు సిట్టింగ్ హైకోర్టు జడ్జితో అని చెప్పారు. ఇప్పుడు అలానే చేయండి. అలా చేస్తే అందరికీ కూడ పారదర్శకత ఉందని తెలుస్తుంది. మంత్రిగారు సెక్రటేరియట్‌లో అంటున్నారు. సెక్రటేరియట్‌లో చాలా ప్రాజెక్టులపై చర్చలు జరిగాయి. ఆ విషయం తమరకి కూడా తెలుసు. మీ ముందు జరిగితే కొంత జడ్జ్ చేయడానికి వీలుంటుంది. మీరు మాకు సజెస్ట్ చేయడానికి వీలుంటుంది. అందుకని ఈ ప్రభుత్వం స్పీకర్‌గారి దగ్గర ఫైల్స్ పెట్టకుండా మంతి్రగారి దగ్గర పెట్టడం, అలాగే ప్రతిపక్షం వాళ్లు పెట్టిన డాక్యుమెంట్స్ ఫోర్జరీవని అన్నారు. ఈ ప్రభుత్వం ఫైల్స్ మీ ముందు ఉంచనందుకు నిరసనగా సిపిఎం పార్టీ వాకౌట్ చేస్తుంది.

(సిపియం పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి:- అధ్యక్షా, నియమనిబంధనలకు పూర్తిగా వ్యతిరేకంగా వారు ఒక తీర్మానం ఇచ్చారు. ఈ క్వశ్చన్ వచ్చినపుడు మీరు ఈ విధంగా చేస్తామని మీరు చెప్పారు కానీ, ఆ డైరక్షన్‌ను వాళ్లు వినలేదు. మరలా షార్ట్ డిస్కషన్ వేస్తే తీసుకొన్నాము. పూర్తిగా ఇపుడున్న రూల్స్‌కు వ్యతిరేకంగా మీకు ఒక సీల్డ్ కవర్ పంపించారు. మాకు ఇవ్వండి అన్నా కూడా ఇవ్వలేదు. దానికి తోడు ఈ చర్చ అయిపోయిన తర్వాత అసెంబ్లీ బయటకు వెళ్లి వారు వాడిన భాష స్పీకర్‌గారి స్థాయిని దిగజారుస్తూ మాట్లాడారు. దానిపైన ఆల్‌రెడీ కంటెంప్ట్ ఆఫ్ ది హౌస్. మేము ప్రివిలెజ్ ఇచ్చాము. సభను నడిపే స్పీకర్‌గారి స్థాయిని దిగజారుస్తూ ఇష్టం వచ్చిన భాష వాడి మరల స్పీకర్‌గారిని కాంట్రవర్సీ చేసే విధంగా స్పీకర్‌గారి దగ్గర ఫైల్స్ పెట్టాలని వారు కోరడం ఎంతవరకు సమంజసం? ఒకసారి మా మిత్రులు ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఇప్పుడు ముఖ్యంగా

స్పీకర్‌గారిపైన, హౌస్‌పైన నమ్మకం లేనట్లు, ఈ హౌస్‌లో మేము ఉద్దేశపూర్వకంగా ప్రాజెక్టు సమాచారం ఇస్తామని చెప్పిన తరువాత, స్పీకర్ అంటే నమ్మకం లేదు. మరలా మా గొంతు నొక్కుతున్నారని చెప్పిన తరువాత, డెలిబరేట్‌గా ఫిగర్స్‌ను మిస్‌లీడ్ చేశామని చెప్పిన తరువాత మన మిత్రులు ఈ విధంగా ఆలోచన చేయడం శోచనీయం . దయచేసి మీరు ఈ స్పీకర్ స్థానాన్ని, సభా గౌరవాన్ని కాపాడాలని కోరుతున్నాను.

డా. జి.విజయరామారావు (స్టేషన్ ఘనపూర్)ః అధ్యక్షా, సుదీర్ఘమైన చర్చ జరిగింది. చర్చ సందర్భంగా వాళ్లు అన్ని ఆరోపణలు చేస్తూ రెండు మార్లు మీకు పత్రాలు పంపించడం జరిగింది. మొదటగా మీకు అందిన కాగితాలన్నింటిని మాకు అందుబాటులో పెట్టి చేశారు. రెండవసారి వారు సీల్డ్ కవర్‌లో పంపించిన కాగితాలు, వాటి వివరాలు మేము చూడలేదు. నేను కూడా మా అభిప్రాయం చెప్పము. సీల్డ్ కవర్‌లో స్పీకర్‌గారి దగ్గర భద్రపరచిన కాగితాల వివరాలు మాకు తెలియదు. మా డిమాండ్ ఏమంటే ప్రభుత్వం చిత్తశుద్ధితో అంకితభావంతో ఫైల్స్ పెట్టడానికి ముందుకు వచ్చింది.. ప్రభుత్వం ఫైళ్లను పెట్టేందుకు ముందుకు వచ్చింది. ముందుకు వచ్చిన సందర్భంగా ప్రభుత్వం దగ్గర ఉన్న ఫైళ్లను వారు అనేక మార్పులు చేశారు. అందులో వాస్తవాలు ఉన్నాయా, లేదా అనేది నిన్న మీరు కొంత తేల్చగలిగారు. సీల్డ్ కవర్‌లోని కాగితాలను చూడా చూడాలంటే మా దగ్గర ఆ సీల్డ్ కవర్ ఉందా. ఆ కాగితాలు, ఫైళ్లు మీ దగ్గర ఉంటే నిష్పక్షపాతంగా మేము చూసే కార్యక్రమం ఉంటుంది, దరిమిలా మీరు రెగ్యులేట్ చేయగలుగుతారు. మీ మీద నమ్మకం లేదంటున్న ప్రతిపక్షాలు మంత్రిగారి దగ్గర ఎట్లా చూడగలుగుతారు? స్పీకర్‌పైన ఎవరికీ అనుమానం లేదు. అందరికీ అత్యంత గౌరవం ఉంది. స్పీకర్ సర్, కాగితాలు, ఫైళ్లు అడగడంలో ఏమాత్రం తప్పులేదు. గతంలో అనేక సందర్భాలలో జరిగింది. మీ దగ్గర ఉన్నటువంటి సీల్డ్ కవర్‌లోని పత్రాలను, ప్రభుత్వ ఫైళ్లను పోల్చి చూడండి. ఒకవేళ బోగస్ కాగితాలని నిర్ధారణ అయితే వారిమీద క్రిమినల్ కేసులు పెట్టండి. చట్ట ప్రకారం సభా సమయాన్ని వృధా చేసినందుకు ఆ ఆరోపణలు చేసిన ప్రతిపక్షం మీద చర్య తీసుకునేందుకు ఆలోచించండి. స్పీకర్ దగ్గర ఫైల్స్ పెట్టడానికి మీరు ఎందుకు జంకారు? స్పీకర్ దగ్గర ఫైల్స్ పెట్టడంలో, అక్కడ చూపడంలో ఉన్న ఇబ్బంది ఏమి? ప్రభుత్వం దగ్గర ఉన్న ఫైల్స్ చూసే అవకాశాన్ని స్పీకర్‌గారి వద్ద చూసే అవకాశం ఉంది. ఈ రోజు జరిగిన సంఘటన సందర్భాలు వచ్చినపుడు ప్రభుత్వం దీనికి సంబంధించి శాసనసభా వ్యవహారాల మంత్రి, ప్రతిపక్షాల అందరి అభిప్రాయాలను కూడా తీసుకున్నారు.
ఉ.9.20

మా అందరి అభిప్రాయాలు తీసుకుని సస్పెన్షన్ తీర్మానం చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అయితే ఈ రోజు మా అభిప్రాయం తీసుకోకుండానే, మేము పాజిటివ్‌గా చెపుతామా, నెగిటివ్‌గా చెపుతామా చూడకుండానే, కనీసం మాకు అవకాశం కల్పించకపోవడంలో ఆంతర్యం ఏమిటి? ఈరోజు ప్రధాన ప్రతిపక్ష సభ్యుల్ని సస్పెండ్ చేస్తూ తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా మా అభిప్రాయాల్ని సేకరించనందుకు, మాకు అవకాశం కల్పించనందుకు, టిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ, నిరశన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన గౌ.సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, స్పీకర్‌గారి దగ్గర ఫైళ్లు పెట్టడానికి అభ్యంతరం ఏమిటని మిత్రులు విజయరామారావుగారు అడిగారు. మాకు ఏలాంటి అభ్యంతరం లేదు. తమరు కనుక ఈ రోజు పేపర్స్ చూస్తే, స్పీకర్‌గారి పట్ల గాని, ఛైర్ పట్ల గాని ప్రధాన ప్రతిపక్షానికి కనీస మర్యాద ఏమైనా ఉందా లేదా తెలుస్తుంది. కనీసం ఆలోచించకుండా, స్పీకర్ మా గొంతు నొక్కి మమ్మల్ని ప్రభుత్వంచేత తిట్టిస్తున్నాడు అని ఎవరో కాదు ప్రధాన ప్రతిపక్ష నాయకుడే మాట్లాడిన తరువాత, మరల వారే ఈ సభలో అందరూ చూస్తుండగానే మేము పెట్టే పేపర్లు నకిలీ పత్రాలు, అంతా ఫాల్స్ ఇన్‌ఫర్మేషన్, పథకం ప్రకారంగా, ఒక strategy ప్రకారం పెట్టామని చెప్పినటువంటి పెద్ద మనిషి, కొన్ని కాగితాలు తమరికి కూడా సీల్డ్ కవర్‌లో ఇచ్చి, మీరు సీల్ విప్పడానికి వీల్లేదు, మీరెవరు చూడటానికి వీల్లేదు అని చెప్పినటువంటి పెద్ద మనిషి ఈవేళ మళ్లీ స్పీకర్‌గారి పట్ల మాకు గౌరవం ఉంది, ఇక్కడ ఫైల్స్ పెట్టండి

అన్నారు. సార్, సాంప్రదాయాలు చాలా ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు అసలు ఫైల్స్ చూపించవలసిన అవసరం లేకపోయినప్పటికీ, కొన్ని పేపర్లు చూపించి, ప్రజల్లో అపోహలు కల్గించారు కాబట్టి once and for all ఈ ఒక్కసారి మేము ఫైల్స్ మంత్రిగారి దగ్గర పెడతాము, మిత్రులందరూ కూడా ఎవరికైతే ఆసక్తి ఉందో వారు మంత్రిగారి సమక్షంలో ఫైళ్లు చూడవచ్చు అని చెప్పారు. అధ్యక్షా, వారి హయాంలో పవర్ పర్చేజ్ అగ్రిమెంటుకు సంబంధించిన ఫైళ్లను మంత్రిగారి దగ్గర పెట్టారా? లేక స్పీకర్‌గారి దగ్గర పెట్టారా? ఆ రోజు మరి స్పీకర్‌గారి పట్ల వారికి నమ్మకం లేకుండేనా? కనుక సాంప్రాదాయాలు చాలా ఉన్నాయి. వాటిని గురించి కాదు. స్పీకర్‌గారిని ఇంత తీవ్రమైనటువంటి పదజాలంతో విమర్శ చేసి, మరల మీరు చాలా గౌరవనీయులండీ, మీ దగ్గర ఫైల్స్ పెట్టమనండి అనేది సరైనటువంటి మాట కాదు. దయచేసి విజయరామారావుగారు అర్థం చేసుకోవాలి. బహుశా వారు పేపర్లో వచ్చిన భాషను, టి.వి. స్క్రీన్ మీద కనపడిన మాటల్ని చూచి ఉన్నారో లేదో తెలియదు, చూచి ఉంటే అలా మాట్లాడి ఉండరు అని నేను అనుకుంటున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందురిత): అధ్యక్షా, శ్రీపాదసాగర్ ప్రాజక్టు టెండర్ల విషయంపై దాదాపు 15 రోజులపాటు సుదీర్ఘంగా చర్చ జరిగింది. మీ దగ్గర ఫైల్స్ పెట్టాలని చెప్పి ప్రధాన ప్రతిపక్షంతోబాటు అందరం కోరాము. ప్రధాన ప్రతిపక్షం ఇచ్చిన డాక్యుమెంట్స్ కొన్ని forged అని, కొన్ని కావని మంత్రిగారు నిన్నటి సమాధానంలో చాలా వివరంగా చెప్పారు. ఏది ఏమైనప్పటికీ ముఖ్యమంత్రిగారు స్పందించి ఫైల్స్‌ను మంత్రిగారి దగ్గర పెడతామని చెప్పారు. అందుకు సిపిఐ పార్టీ వైపు నుండి ఏలాంటి అభ్యంతరం లేదు. మంత్రిగారి దగ్గర పెట్టడం పరవాలేదు ....

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు బల్లలు చరిచారు)

ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రభుత్వం జవాబుదారీతనంతో ఉండవలసిన అవసరం ఉంది, ఆవశ్యకత ఉందనే అభిప్రాయాన్ని మేము వ్యక్తం చేస్తున్నాము. మంత్రిగారి దగ్గర ఉన్నప్పటికీ, ఇందులో కొన్ని టెక్నికాలిటీస్ కూడా ఉన్నాయి. కాబట్టి టెక్నికల్ ఆఫీసర్స్ సహాయం తీసుకోకుండా చర్చించడానికి, మాట్లాడటానికి వీలు కాదు. కొన్ని అనుమానాలుంటాయి. వాటిని నివృత్తి చేసుకోవడానికి వీలు కాదని నిన్న చెప్పడం జరిగింది. దీని మీద పెద్దలు రోశయ్యగారు కావాలంటే అటువంటి సమావేశం ఏర్పాటు చేస్తామని, మీరు ఎట్లా, ఎప్పుడు టైమ్ ఇస్తే, అట్లా చేస్తామని చెప్పారు. దానికి మాకేమి అభ్యంతరం లేదు. అయితే ఈ రోజు సభలో జరిగిన పరిస్థితి చూస్తే, మీరు కూడా చాలా నిదానంగా సభను నిర్వహించడానికి ప్రయత్నం చేశారు. అయితే ప్రధాన ప్రతిపక్షం తిరిగి ఎల్లంపల్లి ప్రాజక్టు విషయాన్ని లేవనెత్తుతూ సభను నడపకుండా చేయాలనే ప్రయత్నంలో సభను ఆటంకపరచడానికి ప్రయత్నం చేశారు. అయితే గతంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేసే ముందు తప్పనిసరిగా ఫ్లోర్ లీడర్ల అభిప్రాయాల్ని తీసుకుని, ఏ రకంగా సభను సజావుగా నడపాలో చర్యలు తీసుకునేవారు. అటువంటి సాంప్రదాయాలు అనేకం ఉన్నాయి. అయితే ఈ రోజు మీరు కనీసం మా అభిప్రాయాలు తీసుకోకుండానే శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగారు ఒకేసారి లేచి ప్రధాన ప్రతిపక్ష సభ్యులందర్నీ సస్పెండ్ చేస్తూ తీర్మానం ప్రవేశపెట్టారు. పెట్టే వరకు మాకు తెలియనే తెలియదు, మాకే ఆశ్చర్యం వేసింది. అయితే వారు సభను ఆటంకపరచడాన్ని మేము ఖండిస్తున్నాము. కాని ఈ రోజు అన్ని పార్టీల అభిప్రాయాల్ని తీసుకోకుండానే తీర్మానం ప్రవేశపెట్టే సందర్భంగా సిపిఐ పార్టీ అభిప్రాయాన్ని తీసుకోకపోవడం న్యాయబద్ధంగా లేదని చెపిప అభిప్రాయపడుతున్నాము. ప్రజాస్వామంలో ఇటువంటి ఘటనలు జరుగుతుంటాయి. అధికారంలోకి వస్తుంటాము,పోతుంటాము. కాని ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోకూడదని చెప్పి అభిప్రాయపడుతూ ఈరోజు సభలో జరిగిన దాని పట్ల తీవ్రమైన అభ్యంతరం వ్యక్తం చేస్తూ, మేము వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఐకి చెందిన గౌ.సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta) : Speaker Sir, we are celebrating the Golden Jubilee of the A.P. Legislative Assembly. It is so sad and it is so unfortunate that in this Budget Session, there was only one issue which has dominated for the last three weeks and this is also a

crude reality that this House is losing its dignity day by day not because of anything else, but because of the behaviour of all of us. I would not like to criticize one political party or the Opposition or anybody else. We are all responsible. People have sent us with lots of hopes and aspirations thinking that we could be a very polished law makers. But you yourself have witnessed that the behaviour, whether it is Treasury Benches or the Opposition Benches, is really falling down day by day. Also, the people who are seeing the live telecast are so disappointed by the behaviour of our legislators. Yesterday, my son had come back from school and he was telling me, "Father, yesterday we all children were making some gadbad in our school and our teacher said, please do not behave and shout like our legislators shouting in the Assembly." Sir, it is a very sad state and we all need to look into it.

About Sripada Sagar Project, this issue has been dominating for the last three weeks and yesterday, all the political parties for half a minute or one minute were given chance to express their views after the Statement given by the Hon'ble Minister and the Chief Minister. But the MIM Party was not given a chance. Secondly, the Chief Minister has come with a conditional offer to keep the files with the Minister for Irrigation for perusal of Floor Leaders and other MLAs. This entire controversy and wastage of precious time of the House could have been avoided if the Government had taken a decision of placing the files earlier.

Sir, one question which arises is as to who is the accused and who is the judge. Sir, the demand made by the MIM Party to place the files in your Chamber was that we wanted the Chair and the Hon'ble Speaker to be there to decide upon as to who is giving the forged document and who is giving the right document. Is there any fault or not and also as to whether there are any irregularities or not. But Sir, now the files are being placed in the Chambers of the Minister who is the accused.

ఉ.9.30

Mr. Speaker, Sir, when an accusation was made, there should be somebody to decide it as to whether it is right or wrong. This is a very serious thing. Coming to the suspension of the main Opposition Party.....

MR.SPEAKER: Regarding placing the files either before the Chair or before the Government i.e. before the Minister concerned, I have already made it very clear that as demanded by all the parties, the Government has come forward to place the files before the Minister for Medium and Major Irrigation and the members are at liberty to go through all the relevant files containing 36 pages and at the same time you have got every right to question the officers concerned or you can seek any further information or clarification from them and if you are not satisfied with that, various legislative options are kept opened before all of you to make use of them. Here the question is that once the files are placed either here or there, as to who would give explanation about various issues during your perusal. The Minister concerned would answer to all your doubts and questions and if you are not satisfied with that, you have various avenues before you to come back to the House and also to register your protests.

SRI PONNALA LAXMAIAH: Mr. Speaker, Sir, my good friend says that I was accused. Yesterday, he was not in the House what the Hon'ble Leader of the Opposition was speaking. It is recorded. I don't want to repeat it here. My good friend is an articulate, educative and also a shrewd in observing the proceedings of this august House. But, here in this particular context, his statement is incorrect, hence I request him sincerely to kindly go through the proceedings of this House of yesterday and then come out with your opinion openly. On the top of it, the Government is very categorical and that when they had submitted a 35 pages note to the Hon'ble Speaker and when it was transmitted to the Government, it was made known to everyone concerned as to how fabricated they are. Even after the Government has categorically assured to keep the files before the Minister, my good friend is saying that certain accusations are made against me. I am really very very sorry about it.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, certain accusations have been levelled against the Minister in connection with the placing of the files in the very chambers of the Hon'ble Speaker and it is for the people at large to decide as to who is right and who is wrong. But, I still stand as to what I have just now stated. Coming to the suspension of any Member from the service of this august House, it is a customary practice and also a healthy sign to seek the opinion of all the Floor Leaders by taking the entire house into confidence by the Ruling Party. But, here, suddenly, the main Opposition Party

has been suspended without seeking the opinion of all of us. It is totally incorrect and against the Parliamentary practices and conventions. Again, the Minister is saying that yesterday, I was not in this House when a discussion on the Irrigation Projects was going on. I was very much present in the House during that period and very keenly observing the proceedings particularly as to how allegation and counter allegations were made against each other and in what manner the debate was going on and what sort of language was used by the Hon'ble Leader of the House. Any how, I don't want to go into those details now. But, when we all of us have very categorically demanded the Government to place the files concerned before the Hon'ble Speaker for the perusal of everyone concerned, the Government did not agree for our demand. More over, the Government is saying that it is sincere in clearing all the doubts and apprehensions of the Opposition Parties' Members. When the Government is sincere and transparent, there should not be any hesitation on its part to place the files before the Char. The Hon'ble Chief Minister was stating that the Government should not be taken for granted. Once again through you, Mr. Speaker, Sir, I am requesting the Government to kindly place the files before the Chair, so that everyone of us can go through them and whatever the doubts are being entertained by us, can be cleared, because still a lot of doubts are being lingered in our minds about this Yellampally Irrigation Project. Our party is really not satisfied with the reply given by the Government yesterday and also the way the language used by the Hon'ble Chief Minister on the Floor of this august House. At the same time, it is also a very sad on the part of the Opposition Party for its unparliamentary behaviour and also the way the main Opposition Party is suspended from the House today. As our party's demand for placing the files concerned before the Chair is not met by the Government, our party is staging a walk-out.

(Then the Members of the MIM Party staged a walk out)

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, సాగునీటి ప్రాజెక్టుల విషయంలో బిజెపి మొదటి నుండి కూడా నిర్మాణాత్మకంగా ప్రభుత్వానికి సహాకరిస్తోంది......

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు ఓహో అనసాగారు)

కాదని అంటే, మీరు ముఖ్యమంత్రిని అడగండి. లేకపోతే, బహిరంగ చర్చల్లో పాల్గొన్న వారిని అడగండి. అన్ని చర్చల్లో ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం బాయికాట్ చేసినప్పటికీ, మేము బాధ్యత తీసుకుని సంవత్సరంపాటు జరిగిన బహిరంగ చర్చల్లో మా పార్టీ ప్రతినిధిని పంపించాము. ప్రాజక్టులు కట్టాలనేటువంటి దృక్పథంతో సహకరించామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా అనేక విషయాల్లో నిర్మాణాత్మకమైన సూచనలు చేసిన పార్టీ భారతీయ జనతా పార్టీ. అయితే నిన్నటి చర్చల్లో తెలుగుదేశం పార్టీ ఫేయిల్ అయిందనే ఒకే కారణంతో ఈ ప్రాజక్టుకు సంబంధించిన పొరపాట్లన్నీ కూడా సమసిపోయాయని అనుకుంటే తప్పు అని మీ ద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను. అదే విధంగా ఫైళ్లు పెట్టామని చెప్పి చంకలు, జబ్బలు చరచుకుంటున్నారు. మరి 16 రోజుల సమయాన్ని వృధా చేసిన తరువాత ఫైల్స్ పెట్టారు. క్వశ్చన్ అవర్‌లో క్వశ్చన్ వచ్చినపుడే ఫైల్స్ పెట్టి ఉండి ఉంటే ఇంత సమయం వృధా అయ్యేది కాదు. ఆనాడు బిజెపి తప్ప అన్ని పార్టీల వారిని ప్రభుత్వం సస్పెండ్ చేసింది. 16 రోజుల సభా సమయాన్ని వృధా చేసిన బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇంతవరకు బడ్జెట్ పద్దుల మీద చర్చ జరగలేదు. రేపోమాపో గిలెటిన్ కాబోతున్నాయి. దీని బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకోవాలి. 16 రోజుల తరువాత ఫైల్స్ పెట్టామని ప్రభుత్వం సమర్థించుకోవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నిస్తున్నాను. ఎలుక మీద కోపంతో ఇల్లు తగలబెట్టుకున్నట్లుగా తెలుగుదేశం పార్టీ మీద కోపంతో విలువైన సభా సమయాన్ని, వెల కట్టలేని సభా సమయాన్ని వృధా చేసినందుకు ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలి. ఇది ఎట్లా ఉందంటే, పంచపాండవులు ఎంత మంది అంటే అయిదు అని చెప్పి, రెండు వేళ్లు చూపిన చందంగా నిన్న మీ జవాబు ఉంది. స్పీకర్‌గారి పట్ల మా అందరికీ పూర్తి విశ్వాసం ఉంది. స్పీకర్ వ్యవస్థ పట్ల గౌరవం ప్రదర్శించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఏదైనా ఉంటే స్పీకర్ అధ్యక్షతన బిఏసిలో ఫ్లోర్ లీడర్స్ అందరూ మాట్లాడుకోవచ్చు. కాని బయటకు వెళ్లి స్పీకర్‌గారి మీద తెలుగుదేశం పార్టీ వారు విమర్శలు చేయడాన్ని బిజెపి పార్టీ ఖండిస్తోంది.

(అధికారపక్షం నుండి హర్షాతిరేకం )

అంతేకాకుండా, స్పీకర్ దగ్గర ఫైల్స్ పెట్టాలని అందరం కోరాము. అయితే తెలుగుదేశం పార్టీకి స్పీకర్‌గారి మీద నమ్మకం లేదని చెప్పి మేము ఫైల్స్ మంత్రిగారి దగ్గరే పెడతామని చెప్పడం సమంజసం కాదు. దానిని మేము అంగీకరించడం లేదు. స్పీకర్ సమక్షంలోనే ఫైల్స్ పెట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాము. సంవత్సరంపాటు జరిగిన బహిరంగ చర్చలో మేము పాల్గొని, చర్చల్లో భాగస్వాములయ్యాము. కాని మీరు ఈ రోజు మంత్రిగారి దగ్గరే ఫైల్స్ పెడతామని తీసుకున్న నిర్ణయంలో భాగస్వాములం కాదలచుకోలేదు.

ఉ. 9 . 40

మేము అడగదలచుకోలేదు . మీ దగ్గర ఫైల్స్ పెడితే తప్పకుండా పాల్గొంటాము . చూస్తాము . ఏకపక్షంగా ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీని ఈ రోజు సస్పెండ్ చేయడం జరిగింది . ఎల్లంపల్లి ప్రాజెక్టు మీద ప్రభుత్వం వ్యవహరించిన తీరుపట్ల భారతీయ జనతా పార్టీ తన నిరసన తెలియజేస్తూ, వాకౌట్ చేస్తున్నాము .

(భారతీయ జనతా పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి)ః అధ్యక్షా, ఎప్పుడైతే ప్రధాన ప్రతిపక్షం ఈ సమస్య లేవనెత్తారో తప్పుడు కాగితాలు, తప్పుడు సమాచారం, అనవసరమైన ఎలిగేషన్స్‌తో శ్రీపాద సాగర్ ప్రాజెక్టు మీద పెట్టినపుడు ఇక్కడ తమరి దగ్గర చెప్పారు . ఈ సమాచారం తప్పు, అది కేవలం ప్రభుత్వాన్ని కొంతవరకు ఇబ్బంది పెడిదాము, పత్రికా ముఖంగా కొంత లాభపడదాము అనే ఉద్దేశ్యంతో ప్రజలలో బోగస్ ప్రాపగాండా ప్రచారం చేసి, లబ్ధి పొందడానికి పోతున్నారు అని చెప్పాను . మరి ఏదైతే దేవేందర్ గౌడ్‌గారు మాట్లాడిన తరువాత నేను బిల్‌క్లింటన్, మోనికా లెవెన్స్కీ గురించి చెబుతూ ఆమె ప్రూఫ్ చూపించింది అని చెబుతూ, దేవేందర్ గౌడ్‌గారితో దీనిని ఇక్కడే ఆపివేయండి అని చెప్పడం జరిగింది . 16 రోజులు నడిపించారు . తప్పుడు సమాచారం అని చెబుతూ, పైన చెప్పిన ఉదాహరణ చెబితే అంతా నవ్వారు . ఈ కాగితాలు తప్పు, ఈ సమాచారం తప్పు, మా జిల్లాలో శ్రీపాదసాగర్ ప్రాజెక్టు కడుతున్నారు, ఎలాంటి పొరబాటు జరగలేదు ఇక్కడ మంత్రిగారు కాని, అధికారులు గానీ ఎవరితోను పొరబాటు కాలేదని చెప్పినా అందరూ సీరియస్‌గా తీసుకోలేదు . అప్పుడు దేవేందర్ గౌడ్‌గారు లేచి నిజం చెబుతున్నాము అని చెప్పారు . నిజం కాదని అన్నాను . చంద్రబాబు నాయుడుగారు నిన్న సభలో మీ ముందే తప్పుడు సమాచారం ఇచ్చామని చెప్పారు . ముందే ఒప్పుకుంటే 16 రోజులు వృధా కాకుండా వుండేది . నిన్న చర్చ జరిగేప్పుడు మేము తప్పుడు సమాచారం ఇచ్చామని చెప్పిన తరువాత ఫైల్స్ పెట్టే అవసరం ఏమి ఉంటుంది ? తప్పుడు సమాచారం ఇచ్చామని చెప్పిన తరువాత కూడా ఫైల్స్ పెడతామని చెప్పినపుడు ప్రధాన ప్రతిపక్షం రభస చేసి స్పీకరుగారి ఆఫీసు మీద ఆరోపణ చేసిన దాని విషయంపై నిరసన తెలుపుతూ, అన్ని ప్రతిపక్షాలు కొంతవరకు మిస్‌లీడ్ కాబడి వాకౌట్ చేయడం జరిగింది . ఇందులో తమరు మరొకసారి పర్స్యూ చేయండి . కొంత మిస్‌లీడ్ కాబడి తీసుకుని పోతున్నారు . ఆ విధంగా వారు వాకౌట్ చేసిన దానిని పునరాలోచించి ఈ విధంగా జరగకుండా ఉండాలని మీతో మనవిచేస్తూ, ఈ ఫైల్స్ , అక్బరుద్దీన్ ఒవైసీగారు మీ ముందు పెట్టాలని అన్నారు. మంత్రిగారి మీద ఎలిగేషన్స్ వేశారు అన్నారు . కాని మంత్రిగారి మీద, ప్రభుత్వం మీద, అధికారుల మీద ఎలిగేషన్ లేదు . ముఖ్యమంత్రిగారు చాలా ఫిటింగ్ ఆన్సర్ ఇచ్చారు . ఈ అసెంబ్లీ నుండి ఇంత పెద్ద సమాధానం వచ్చిన తరువాత కన్విన్స్ కాకుండా మళ్లీ ఇంకా స్పీకర్‌గారి దగ్గర పెట్టమని అన్నారు, ఈ విధంగానే మరొకసారి ప్రెసిడెంట్ గారిదగ్గర పెట్టమంటారు, మరొకసారి గవర్నరుగారి దగ్గర పెట్టమని అంటారు . ఇది అన్‌లింక్ ప్రాసెస్‌గా వుంది . ప్రధాన ప్రతిపక్ష నాయకుడు స్వయంగా తప్పుడు సమాచారం ఇచ్చామని అన్నారు . మళ్లీ రభస సృష్టించి, వాకౌట్ చేయడం డెమొక్రటిక్ ప్రాసెస్‌లో మంచిది కాదని చెబుతూ, ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ప్రధాన ప్రతిపక్ష ం విధానానికి నిరసనగా, 16 రోజులు ప్రధాన ప్రతిపక్షం సమయం వృధా చేసినందుకు నిరసన గా మేము వాకౌట్ చేస్తున్నాము .

శ్రీ ఎల్ . రాజా రావు (పాడేరు) ః అధ్యక్షా, శ్రీపాద సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి రు 400 కోట్లు కుంభకోణం జరిగిందనే ప్రధాన ప్రతిపక్షం ఆరోపణకు సంబంధించి సుమారు 16 రోజులపాటు చర్చ జరిగింది . జరిగిన చర్చలలో ఉభయపక్షాలు, ఎత్తులకు పై ఎత్తులు వేసుకుని సభాసమయం చిత్తుచేశారు . సభాసమయం వృధాచేశారు . దానికి రెండుపక్షాల వారి బాధ్యత ఉందని మాపార్టీ తరఫున అభిప్రాయపడుతున్నాను . దీనికి సంబంధించి సభలో సభ్యుల అభిప్రాయాలు తీసుకోకుండా ప్రధాన ప్రతిపక్షాన్ని సస్పెండ్ చేసినందుకు , సభా సమయం వృధా చేసినందుకు నిరసన తెలియజేస్తూ కూర్చుంటున్నాను .

శ్రీ జె . సి . దివాకర రెడ్డి ః అధ్యక్షా, నేను 5 సార్లు శాసనసభ్యునిగా వున్నాను . ఒక సబ్జక్టుపైన 16 రోజులు సుదీర్ఘంగా చర్చ జరిపిన సంఘటన ఎక్కడా జరగలేదు . కాబట్టి ఇది రహస్యమైన విషయం కాదు . ముఖ్యమంత్రిగారు ఫైలు పెట్టడానికి ఒప్పుకున్నారు అంటే దీంట్లో వున్న విషయం రాష్ట్ర ప్రజలకు, దేశ ప్రజలకు తెలియాలనే ఉద్దేశ్యంతో వారు ఫైలు పెట్టడానికి ఒప్పుకున్నారు . ఇంతవరకు ఎన్నిసార్లు ఫైలు పెట్టమనే డిమాండ్ వచ్చింది ? ఈ డిమాండ్ వచ్చినపుడు ఫైల్ చూచేవారు శాసనసభ్యులు కాక మరొకరు కాదు . మాకయితే స్పీకరుగారిపైన వారి స్థానంపైన, సంపూర్ణమైన గౌరవం ఉంది . దురదృష్ట వశాత్తు ఈ చర్చ ప్రారంభించినప్పటి నుండి ప్రధాన ప్రతిపక్షం స్పీకర్‌గారిని ఎక్యూజ్ చేస్తున్నారు . స్పీకరుగారిపైన నమ్మకం లేదు, ఈ రకంగా చేస్తున్నారు, ఆ రకంగా చేస్తున్నారు అని సభలో కాకుండా బయట పలుమార్లు పదే పదే చెప్పినప్పుడు, ముఖ్యమంత్రిగారు స్పీకరుగారి గౌరవం రక్షించాలనే ఉద్దేశ్యంతో మంత్రిగారి దగ్గర ఫైల్సు పెట్టడానికి ఒప్పుకున్నారు తప్ప రహస్యం ఉంది బయటకు పోవద్దు అని లేదు . ఇప్పటికైనా స్పీకరుగారు దానికి అంగీకరించితే ముఖ్యమంత్రిగారు స్పీకరుగారి దగ్గర ఫైలు పెట్టడానికి సందేహించరు . ఈ సభా గౌరవం, స్పీకరుగారి గౌరవం కాపాడడానికి ఈ కార్యక్రమం జరిగింది తప్ప ఇందులో ఏవో తప్పులు ఉన్నాయి, వాటిని కప్పిపెట్టడానికి ప్రయత్నం చేయడంలేదు . ఫైల్సు చూడండి, మోసం, దగా వుంటే ప్రపంచానికి చెప్పాలని కోరుతున్నాను . ప్రతిపక్ష నాయకుడు చాలా స్పష్టంగా తాను పెట్టిన సమాచారం కరక్టు కాదని చెప్పారు . ఆ మాట చెప్పిన తరువాత ఫైలు పెట్టవలసిన అవసరం లేదు . అయినా, ప్రజలకు నివృత్తి చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చినదానిని అప్రిషియేట్ చేయడానికి బదులు బదలాయింపు చేయడానికి, అప్రతిష్ట పాలు చేయడానికి ప్రయత్నం చేయడం, ఈ గ్లోబల్ ప్రచారం కొత్తగా వచ్చింది కాదు . ఆయన రాజకీయాలు మొదలు పెట్టినప్పటి నుండి మామను మోసం చేశారు . బావను మోసం చేశారు . ప్రజలను మోసంచేశారు . వారి పార్టీ వాళ్లను మోసం చేశారు .

మిస్టర్ స్పీకర్ ః That is enough.

శ్రీ కె . రోశయ్య ః గౌరవనీయులైన సభ్యులు మిగిలిన ప్రతిపక్షం వారు సస్పెన్షన్ ప్రాసెస్ చేసినపుడు వారందరి అభిప్రాయాలు తెలుసుకుని ఉంటే బాగుండేదని అన్నారు . వాతావరణం అలా లేదు . ఇప్పుడయినా ఈ శాసనసభ సమావేశాలు ప్రారంభమయిన తరువాత విధిలేని పరిస్థితిలో బరువైన హృదయంతో సస్పెండ్ చేయవలసిన వస్తే మీరు ఏమంటారు అని అపోజిషన్‌ను ఎప్పుడూ సంప్రదించలేదు . అది సాధ్యం కాదు . అందువలన వారిపట్ల గౌరవం లేక కాదు . వారి పట్ల విలువ లేక కాదు .

ఉ.9.50

వారి పట్ల అపారమైన గౌరవం మాకు ఉంది. దురదృష్టం ఏమిటంటే, మా పట్ల వారికి అది కనబడటం లేదు. అదొక్కటే బాధ గానీ వారి అభిప్రాయాలను వీలున్నంత వరకూ మన్నించి, కనీసం మాకు సలహాలు చెప్పడమే కాదు, వారికి కూడా చెప్పాలని

కోరుతూ ఉంటారు. వారు చెప్పగలిగినంత వరకూ చెబుతారు. వింటే వింటారు లేకపోతే లేదు. వారికి కూడా కొన్ని కంపల్షన్సు ఉంటాయి. నేను కామెంట్ చేయడం లేదు. కాని ఒక్కటి, మమ్మల్ని అందరినీ అడిగి ఉండాల్సింది అనే మాట దయచేసి, అది సరైనది కాదు. అది రికార్డులలోకి అలా వెళ్లింది కాబట్టి రికార్డుల్ని కరెక్టు చేయడానికి ఈ మాట మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు) : అధ్యక్షా, ప్రభుత్వానికి first hour is question hour. ఇది 25 వ రోజు. 250 స్టార్డ్ క్వశ్చన్సు జరిగి ఉండాల్సింది, అటువంటిది కేవలం 101 మాత్రమే వచ్చాయి. మిగతావి పోస్టుపోన్డు కావడమో, deemed to have been answered or postponed గానో పోయాయి. 40 ఎస్ఎన్‌క్యూలు వచ్చి ఉండాల్సింది 18 వచ్చాయి. 304 కేవలం ఒకటి వచ్చింది. ఇది బడ్జెట్‌కు సంబంధించిన డిమాండ్ సార్. దగ్గర దగ్గర 29 అంశాలలో 20 అంశాలు పూర్తి అయి వుండాలి. కేవలం ఒక ఫస్ట్ గ్రూప్ మాత్రమే ఇప్పుడు వచ్చింది. కేవలం పది మందో, 20 మందో రోజుకి ఒక పార్టీ 250 మంది వరకూ ఉన్న ఈ హౌసును జరగనీయకుండా ఆటంకం కలిగిస్తే , మిగిలిన వారు ప్రేక్షక పాత్ర వహించడం మంచి పద్ధతి కాదు. ప్రభుత్వానికి, ఇక్కడున్న మెంబర్సుకి వారి రైట్సును సేఫ్ గార్డు చేయాల్సిన పరిస్థితి ఖచ్చితంగా ఉంది. ఇంకో విషయం. ఇదే అంశం పైన 16 గంటల సేపు చర్చ జరిగేక, వారు అడిగిన దానికి కన్సీడ్ అయినాక, మళ్లీ అదే అంశం పైన ఈ హౌసును స్టాల్ చేయడం ఖచ్చితంగా సమంజసంగా లేదు.

నేను ఖచ్చితంగా చెబుతున్నాను. ఈ ఫైల్సును పెట్టడం, నేను పదే పదే చెబుతున్నాను, అపోజిషన్ వారి డిమాండు వల్ల కాదు. ప్రతిపక్ష నాయకులు మేము ఉద్దేశ్య పూర్వకంగా మేము తప్పుడు ఫిగర్సును పెట్టామని చెప్పిన తర్వాత కూడా ప్రజలకు అపోహ తొలగించి, ఫైల్సు పెట్టే దానికి వారికి కుట్రపూర్వక ఉద్దేశ్యాలు ఏవైతే ఉన్నాయో, ఈ జలయజ్ఞానికి ఆటంకాలు కల్పించి, ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవడానికి తెలంగాణా ప్రాంతం అభివృద్ధి చేయకూడదనే ఉద్దేశ్యం ఏదైతే ఉందో, అది తెలియజేసి, తిరిగి ప్రజలలో నమ్మకం కలిగించడానికి పూర్తిగా నూటికి నూరు శాతం ఆ కార్యక్రమం సక్రమంగా జరుగుతుందని చెప్పడానికి ఈ ఫైల్సు చూపించడానికి ప్రభుత్వం ఒప్పుకుంది. అందుకు ఖచ్చితంగా డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారికి, కాంగ్రెసు పార్టీకి కృతజ్ఞతలు తెలియజేయవలసిన అవసరం ఖచ్చితంగా ఉంది.

శ్రీ గాదె వెంకట రెడ్డి (బాపట్ల): అధ్యక్షా, గౌరవ శాసన సభా వ్యవహారాల మంత్రి రోశయ్య గారు ఫండమెంటల్ పాయింటు రెయిజ్ చేశారు. సభలో అనాదిగా శాసన సభ్యులు ప్రవర్తించవలసిన రూల్సు, రెగ్యులేషన్సు ఉన్నాయి. వారిని బయటకు పంపించడానికి అందరితో సంప్రదించి పంపించాలని ఎక్కడా లేదు. నేనూ చదువుకున్నాను, నాలుగైదు సార్లు శాసన సభలో ఉన్నాను. ఎప్పుడూ ఈ సంప్రదాయం లేదు. అందువల్ల నేను మనవి చేసేది, స్పీకరు గారు దీని మీద క్లారిఫికేషను గాని, రూలింగు గాని చెప్పకపోతే, బయట మమ్మల్ని సంప్రదించలేదు కాబట్టి వాకవుట్ చేశామనే మాట రావడం మంచిది కాదు.

MR. SPEAKER: Well, the Minister for Legislative Affairs has made it very clear. వారిని నార్మల్ కోర్సులో అయితే సంప్రదించడం జరుగుతుంది. కాని మూడ్, ఆవేదనతో వాకవుట్ చేశారు. We have to take this action అనే మాట చెప్పారు. When such an action is to be taken, at times consultation does take place. But when the mood and when the tenor is in such a situation then the motion had to be moved. That is what the Minister for Legislative Affairs has stated. Now, we will go into the question hour.

SRI PONNALA LAKSHMIAH: I am not talking about the question. నిన్న జరిగినదానిని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 35 పేజీలు ఇచ్చారు. 20 రోజుల నుంచి ఈ హౌసులో డిబేట్ జరుగుతోంది. 2వ తేదీ మొదలైంది. ఈ రోజు 21వ రోజు. 35 పేజీలు ఎలా ఉన్నాయో నిన్న చెప్పాను. ఆ 35 పేజీలే కాకుండా సంవత్సరం నుంచి

ఈనాటి వరకూ ఒక సర్టిఫికెట్ ఏదో చూపుతూ దీని వల్ల కేటగరైజ్ చేశారని అన్నారు.- Once again, I want to bring it to the notice of this august House.

MR. SPEAKER: O.k., we will leave it there.

SRI PONNALA LAKSHMIAH: They have wasted the time for the last one-year by showing a bogus certificate, a certificate, which is not valid. Yesterday, the Leader of the Opposition has categorically agreed that he had placed wrong documents. They have raised an impertinent issue as far as Yellampally issue is concerned and they were proved wrong.

MR. SPEAKER: Yes, it was agreed to place the files. All the Floor Leaders would be coordinated and they can look into it.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### జూరాల ప్రాజెక్టు జలాశయం నీటి నిల్వ సామర్థ్యం

ప్రశ్న నెం.122 (5390)

సర్వశ్రీ సి. లక్ష్మారెడ్డి (నర్సంపేట), కె. నగేష్ (ఆలేరు), నాయిని నరసింహారెడ్డి, ఇ. రవీందర్ రెడ్డి (ఎల్లారెడ్డి), ఎస్. బాపురావు (బోథ్), ఇ. రాజేందర్ (కమలాపురం) – గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ. జూరాల ప్రాజెక్టు రిజర్వాయరు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం ఎంత;

ఆ. అయితే, ప్రస్తుతం నిల్వ చేస్తున్న నీటి పరిమాణం ఎంత ;

ఇ. సహాయ, పునరావాస కార్యక్రమాలకు గాను కర్నాటకకు ఇంకా చెల్లించవలసి ఉన్న మొత్తం ఎంత?

**భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య) :**

అ. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు రిజర్వాయరు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం : (ప్లస్) 318.516 మీటర్ల వద్ద 11.94 టిఎంసిలు.

ఆ. ప్రస్తుతం (ప్లస్) 316.65 మీటర్ల వద్ద 8.06 టిఎంసిల, సామర్థ్యం వరకు నీటిని నిల్వ చేయడమవుతున్నది.

ఇ. కర్నాటకకు ఇప్పటికే అడ్వాన్సుగా ఇచ్చిన మొత్తాలకు వినియోగ ధృవపత్రం అందిన మీదట మిగిలిన మొత్తాన్ని చెల్లించడమవుతుంది.

శ్రీ సి. లక్ష్మారెడ్డి : అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలో జూరాలలో నీటి నిల్వ సామర్థ్యం 11.94 టిఎంసిలు. కేవలం ప్రస్తుతం 8.06 టిఎంసి మాత్రమే నిల్వ చేస్తున్నామని చెప్పడం జరిగింది. కాని వాస్తవంగా అక్కడ 5 టిఎంసిల నీళ్లు కూడా నిల్వ కావడం లేదు. గతంలో ప్రభుత్వం ఈ మాట చెబితే అర్థం ఉండేది. 20 సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టు కొనసాగుతూ ఉంది. ఇప్పుడు ఈ జలయజ్ఞం చేపట్టిన తర్వాత వెనుక బడిన తెలంగాణాలో, అందులోనూ పూర్తిగా వెనుకబడిన మహబూబునగరు జిల్లాలో ఈ ప్రాజెక్టుకు ఎందుకు ప్రాముఖ్యత నివ్వలేదు? తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో ఆయకట్టును పెంచడానికి అవకాశం ఉన్న ఈ ప్రాజెక్టు కు ప్రాముఖ్యత నివ్వకుండా ఎందుకు ఆలస్యం చేయడం జరిగింది? ప్రాధాన్యతా క్రమంలో ఈ

ప్రాజెక్టును ముందు తీసుకోకుండా వెనుబడిన మహబూబు నగరు జిల్లాలో దాదాపు లక్ష ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఇప్పటికైనా ఈ వచ్చే ఖరీఫ్ వరకూ అయినా పూర్తి సామర్థ్యం మేరకు ఈ రిజర్వాయరులో నీటిని నిల్వ చేసి, మొత్తం ఆయకట్టుకు నీరును అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఇప్పటికీ పూర్తి స్థాయిలో డిస్ట్రిబ్యూటరీ కాల్వల పనులు పూర్తి కాలేదు. ఎప్పటి లోగా చేపట్టి పూర్తి చేస్తారు? జల యజ్ఞం నడుస్తోంది కాబట్టి ప్రాముఖ్యత నిచ్చి, దీనిని చేపట్టి ఖరీఫ్‌లో మొత్తం పూర్తి ఆయకట్టుకు నీరు ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

అట్లాగే దీనితో బాటు ఆర్‌డిఎస్ అనేది కూడా అతి తక్కువ డబ్బుతో తక్కువ సమయంలో ఆయకట్టుకు నీరు అందించే అవకాశం ఉంది కాబట్టి, దానిని కూడా టేకప్ చేయాలి. ఇంతవరకూ నిర్మాణపు రంధ్రాలను మూసి వేయలేదు. దాని డీసిల్టేషను కార్యక్రమం కూడా చేపట్ట లేదు. కాల్వల మోడర్నయిజేషను ఇంతవరకూ చేపట్ట లేదు. జలయజ్ఞం కార్యక్రమంలో వెనుకబడిన మహబూబు నగరు జిల్లాను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని అడుగుతున్నాను. అట్లాగే ఈ జూరాల బ్యాక్ వాటర్సు నుండి బీమా, నెట్టెంపాడుకు నీళ్లు తీసుకోడానికి ప్రాజెక్టులు రూపకల్పన చేయడం జరిగింది. వాటి సామర్థ్యం పెంచి, జూరాల సామర్థ్యం కూడా పెంచవలసిన అవసరం ఉంది.

ఉ. 10 .00

11 . 94 టిఎంసి లు నిల్వ చేయడం జరగలేదు . వెంటనే ప్రభుత్వం సర్వే ప్రతిపాదన ఆర్‌డిఎస్ కెనాల్‌కు టేకప్ చేసి ఖరీఫ్‌పంటకు పూర్తి సామర్థ్యంతో నీళ్లు ఇచ్చి మొత్తం ఆయకట్టును, రైతులను కాపాడాలని కోరుతున్నాను .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, 5 టిఎంసి నిల్వ సామర్థ్యం లేదని అనడంలో వాస్తవం లేదు . ఇది కరక్టు కాదు . ఈ రోజు కూడా 5 టిఎంసిల కంటే ఎక్కువ నిల్వ ఉంది . నా సమాధానంలో క్లియర్‌గా చెప్పాను . 8 . 06 టిఎంసి వరకు నీటిని నిల్వ చేయడం జరుగుతుంది . దీనిని పూర్తిగా పెంచడానికి కర్ణాటక ప్రభుత్వం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ఇంప్లిమెంట్ చేయలేదు . 1978 నుండి జరుగుతున్న సమస్య ప్రస్తుతం రు 91 కోట్లకు వారు అంచనా ఇచ్చారు . మొదట రు . 30 కోట్ల 63 లక్షలు ఇస్తే, దానిని పెంచి రు 78 కోట్ల 13 లక్షలకు పెంచి ఇచ్చారు . అది కూడా మళ్లీ పెంచి రు . 91 కోట్లు కావాలని వివిధ స్థాయిలలో అనేక సందర్భాలలో గత 9, 10 సంవత్సరాల నుండి సవరణ జరుగుతున్న నేపథ్యంలో గతంలో మేము మీటింగ్ చేసుకున్న ఒప్పందం మేరకు ఫైనల్‌కు వచ్చాము . ఇప్పటివరకు మార్చి 1995 లో రు . 147 లక్షలు, మార్చి 2002 లో రు . 500 లక్షలు, మార్చి 2003 లో రు . 600 లక్షలు మేలో రు 900 లక్షలు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గత మార్చి లో రు 14 కోట్ల 50 లక్షలు రిలీజ్ చేశాము . ఇప్పుడు రు 14 కోట్ల 50 లక్షలు, రు . 1 కోటి 50 లక్షలు మొత్తం రు . 16 కోట్లు రిలీజ్ చేశాము . ఈ ఆర్థిక సంవత్సరం పూర్తయ్యేలోగా మళ్లీ రు . 22 కోట్ల 30 లక్షలు విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది . కర్ణాటక ప్రభుత్వం మనం ఇచ్చిన డబ్బును ఎడ్వాన్స్‌గా పెట్టుకుని ధృవీకరణ పత్రాలు ఇవ్వకుండా రు 20 కోట్లు అదనంగా ఉన్నా , ఈ రాష్ట్రప్రభుత్వం వారిపైన వత్తిడి తెచ్చి ఆర్థిక సంవత్సరంలో మరో రు . 22 కోట్లు వచ్చే ఆర్థిక సంవత్సరం డిసెంబరు వరకు ఒప్పందం వారీగా రిహ్యాబిలిటేషన్ ప్యాకేజ్ పూర్తిచేయడానికి తద్వారా నీటి నిల్వసామర్థ్యం 11 టిఎంసి గా పెంచడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది . మొత్తం ఆయకట్టు చెబుతాను . ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పూర్తి ఆయకట్టు గురించి చెబుతాను . 2005-06 లో పూర్తి ఆయకట్టుకు ఖరీఫ్‌లో నీళ్లు ఇచ్చాము . 1997 లో రు . 9 కోట్లు, 1998 లో రు . 15 లక్షలు, 1999 లో రు 300 కోట్లు, 2000 లో రు . 39 లక్షలు, 2001 లో రు 39 లక్షలు ఈ విధంగా ఇచ్చి, గత సంవత్సరం ఈ సంవత్సరం ఖరీఫ్‌లో 1 లక్ష 20 వేల ఎకరాలకు పూర్తి నీటి నిల్వసామర్థ్యం లేకపోవడం వలన ఖరీఫ్‌లో నీళ్లు ఇచ్చాము . రబీలో కూడా 70 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వడం జరిగింది . మొత్తం ఆయకట్టుకు నీళ్లు ఇచ్చే సామర్థ్యం లేదు కాబట్టి వచ్చే సీజన్‌లో వర్షాల వలన నీటి నిల్వను ఆధారం చేసుకుని పూర్తిస్థాయిలో ఇవ్వడానికి కృషి చేస్తాము . రాజోలిబండ డైవర్షన్ స్కీము గురించి

మాట్లాడాము. దీనిని ఆధునీకరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. వేసవి కాలంలో కాలువ క్లోజ్ చేసిన తరువాత పని ప్రారంభం చేస్తాము. దీనిపై ఎలాంటి అనుమానం అవసరం లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇవన్నీ చెబుతున్న కార్యక్రమాలు గమనించాలని కోరుతున్నాను.

డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి) : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు వారు ఇచ్చిన సమాధానంలో చాలా క్లుప్తంగా సమాధానం చెప్పారు. తరువాత గౌరవసభ్యులు లక్ష్మారెడ్డిగారు 1, 2 విషయాలు అడిగిన తరువాత ఫ్రాంటిక్ సప్లిమెంటరీస్ అని సమాధానం చెప్పారు. జూరాల ప్రాజెక్టు మహబూబ్ నగర్ జిల్లాలో బచావత్ ట్రిబ్యునల్ ఆవార్డు ప్రకారం 18 టిఎంసి నీళ్లు ఉంది. కర్ణాటకలో ముంపు వస్తుందని 6 టిఎంసిలకు తగ్గించి 12 టిఎంసిలకు డ్యాం కట్టారు. ఈ జిల్లాలో జూరాల, ఆర్‌డిఎస్ ఫ్లో ఇరిగేషన్ ప్రాజెక్టులు. మిగతావి కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 4 కొత్త ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రారంభించాక లిఫ్ట్ ఇరిగేషన్, ఫ్లో ఇరిగేషన్‌కు అవకాశం ఉన్న జూరాలకు 18 టిఎంసి బచావత్ ఆవార్డు ప్రకారం ఉంది. 12 టిఎంసి వాడడానికి కట్టుకున్నాము. మిగతా 6 టిఎంసి వాడుకోడానికి, జూరాల నుండి ఫ్లో కెనాల్ తీసుకునే ఆలోచన ప్రభుత్వం వద్ద ఉందా ? ఫ్లడ్ ఫ్లో గురించి జిల్లాలో ఉన్న అనుభవం కలిగిన ఇంజనీర్లు ఎస్ ఆర్ ఎస్‌పి ఫ్లడ్ ఫ్లో మాదిరిగా జూరాల నుండి కూడా అవకాశం ఉందని చెబుతున్నారు. మిగతా 6 టిఎంసి ఇటు జూరాల, అదే ప్రకారంగా ఆర్‌డిఎస్ క్రిం ఉండే నిర్ధారిత ఆయకట్టు కేవలం 87 వేల ఎకరాలకు ఇచ్చే అవకాశం ఉంది. దానికి 9 టిఎంసి సరిపోతుంది. ఇప్పుడు 8 టిఎంసి మిగిలింది, జూరాలకు 12 టిఎంసి కెపాసిటీ రిజర్వాయయ కట్టామని చెబుతున్నారు. దాని క్రింద ఆయకట్టు 1 లక్ష 2 వేల ఎకరాలు మాత్రమే. దీనికి 10 టిఎంసి సరిపోతుంది. ఇక్కడ మిగిలిన 8, ఆర్‌డిఎస్ 7 మొత్తం 15 టిఎంసి నికరజలాలు మిగిలింది కాబట్టి జూరాల నుండి ఫ్లడ్ ఫ్లో తీసుకుంటే మహబూబ్ నగర్ జిల్లాలో ఇంకా ఎత్తైన ప్రాంతాలకు ఫ్లో రిగేషన్ ద్వారా నీళ్లు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. దీనిని ఆలోచించాలి. కర్ణాటక స్పరదించే పరిస్థితిలో లేదు. మొన్న కర్ణాటకకు మహబూబ్ నగర్ జిల్లా శాసనసభ్యులం చిన్న నీటి పారుదల రంగాన్ని చూడడానికి , స్టడీ చేయడానికి వెళ్లినప్పుడు సంబంధిత మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు ఖర్గేగారిని కలిస్తే జూరాలకు ప్రభుత్వం ఏదైతే డబ్బు ఇచ్చిందో దానిని గురించి యుటిలైజేషన్ సర్టిఫికెట్ పంపి మిగిలిన డబ్బు ప్రభుతానికి రావలసినది పొంది పూర్తి నిల్వ సామర్థ్యం ఇవ్వాలని చెబితే స్పందించే పరిస్థితి కనిపించలేదు. దానిపై స్ట్రాంగ్‌గా పోతే బాగుంటుంది. గౌరవ మంత్రివర్యులు ఇచ్చిన సమాధానంలో ప్రభుత్వం వచ్చే సంవత్సరం ఇస్తామని అంటున్నారు. ఇది దీర్ఘకాలిక ప్రణాళిక మాదిరిగా కాకుండా తక్షణమే అమలుచేస్తే విధంగా డబ్బు వారికి ఇచ్చేది ఇచ్చి 12 టిఎంసి నిల్వ చేసే దాని గురించి ఆయకట్టుకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని తమరిద్వారా కోరుతున్నాను.

శ్రీ సి. లక్ష్మా రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు పదే పదే నిన్న కూడా చెబుతున్నారు. రాష్ట్రంలో ఖరీఫ్‌లో కొత్త ఆయకట్టు డెవలప్ చేసి 7 లక్షల ఎకరాలకు నీరు అందిస్తామని చెప్పారు. ప్రత్యేకంగా వెనుకబడిన మహబూబ్ నగర్‌కు ఈ రెండు ప్రాజెక్టులు ఆ 7 లక్షల ఎకరాలలో చేర్చారా ? ఖరీఫ్‌లో అయినా పూర్తి సామర్థ్యంతో నీరు అందిస్తారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవనీయులు చిన్నారెడ్డిగారు బచావత్ ఆవార్డు ప్రస్తావనకు తెచ్చారు. 18 టిఎంసి ఉంది. పూర్తి సామర్థ్యం 12 టిఎంసి అంగీకరించిన మాట వాస్తవం. ఇప్పుడు వున్న పరిస్థితిలో 8 టిఎంసి నుండి 11 . 9 టిఎంసి తీసుకుని పోవడానికి గత 15 సంవత్సరాల నుండి అంతర్రాష్ట్ర వివాదం కాదుగానీ పరిష్కార దిశన ఉన్నదానిని గమనించాలని కోరుతున్నాను. మనకు కేటాయించిన నీటిని వాడుకోడానికి రాష్ట్రప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంటుంది. ఈ సంవత్సరం పూర్తి స్థాయిలో రబీకి ఇవ్వడం గమనించాలి. సామర్థ్యం 7, 8 టిఎంసిలు అయినా, 1లక్ష, 72 వేల ఎకరాలకు నీటిని అందించిన వాస్తవం గమనించాలి. ఫ్లడ్ ఫ్లో కెనాల్ గురించి ప్రస్తావించారు. అందులో

ఆర్‌డిఎస్ లో 7 టిఎంసి గురించి చెప్పారు . నా దగ్గర ఆ సమాచారం లేదు గానీ ఆ సమాచారంతో పాటు అవసరమైన మేరకు సర్వే చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది . కొత్త ఆయకట్టు లో ప్రభుత్వం దగ్గర ఇప్పుడు ప్రపోజల్ లేదని సమాచారం వచ్చింది . వారు ప్రస్తావించిన అంశం మరొకసారి పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఈ వేదిక ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . లక్ష్మారెడ్డిగారు కొత్త ఆయకట్టు ఏడున్నర లక్షల గురించి ప్రస్తావించారు. ఆర్‌డిఎస్, జూరాల ఇప్పటికే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ సంవత్సరం నుండి పూర్తి స్థాయిలో నీళ్లు ఇవ్వడం ఆయకట్టును స్థిరీకరించడం, దీనిని డెవలప్ చేయడం జరుగుతుంది . ఇరిగేషన్ పొటెన్షియల్ చేసిన ఆయకట్టుకు నీళ్లు ఇవ్వడం జరుగుతుంది .

ఉ.10.10

ఇది ఏడున్నర లక్షలు వచ్చే ఖరీఫ్‌కి వచ్చేది కొత్త ప్రాజెక్టుల క్రింద తీసుకువచ్చి ప్రాజెక్టులలో భాగంగా ఏడున్నర లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ సి. లక్ష్మారెడ్డిః మంత్రిగారు సమాధానం చెప్పారు. ఖచ్చితంగా ఖరీఫ్ పంటకు మొత్తం ఆయకట్టుకు నీరు ఇస్తామని చెప్పడం జరగలేదు. మంత్రిగారు 1,02,000 ఎకరాలకు పోయిన ఖరీఫ్‌లో ఇస్తామన్నారు. డిస్ట్రిబ్యూటర్స్ పూర్తి కాలేదు. ఎలా ఇస్తారో మంత్రిగారు సమాధానం చెప్పాలి. జూరాల ప్రాజెక్ట్ క్రింద ఈపూర్తి ఆయకట్టుకు ఈ ఖరీఫ్‌లో రైతులకు నీరు అందించాలని కోరుతున్నాను. వెనకబడిన మహబూబ్ నగర్ జిల్లాను నిర్లక్ష్యం చేయరాదు. ఖచ్చితంగా న్యాయం చేయాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః రబీలో 70,000 ఎకరాలకు నీరు ఇచ్చే సందర్భంలో ఖరీఫ్‌లో 1,02,000 ఎకరాలకు ఇచ్చినట్లు చెబుతున్నాము. వచ్చే ఖరీఫ్ నాటికి అష్యూరెన్స్ ఇవ్వమంటున్నారు. వచ్చే ఖరీఫ్‌లో ఎంత ఆయకట్టుకు ఇచ్చేది ఇదమిద్ధంగా ఊహించి చెప్పడం మంచిది కాదు. వర్షపాతం, నదీ జలాలు ఏ మేరకు వస్తున్నాయి, ఏ మేరకు స్టోర్ చేయబడుతుంది. నిర్ధారణ అయిన పిదప ప్లాన్ ఇవ్వబడుతుంది . అందుకే డిస్ట్రిబ్యూటర్స్ లైనింగ్ వర్క్ మాత్రమే మిగిలి ఉంది. డిస్ట్రిబ్యూటర్స్ పూర్తిగా కంప్లీట్ చేయబడ్డాయి. లైనింగ్ వర్క్ ప్రాసెస్‌లో ఉంది. ఇది త్వరలో పూర్తి చేసే కార్యక్రమం ఉంది.

డా.జి. విజయ రామారావుః మంత్రిగారు పాలసీ స్టేట్‌మెంట్ ఇచ్చారు. మేజర్ అండ్ మీడియం ఇరిగేషన్ పాలసీ స్టేట్‌మెంట్‌లో చాలా స్పష్టంగా చెప్పారు. ఇందులో పాలసీ స్టేట్‌మెంట్ ప్రకారంగా " The project is proposed to serve an ayacut of one lakh two thousand acres by utilizing 17.84 TMC of Krishna water. " ఇందులో అంతరాష్ట్ర వివాదం ఉంది. దాని పరిష్కారం ప్రకారంగా మనకు అన్ని జలాలు రావని ఇప్పుడే చెప్పడం జరిగింది. వారి స్టేట్‌మెంట్‌లోనూ స్పష్టంగా చెప్పడం జరిగింది. జూరాల ప్రాజెక్ట్‌కి సంబంధించి బచావత్ కమీషన్ ట్రిబ్యునల్ వారు అలొకేట్ చేసిన నీటిని సంపూర్తిగా వినియోగించుకుంటామని ఈ డాక్యుమెంట్‌లో చెప్పడం జరిగింది. అయితే డాక్యుమెంట్‌లో it was stated that " balance works left over on dam, main canal, landscape garden, lining works, R & C and L & C distributaries were not at all completed. The R & R works are not being taken up as per the documentary evidence. " లైనింగ్ వర్క్స్ ఆర్.యం.సి., పూర్తి చేయలేదు. మంత్రిగారు పూర్తి స్థాయిలో చేయించామంటున్నారు. ఈ ప్రాజెక్ట్ 1977 – 78 నుండి ప్రభుత్వం దృష్టిని ఆకర్షించగా నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్ట్. దీనికి కారణం తెలంగాణా ప్రాంతానికి కృష్ణా నదిలో రావలసిన జలాలను ఒకవేళ మహబూబ్ నగర్ జిల్లాకు పూర్తిగా వినియోగిస్తే క్రింది ప్రాంతాలకు శ్రీశైలం నుండి నాగార్జునసాగర్, కృష్ణా డెల్టాకి నీరు సరిపోదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కావాలని కాలయాపన చేస్తుంది. ఇందులో ప్రభుత్వానికి చిత్తశుద్ధి కనీసం గత రెండు సంవత్సరాల నుండి సీరియస్‌గా అటెన్షన్ ఉంటే ప్రభుత్వం దృష్టి నుండి ఈ ప్రాజెక్ట్ పూర్తి కాలేదు. నిజంగా ఎప్పుడు పూర్తి అవుతుందో పూర్తి స్థాయిలో 1784 టియంసి డాక్యుమెంట్

ప్రకారంగా అందించిన వివరాలు పూర్తిగా జూరాల ప్రాజెక్ట్‌కి వినియోగిస్తారా, ఆ జలాలను గౌరవసభ్యులు అన్నట్లు వేరే చోట కలుపుతారా? లేదా తెలంగాణాకి ఇస్తారా. లేక పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమకి ఇస్తారా? తెలంగాణాకి న్యాయం జరగాలి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః పాపం, గౌరవ సభ్యులు చాలా ఆవేదనాపరంగా అన్యాయం జరిగినట్లు అడుగుతున్నారు. అలొకేషన్ 17,18 టియంసి ఉందన్న మాట వాస్తవం అయినప్పటికీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతనే గత సంవత్సరం 86,000 ఎకరాలలో ఖరీఫ్‌లో , రబీలో 30,000 ఎకరాలకు 2005-06లో పూర్తి స్థాయి ఆయకట్టుకు 1,02,200 ఎకరాలకు నీరు ఇవ్వడం జరిగింది. ఈ రబీలో 70,000 ఎకరాలకు నీరు ఇస్తున్నాము. దీనికి షుమారు 1,72,000 ఎకరాలకు ఎంత నీరు అవుతుందో బాగా తెలుసు. నీటి నిలువ సామర్థ్యంతో పని లేకుండా 1,72,000 ఎకరాలకు నీరు ఇస్తున్నామంటే పూర్తి స్థాయి నీటి సామర్థ్యం కన్నా ఎలొకేట్ చేసిన నీటిలో భాగంగా దాదాపు 17,18 టి.యం.సి., మొదటి సంవత్సరం ఇవ్వబడుతుంది. పోతిరెడ్డిపాడుఅని ఆందోళన, అనుమానం అక్కరలేదు. ఈరెండు సంవత్సరాల్లో పూర్తి స్థాయి తీసుకురావడం జరిగిందనేది తెలుసు. మిగిలిన హెడ్ వర్క్స్ ఉన్నా పూర్తి స్థాయి ఆయకట్టుకు నీరు ఇవ్వడం గుర్తించాలని కోరుతున్నాను. లైనింగ్ వర్క్స్ పూర్తి చేయవలసిన అవసరం ఉందని రబీ తరువాత కాలంలో లైనింగ్ పనులు పూర్తి చేయడానికి ప్రభుత్వం తెలుపుతోంది. ఇది నిర్లక్ష్యానికి గురైందనే మాట ప్రస్తావనకు తెచ్చారు. 1980 నుండి 2005-06 వరకూ ప్రభుత్వం ఖర్చు పెట్టిన వివరాలు ఉన్నాయి. ఏ సంవత్సరం నుండి ఎంత ఖర్చు చెప్పమంటే చెబుతాను. ప్రభుత్వం వచ్చిన తరువాత రు.130 కోట్లు గత సంవత్సరం ఈసంవత్సరం రు.136 కోట్లు ఖర్చు పెట్టి పూర్తి స్థాయి ఆయకట్టుకు నీరు ఇచ్చే కార్యక్రమం చేస్తున్న సందర్భంలో ఈ అనుమానం అవసరం లేదని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః సమాచారాన్ని పాసాన్ చేయండి.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, మంత్రిగారి సమాధానం 'సి' కి సంబంధించి ఒక చిన్న క్లారిటి కావాలి. నిండు సభలో వెనకబడిన మహబూబ్‌నగర్, ఇతర జిల్లాలకు అన్యాయం జరుగుతుంది. కర్ణాటకకి ఇప్పటికే అడ్వాన్స్ ఇచ్చిన మొత్తాలకు వినియోగ ధృవ పత్రం అందిన మీదట మిగిలిన మొత్తాన్ని చెల్లించడమవుతుంది. 17 టియంసి పైన నిలువ సామర్థ్యం వాస్తవమే. కానీ కర్ణాటకకి ఆరు గ్రామాలలో రీహ్యాబిలిటేట్ చేయనందుకు రు.26 కోట్లు అప్పుడు ప్రాజక్ట్ మొదలు పెట్టినప్పుడు అడిగారు. అప్పుడు ఉన్న పెద్దలు రు.13 కోట్లు ఇస్తామన్నారు. రు.5 కోట్లే ఇచ్చారు. ఇప్పుడు వారు రు.70 కోట్లు అడుగుతున్నారు. మనం రు.26 కోట్లు ఇచ్చాము. ఆ ఆరు గ్రామాలు లేస్తే తప్ప 17 టియంసి నీరు నిలువ చేయలేరు. ఒకవైపు ఆర్.డి.ఎస్. కోసం తలలు పగలకొట్టుకుంటూ ఉంటే నీరు సామర్థ్యం పూర్తి స్థాయిలో ఉంచకపోతే గత ప్రభుత్వానికి ఉన్న ప్రియారిటి వేరు. ఇప్పుడు మీ ప్రభుత్వానికి ఉన్న ప్రియారిటి జలయజ్ఞం అంటున్నారు. తలలు పగలకొట్టుకుంటూ నివారించడం కోసం ఆరు గ్రామాలకు పూర్తి స్థాయి రీహ్యాబిలిటేషన్ ఇచ్చి 17 టియంసి ఇవ్వడానికి వీలుంది. 'సి' ప్రశ్నకి క్లారిటి ఎప్పటివరకూ కర్ణాటకకి రీహ్యాబిలిటేషన్‌కి సంబంధించిన 6 గ్రామాలకు డబ్బులు ఇస్తారు. ఎస్.ఎల్.బి.సి.,కి సంబంధించి మా యం.యల్.ఏ., వెంకటరెడ్డిగారి నియోజకవర్గంలో చందనంపల్లికి సంబంధించి అక్కడన్ని గ్రామాలు లేవడానికి 11 సంవత్సరాలు అంది. తల ప్రాణాలు తోకకు వచ్చాయి. కర్ణాటక గ్రామాలు లేపడం కోసం ఎప్పుడు చేస్తారో చెప్పమనండి. 15 టియంసి ఎప్పటి లోపల అనేది క్యాటగారికల్‌గా రిప్లయి చెప్పమంటున్నాను.

డా. జి. చిన్నారెడ్డిః అధ్యక్షా, జూరాల ప్రాజెక్ డ్యాం పోర్షన్ 1994లో పూర్తయింది. 12 సంవత్సరాలు అయింది. నీరు నిలువ పెట్టి డ్యాం కన్‌స్ట్రక్షన్ పూర్తి అయింది. అయినా కూడా ఈనాటికీ పూర్తి సామర్థ్యం నీరు నిలువ ఇక్కడ ఉంచలేకపోతున్నాము. కారణం, కర్ణాటకలో ముంపు వచ్చిన కారణంగా ఆ గ్రామాలకు రీహ్యాబిలిటేషన్ డబ్బు మన ప్రభుత్వం ఇచ్చినా వారు కావాలని ఖర్చు పెట్టలేదు. కొంత డబ్బు మనము ఇవ్వవలసినదే. కాబట్టి గవర్నమెంట్ టు గవర్నమెంట్ అఫీషియల్

స్థాయిలో కానీ, గౌరవ మంత్రివర్యులు వారూ, వారి కౌంటర్‌పార్ట్ అక్రాస్ ది టేబుల్ కూర్చుంటే ఇది సాల్వ్ అవుతుంది, లేకుంటే లేదు.

ఉ.10.20

ఒక టైమ్ బౌన్డ్ ప్రోగ్రామ్ పెట్టుకొని వీలైనంత తొందరగా, ఈ వేసవి కాలంలోనే కూర్చొని ఈ సమస్యను సాల్వ్ చేసి, కనీసం వచ్చే ఖరీఫ్ సీజన్‌కైనా, వర్షాలు పడే సమయానికి పూర్తి స్థాయిలో 12 టి.ఎమ్.సి.లు ఆపే విధంగా ప్రయత్నం జరుగుతోందా. ఇది జూరాల క్రింద ఉండే ఆయకట్టుకే కాదు, ఒక రిజర్వాయర్‌గా ఉంటుంది. జూరాలలో నీరు నిండిన తరువాత, ఇక్కడి గేట్లు తెరిస్తే శ్రీశైలం డ్యామ్‌కి నీరు వెళుతుంది, శ్రీశైలం డ్యామ్ నిండిన తరువాత నాగార్జునసాగర్‌కి వెళుతాయి. ఇది ఒక రిజర్వాయర్‌గా కూడా మనకు ఉపయోగపడుతుంది. కాబట్టి పూర్తి స్థాయిలో 12 టి.ఎమ్.సి.లు ఆపే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కర్నాటకలో ఉండే భూభాగం వారు ఏమాత్రం సిద్ధంగా లేరు. మనం ఒక ప్రతిపాదనచేస్తే వారు మరో ప్రతిపాదన తెస్తున్నారు. కాబట్టి ఒక టైమ్ బౌన్డ్ ప్రోగ్రాం పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- అధ్యక్షా, గత సంవత్సరం ఇచ్చిన డబ్బుతోబాటుగా ఇప్పటి వరకు కర్నాటక ప్రభుత్వం రిహాబిలిటేషన్‌పై ఖర్చు చేసింది పోగా ఇంకా 20 కోట్ల పై చిలుకు ఇప్పటి వరకు అడ్వాన్స్‌గా ఉంది. సాధారణంగా ప్రభుత్వాలు అడ్వాన్సులు ధృవీకరణ పత్రాలు ఇచ్చిన తరువాత జరుగుతుంది. అయినప్పటికి కర్నాటక ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావడానికి అడ్వాన్స్‌గా ఇంత పెద్ద మొత్తంలో ఇచ్చాము. వారు సంతృప్తి చెందకుండా ఈ మార్చ్ నెల 31వ తేదీ నాటికి రూ.20కోట్ల 30లక్షలు ఏప్రియల్, మే నెలలో రూ.31 కోట్లు ఇచ్చి మొత్తం 91 కోట్ల మేరకు వారిపై వత్తిడి తెచ్చి ఒప్పందం మేరకు వచ్చే సంవత్సరం డిసెంబరు నాటికి పునరావాస కార్యక్రమాలు పూర్తి చేయాలని వత్తిడి చేయడం జరిగింది. నేను స్వయంగా కర్నాటక మంత్రితోనూ, అధికారులతోనూ చర్చించడం జరిగింది. నెల నెలా రిహాబిలిటేషన్‌పై సమీక్ష జరుపుతున్నాము. వచ్చే సంవత్సరం డిసెంబరు నాటికి పూర్తి స్థాయి నీటి నిలువ ఉంచడానికి కర్నాటక ప్రభుత్వం నుండి ఎటువంటి అడ్డంకులు లేకుండా చేయడానికి ఈ ప్రభుత్వం కృషిచేస్తోందని తెలియజేస్తున్నాను.

## రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ పునరుద్ధరణ

ప్రశ్న నెం. 123 (4629)

సర్వశ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్)- గౌరవనీయులైన పర్యాటక, చక్కెర, భారీ పరిశ్రమలు, వాణిజ్యం, ఎగుమతుల అభివృద్ధి శాఖ మంత్రి గారుదయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) అప్పటి టి.డి.పి. ప్రభుత్వం రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీని పరిసమాప్తి చేసి తమ బంధుమిత్రులకు నామమాత్రపు ధరకు విక్రయించిన విషయం వాస్తవమేనా ?

ఆ) రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీకి చెందిన వందలాది కోట్ల రూపాయల విలువగల భూమిని ప్లాట్లుగా చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా ?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ?

ఈ) రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీని తిరిగి ప్రారంభించడానికి ప్రభుత్వం వద్ద ఏవేని ప్రతిపాదనలు ఉన్నాయా ?

**పర్యాటక, చక్కెర, భారీ పరిశ్రమలు, వాణిజ్యం, ఎగుమతుల అభివృద్ధి శాఖ మంత్రి (డా. జె. గీతారెడ్డి ):**

అ) అవునండి. రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీని మూసివేసి, 201వ సంవత్సరంలో రూ. 14.47 కోట్ల మొత్తానికి విక్రయించడమయింది.

కంపెనీ ఆస్థలను శ్రీ డి. అవనీంద్ర కుమార్, తదితరులు కొనుగోలు చేశారు. దరిమిలా, ఈ క్రింది వారి పేరిట విక్రయ దస్తావేజులను వ్రాసుకోవడం జరిగింది.

ఎ) శ్రీ బి. సుధాకర్ రెడ్డికి చెందిన మెసర్స్ లక్ష్మీ బాలాజీ ఎస్టేట్స్ పేరిట 8.00 ఎకరాలు

బి) శ్రీ కె. సునీల్ కుమార్ రెడ్డికి చెందిన మెసర్స్ శ్రీ బాలాజీ సాయి ఎస్టేట్స్ పేరిట 5 ఎకరాల 03 గుంటలు

సి) శ్రీ బి.సి. రామనాథ్ రెడ్డికి చెందిన మెసర్స్ శ్రీ బాలాజీ రియాల్టర్స్ పేరిట 8.00 ఎకరాలు.

డి) శ్రీ పి. శ్రీనివాసరెడ్డికి చెందిన మెసర్స్ శ్రీ బాలాజీ డెవలపర్స్ అండ్ బిల్డర్స్ పేరిటి 8.00 ఎకరాలు..

ఇ) శ్రీ పి. సత్యనారాయణ రెడ్డికి చెందిన మెసర్స్ శ్రీ బాలాజీ సాయి అసోసియేట్స్ పేరిట 8.00 ఎకరాలు.

ఆ) లేదండి.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ) లేదండి. ఫ్యాక్టరీ లిక్విడేషన్ ప్రక్రియలో ఉన్నందున అట్టి ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం వద్ద లేదు.

శ్రీ పి.జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు అడిగిన ప్రశ్నలో అప్పటి టి.డి.పి. ప్రభుత్వం రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీని పరిసమాప్తి చేసి తమ బంధుమిత్రులకు నామమాత్రపు ధరకు విక్రయించిన విషయం వాస్తవమేనా అని అడిగితే, అవునండి అని మంత్రిగారు అన్నారు. ఎందుకంటే, 2001వ సంవత్సరంలో 14.47 లక్షలకు ఈ ఫ్యాక్టరీని అమ్మడం జరిగింది. అది సుమారు 38ఎకరాల స్థలం ఉంటుంది. అలాగే పది కోట్ల రూపాయలకు పైబడిన మిషనరీ కూడా ఉంటుంది. అవనింద్ర కుమార్ గారు కొన్నట్లు చెప్పారు. రెండవ ప్రశ్నలో మేము అడిగిందేమంటే, రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీకి చెందిన వందలాది కోట్ల రూపాయల విలువగల భూమిని ప్లాట్లుగా చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా అని అంటే లేదండి అని మంత్రిగారు సమాధానం చెప్పారు. బిల్డర్స్ ఎనిమిదేసి ఎకరాల చొప్పున కొన్నారు. వారు ప్లాట్లు చేసిన తరువాత అమ్మకుండా ఏమి చేస్తారని అడుగుతున్నాను. మంత్రి గారి సమాధానం చూస్తే, సరైన జవాబు నుండి తప్పించుకొనే విధం కనిపిస్తోంది. శ్రీ బి. సుధాకర్ రెడ్డికి చెందిన మెసర్స్ లక్ష్మీ బాలాజీ ఎస్టేట్స్ పేరిట 8.00 ఎకరాలు, శ్రీ కె. సునీల్ కుమార్ రెడ్డికి చెందిన మెసర్స్ శ్రీ బాలాజీ సాయి ఎస్టేట్స్ పేరిట 5 ఎకరాల 03 గుంటలు, శ్రీ బి.సి. రామనాథ్ రెడ్డికి చెందిన మెసర్స్ శ్రీ బాలాజీ రియాల్టర్స్ పేరిట 8.00 ఎకరాలు, శ్రీ పి. శ్రీనివాసరెడ్డికి చెందిన మెసర్స్ శ్రీ బాలాజీ డెవలపర్స్ అండ్ బిల్డర్స్ పేరిటి 8.00 ఎకరాలు, శ్రీ పి. సత్యనారాయణ రెడ్డికి చెందిన మెసర్స్ శ్రీ బాలాజీ సాయి అసోసియేట్స్ పేరిట 8.00 ఎకరాలు కొన్నారని చెప్పారు. వీరంతా ప్లాట్స్‌ని డెవలపర్స్. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం నిజాం షుగర్ ఫ్యాక్టరీ, ఆల్విన్ బస్ బాడీ యూనిట్‌ని, ఇతర ఫ్యాక్టరీలును దాదాపు రూ.700కోట్ల విలువైన ఆస్తులను కేవలం రెండు వందల కోట్ల రూపాయలకు అమ్మడం జరిగింది. మంత్రి గారు మొదట అవునండి అన్నారు. వారు ప్లాట్స్‌గా చేశారు. తరువాత లేదని సమాధానం చెపుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ? మేమడిగిన మూడో ప్రశ్న కు సమాధానంగా, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని అన్నారు. రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీని తిరిగి ప్రారంభించడానికి ప్రభుత్వం వద్ద ఏవేని ప్రతిపాదనలు ఉన్నాయా , అని ప్రశ్నిస్తే లేదండి, ఫ్యాక్టరీ లిక్విడేషన్ ప్రక్రియలో ఉన్నందున అట్టి ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం వద్ద లేదని మంత్రి గారు చెప్పారు.

ఈ ఫ్యాక్టరీని 1957వ సంవత్సరంలో ధర్మతేజ గారు ప్రారంభించారు. దీంట్లో చాలా విలువైన మిషనరీ ఉంది. భారత దేశంలోనే నెం.1 కంపెనీగా ఉండేది. 1995వ సంవత్సరం వరకు ఇది లిక్విడేషన్ చేయడం జరిగింది. అక్కడ 550మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఈ ఫ్యాక్టరీని అప్పుడు ఉన్న మంత్రి సోదరుడు అశోక్‌గౌడ్ అనే వ్యక్తి దీని వెనక ఉండి బినామీ పేరున, మంత్రి గారి ప్రోద్బలంతో ఈ భూములను తీసుకొన్నారు. మిషనరీతో సహా ఈ భూముల విలువ దాదాపు 50 నుండి 60 కోట్ల రూపాయల వరకు ఉంటుంది. అటువంటి భూమిని రు.14.47 కోట్లకు తీసుకొని అందర్ని మ్యానిప్యులేట్ చేశారు. కోర్టుని కూడా మ్యానిప్యులేట్ చేయడం జరిగింది. ఈ ఫ్యాక్టరీలో 550 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వారికి జీతాలు ఇవ్వలేదు. వారు ఆకలి

చావులకు గురౌతున్నారు. కార్మికుల భార్యా పిల్లలు ఉరేసుకొంటున్నారు. లిక్విడేటర్ ఎంత సొమ్ము కట్టారు, కార్మికులకు ఎందుకు ఇవ్వలేదు. కార్మికులకు ఒక కోటి 57 లక్షల రూపాయలు రావాలి. అధికారులకు రూ.63లక్షల32వేల414రూపాయలు రావాలి. వర్కర్స్ దగ్గర వసూలు చేసిన ప్రావిడెంట్ ఫండ్, అది ప్రావిడెంట్ ఫండ్ ఆఫీసులో కట్టాల్సింది మాయమైంది. అది 60 లక్షల రూపాయలు రావాలి. సి.సి.ఎఫ్. డబ్బు కార్మికుల నుండి వసూలు చేసింది రూ. పది లక్షలు ఉంటుంది. అది కూడా కట్టలేదు. రెండుకోట్ల 20లక్షల34వేల 114 రూపాయలు కార్మికులకు బాకీ ఉన్నారు. రాష్ట్రంలో సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పరిశ్రమల స్థాపనకు వందాలాది ఎకరాల భూములను ఇస్తున్నారు. వారు కేవలం రియల్ ఎస్టేట్ పేరునే ఈ భూములను తీసుకోవడం జరుగుతోంది.
ఉ. 10.30

ఒక సంవత్సరం బిజినెస్ చేసి 2 సంవత్సరాల తర్వాత ప్లాట్స్ చేసి అమ్మివేయడం జరుగుతున్నది. దీని కొరకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నాను. ఈ రిపబ్లిక్ ఫోర్జ్ ఫ్యాక్టరి ఒక ఉదాహరణ. ఇక్కడ పని చేసిన కార్మికులు ఆకలి చావులకు గురి అవుతున్నారు. కార్మికుల భార్యలు ఉరి వేసుకున్న సందర్భాలున్నాయని మనవి చేస్తున్నాను. కాబట్టి మంత్రి గారికి నా మనవి ఈ కంపెనీని నడిపించడానికి ప్రయత్నం చేయండని. అక్కడ అవకతవకలు ఏ విధంగా జరిగాయో తెలుసుకోవాల్సి ఉంది. అక్కడ రూ. 14 కోట్ల 47 లక్షల విలువి గల భూమి అది. దానిని మళ్లీ అమ్మితే రూ. 100 కోట్ల కంటే ఎక్కువగా వస్తుంది. ఆ విధంగా చేసి ఆ వచ్చిన డబ్బును కార్మికులకు పంచిపెట్టండి. లేకపోతే ఇండస్ట్రీని తెరిపించండి. వర్కర్సుకు ఉపాధి కల్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి జె. గీతా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు జనార్ధన రెడ్డి గారి ఆవేదన నేను కూడా అర్థం చేసుకుంటాను. నిజంగా చాలా మంది కార్మికులు రోడ్డున పడ్డ మాట వాస్తవం . కాని ఇది గతంలో జరిగింది. అది కూడా కోర్టుల ఆధ్వర్యంలో జరిగింది. కోర్టులో జరిగిన దానిని కోర్టు లిక్విడేటర్ అపాయింట్ చేసి, కోర్టు ప్రిమిసెస్‌లో దీని ఆక్షను, సీల్డు టెండర్సు గాని, ఓపెన్ ఆక్షను వేసి గాని అవనీంద్రకుమార్ అనే అతనికి ఒకసారి అమ్మడం, ఆ తర్వాత నేనిచ్చిన జవాబులో ఉన్న ఐదుగురికి... another date was also fixed. కోర్టులో ఉన్న విషయాలపై గవర్నమెంటుకు ఎటువంటి అధికారం లేదు. జనార్ధన రెడ్డి గారు ప్లాట్సు చేశారని చెబుతున్నారు. ఆ విషయం మాకు తెలియదు. నేనిచ్చిన జవాబు కరెక్టు కాదు అంటున్నారు. నేను ఐదుగురికి ఇచ్చింది, కోర్టు ఆధ్వర్యంలో, కోర్టు ద్వారా చేసిన దానిని గురించి చెప్పాను. తర్వాత ప్లాట్సు చేసింది కాదు. కోర్టులో ఒకసారి అవనీంద్ర కుమార్‌కి అమ్మడం, తర్వాత మళ్లీ బాలాజీ తదితర ఐదుగురికి ఇవ్వడం జరిగింది. ఇది కూడా కోర్టు ఆదేశానుసారం జరిగింది. ప్లాటింగు కాదు. There is a difference between plotting and what are the Court instructions and that is what I would like to bring to the kind notice of the Hon'ble Member. మరి వారి బంధుమిత్రులు అవునో కాదో తెలియదు.

మీకు కొన్ని విషయాలు నేను చెప్పదలచుకున్నాను. రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ ఎస్టాబ్లిష్‌మెంటు 1957లో జరిగింది. ఆ తర్వాత నెట్ వర్కు పడిపోయింది. నెట్ వర్కు పడిపోయి, అది సిక్ అయిన తర్వాత according to Company Act, it had to go before BIFR. BIFR recommended that it should be wound up and industrial and financial restrictions were issued. సెక్షన్ వైండింగ్ అప్ ఆర్డర్సు ఇచ్చింది. తర్వాత ఎంప్లాయీస్ అందరూ కూడా they went to the Appellate Authrotiy for industrial and financial restrictions. It was decided by BIFR to be wound up. This is on Ac.38.64 cents. నిజంగానే 38.6 ఎకరాల ల్యాండు మౌలాలీ ప్రాంతంలో ఇండస్ట్రియల్ ఏరియాలో ఉంది. లిక్విడేటర్‌ని తేది. 9-4-2004 లో అపాయింట్ చేశారు. అతను ఇచ్చిన ఎస్సెస్‌మెంట్ తక్కువ ధర ఉందని ఎవరైనా చెబితే బాగుండేది. ఆ నాటి ధర గురించి ఈ రోజు , కోర్టుకు సంబంధించిన అంశం గురించి ఇక్కడ మనం చర్చ చేసి లాభం లేదు. అలాగే హైకోర్టు 3-9-2001లో ఒక బ్యాంక్‌కి అమ్మింది. తర్వాత 19-4-2002లో మళ్లీ ఐదుగురికి ఇవ్వడం జరిగింది. నేను నా వద్ద ఉన్న విషయాలను జవాబుగా సక్రమంగా చెప్పాను. తప్పు దోవ పట్టించలేదని చెబుతున్నాను. మరొక అంశం , ఇప్పుడు

లిక్విడేషను ప్రాసెస్‌లో ఉన్న దానిని, కోర్టులో ఉన్నదానిని మనం రివైవల్ చేయడం కుదరదు because as of now, the Republic Forge Company does not exist. దానిని గురించి మాట్లాడటం సరికాదు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, ఇది గతంలో 1994-99 సంవత్సరాలలో మేము అపోజిషన్లో అక్కడ ఉన్నపుడు మీరు కూడా ఉన్నారు. అప్పుడు అడగటం జరిగింది . దానికి అప్పుడున్న మేనేజ్‌మెంటు గవర్నమెంటుకు రిప్లయి ఇవ్వడం జరిగింది. మేము ఆ ఫ్యాక్టరీని నడిపిస్తామని చెప్పారు. నా మనవి ఏమిటంటే, కోర్టులో జరిగింది అంటే, దాని ప్రాసెస్ సిన్సియర్‌గా చేస్తే బాగుండేది. ఇదంతా కొల్యూడ్ అయి చేశారు. కోర్టుల ఆధ్వర్యంలో జరిగిందని అంటున్నారు. ఇందులో చాలా అన్యాయం జరిగింది.

మిస్టర్ స్పీకర్ : కోర్టులో ఉన్న దానిని గురించి ఇక్కడ మెన్షన్ చేయకూడదు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : కోర్టు మేటర్ ఇక్కడ మెన్షన్ చేయవద్దంటున్నారు. రూలింగు ఇస్తే ఇవ్వండి. ఆ మేటర్‌ను ఇక్కడ చెప్పడంలో తప్పేమీ లేదు. అసెంబ్లీలో చెప్పడం తప్పు కాదు. అన్యాయం జరిగితే ఇక్కడ మేము మాట్లాడలేకపోతే ఎక్కడ మాట్లాడాలి? కోర్టు విషయంలో సభకు మీ ద్వారా చెబుతున్నాము. మంత్రి గారు ఇంకా ప్లాట్లు చేయలేదని అంటున్నారు. నేను రుజువు చేస్తాను. నా వెంబడి రండి. చూపిస్తాను. ఇది గవర్నమెంటు ప్రాపర్టీ. మినిస్టరు బంధువుకు ఇచ్చి, మానిప్యులేట్ చేయడం మరీ అన్యాయం. అశోక్‌గౌడ్ అనే పేరు నేను చెబుతున్నాను. నిజానిజాలు తెలియాలంటే, ఒక హౌస్ కమిటీ వేయండి. అన్ని డీటెయిల్సు తెలుస్తాయి. వందలాది మంది కార్మికులు ఆకలి చావులకు గురి అవుతున్నాము. మేము కార్మికుల ప్రతినిధులుగా ఉండి ఇక్కడ మాట్లాడకపోతే ఏం లాభం? కంటెంప్టు చేయవద్దు . కోర్టులలో ఉన్న దానిని గురించి వర్కర్సుకు అన్యాయం జరిగితే మేము ఎలా ఊరుకుంటాము? కోర్టుల విషయం ఇక్కడ మాట్లాడటం ఎన్నోసార్లు జరిగింది. ఇది ఫస్టు టైము కాదు. నేను ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక అయ్యాను.

శ్రీమతి జె. గీతారెడ్డి : ప్లాట్సు విషయంలో మా వద్ద ఎలాంటి ఇన్ఫర్మేషను లేదు. రిజిస్ట్రేషన్ ఆఫ్ ప్లాట్సుకి సంబంధించి కూడా నా వద్ద ఇన్ఫర్మేషను లేదు. నా వద్ద ఎలాంటి వివరాలూ లేవు. వారు ప్లాట్సు రిజిస్ట్రేషన్సు చేశారని చెబుతున్నారు. వాటికి సంబంధించిన ఇన్ఫర్మేషను లేదు. జనార్ధనరెడ్డి గారు రుజువు చేస్తానని అంటున్నారు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : ప్లాట్సు రిజిస్ట్రేషన్సు అవుతున్నాయి. సైటు మీద ప్లాట్సు రూ.14 కోట్లు, రూ.9 కోట్లు మెషినరీని అమ్మేశారు. ఫ్యాక్టరీ స్థలం 37 ఎకరాలు. ఆ రోజు రూ.2 కోట్ల విలువైన భూమి. ఆ విషయమై మీరు ఆలోచించాలి.

శ్రీమతి జె. గీతా రెడ్డి : అధ్యక్షా, వారు వేసిన సప్లిమెంటరీ ఏమిటో నాకు తెలియడం లేదు.

మిష్టర్ స్పీకర్ : హౌస్ కమిటీని వేయవలసిందిగా అడుగుతున్నారు. Do you agree for House Committee?

శ్రీ పి. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, గతంలో తెలుగు దేశం పార్టీ ప్రభుత్వంలో మంత్రి అయిన ఒకరి బంధువుకు దీనిని ఇవ్వడం జరిగింది. వందలాది మంది కార్మికులు దాని మూలంగా రోడ్లపాలయ్యారు. ఆ వర్కర్సు అంతా ఈరోజు మంత్రి గారి వద్దకు వచ్చారని వారు కూడా ఒప్పుకున్నారు. ఇద్దరి కార్మికుల భార్యలు ఉరి వేసుకుని చనిపోయిన సంఘటనలు ఉన్నాయి. ఇక్కడ కార్మికులకు జరిగిన అన్యాయాన్ని సరి చేయాలంటే, తమరు తప్పకుండా ఒక హౌస్ కమిటీని వేయాలి. అప్పుడు అందులో ఎంక్వయిరీ చేసి తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి జె. గీతా రెడ్డి : అధ్యక్షా, సభ్యులు కార్మికుల విషయంలో లేవనెత్తిన అంశానికి సంబంధించి నేను కొన్ని అంశాలు చెప్పవలసి ఉంది. వర్కర్సు మీద అఫిషియల్ లిక్విడేషన్ క్లైమ్స్ రూ. 313 లక్షలు. ఈ డబ్బుల విషయంలో సెక్యూర్డ్ వర్కర్సుకే డబ్బులు ఇవ్వడం జరుగుతుంది. అన్ సెక్యూర్డ్ వారికి డబ్బులు ఇవ్వడం లేదు. సెక్యూర్డ్ కార్మికులకు రూ. 313 లక్షలు వచ్చింది. తర్వాత with due permission of the Hon'ble High Court workers have been paid 50.16% of their admitted secured debts, amounting to Rs.157 lakhs out of the sale proceeds. రూ. 157 లక్షలలో 50.16 శాతం కట్టడం జరిగింది. తర్వాత బ్యాంక్స్, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ కాకుండా, ఐ.డి.బి.ఐ, ఐ.సి.ఐ.సి.ఐ, సిండికేట్ బ్యాంకులకు వాళ్లందరికీ కట్టడం జరిగింది. ఇప్పుడు గవర్నమెంట్ కు రూ. 12 కోట్లు రావాల్సి ఉంది. అది రాలేదు. కమర్షియల్ టాక్స్ డబ్బు రావడర లేదు. అందువల్ల వర్కర్సు కోర్టులకు వెళ్లారు. Government has also gone in appeal. As far as payments are concerned, it is in the Court. వర్కర్సు ఇష్యూ పెండింగులో ఉంది. పదే పదే వారు గత ప్రభుత్వంలోని మంత్రి గారి బంధువు అశోక్ గౌడ్ ఇందులో ఇన్వాల్వ్ అయ్యారని చెబుతున్నారు. మా వద్ద ఆ ఇన్ఫర్మేషన్ ఏదీ లేదు. అఫిషియల్‌గా నా వద్ద దానికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ లేదు.

(ఇంటరప్షన్)

ఉ.10.40

దీనిని పార్టీలకు అతీతంగా హౌస్ కమిటి కావాలని అడుగుతున్నారు. ఉన్నటువంటి సభలో అందరు కూడా హౌస్ కమిటి అంటున్నారు.

(అంతరాయం)

MR. SPEAKER: It is for the Government to decide.

డా.జె.గీతారెడ్డి: అధ్యక్షా, ఇక్కడ చాలా చాలా అపోహలు ఉన్నాయి. ఇలాంటి అపోహలు అన్ని తొలగాలంటే దాని గురించి కూలంకషంగా ఆలోచన జరగాలంటే if all the Hon'ble Members demand, I think House Committee will be appointed.

## టి.టి.డి. ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు

ప్రశ్న నెం .124 (5226)

సర్వశ్రీ నోముల నర్సింహ్మయ్య, ఎం .ఎ.గఫూర్ (కర్నూలు), టి.వీరభద్రం (ఖమ్మం), పాటూరు రామయ్య(నిడుమోలు), సున్నం రాజయ్య (భద్రాచలం), జె.రంగారెడ్డి (మిర్యాలగూడ), కె. వెంకటనరసయ్య (మధిర), కె.లక్ష్మణమూర్తి (నాగూరు), ఎం .నరసింహ (ఇబ్రహీంపట్నం) – గౌరవనీయులైన పంచాయతీరాజ్, దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) టి.టి.డి.కి చెందిన వందలాది ఎకరాలను నామమాత్రపు కౌలుపై ప్రయివేటు వ్యక్తులకు ఇస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) 1990 సంవత్సరం తర్వాత ఇళ్ల స్థలాల కోసం అర్హతగల 7000 మంది టిటిడి ఉద్యోగులు వున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, అట్టి అర్హతగల టిటిడి ఉద్యోగులకు ఎప్పటిలోగా ఇళ్ల స్థలాలను ఇస్తారా?

**పంచాయతీరాజ్, దేవాదాయ శాఖమంత్రి ( శ్రీ జె.సి. దివాకరరెడ్డి):**

అ) లేదండీ, తిరుపతిలోని తిరుమల తిరుపతి దేవస్థానాల భూమిని పబ్లిక్ సంస్థలకు మాత్రమే కౌలుకు ఇవ్వడమవుతున్నది.

ఆ) 1990 సంవత్సరం తర్వాత పదవీ విరమణ చేసిన వారితో సహా సుమారు 6000 మంది తిరుమల తిరుపతి దేవస్థానాల ఉద్యోగులు ఇళ్ల స్థలాలను కేటాయించాలని కోరుతున్నారు.

ఇ) తిరుమల తిరుపతి దేవస్థానాల ఉద్యోగులకు ఇళ్ల స్థలాలను కేటాయించడం కోసం ప్రభుత్వ/ ప్రయివేటు భూములను సేకరించడానికి తిరుమల తిరుపతి దేవస్థానాలు అన్ని ప్రయత్నాలు చేస్తున్నది. ఈ ప్రక్రియ పూర్తిగా తిరుమల తిరుపతి దేవస్థానాల నియంత్రణ క్రింద లేనందున కాలవ్యవధిని నిర్ణయించడం కష్టం .

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారి సమాధానం దేవాలయాల్లో ప్రసాదం పెట్టినట్టు వున్నది. ఎందుకంటే చాలిచాల కుండా పెట్టడం కడుపులోకి ముద్దపోదు, వారి సమాధానం కూడా అటు స్పష్టతలేదు, ఇటు అస్పష్టతలేదు, అటు ఇటు కాకుండా ఇచ్చింది. గతంలో ఇటువైపు ఉన్నప్పుడు అపారమైన అనుభవం వున్నది. అందుకనే వారు ఈ రకంగా ఇవ్వగల్గినారు. వారు చెప్పినట్టుగా వీరు 1990 సంవత్సరం తరువాత టిటిడిలోపదవి విరమణ చేసిన వాళ్లకి ఇస్తున్నాము. (సి) ప్రశ్నలో తిరుమల తిరుపతి దేవస్థానాల ఉద్యోగులకు ఇళ్ల స్థలాలను కేటాయించడం కోసం ప్రభుత్వ/ప్రయివేటు భూములను సేకరించడానికి తిరుమల తిరుపతి దేవస్థానాలు అన్ని ప్రయత్నాలు చేస్తున్నది. ఇది విలువలకు సంబంధించినది సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ఇవాళ చిత్తశుద్ది టిటిడి అధికారులలో ఎంత వుంది. ఈ అధికారులు ఇళ్ల స్థలాలు కల్పించడం కోసం సర్వే నెం .361, 368 సంబంధించి 13 లక్షల 78 వేల రూపాయలకు దీని విలువ, 50 లక్షల కోసం మీ పెద్దలు దానిని ప్రతిపాదిస్తున్నారు. అంటే 13 లక్షల రూపాయలు ఒక ప్లాట్ పడుతుంది. ఒక చిరుద్యోగి 13 లక్షల రూపాయలు పెట్టి ఒక ప్లాట్ కొంటాడా సర్? ఈ రేటు అయితే 70 వేల రూపాయలకు ఒక ప్లాటు పడుతుంది. మీరు గొప్పగా ప్రయత్నం చేస్తున్నారు అని చెప్పడం కోసమే నా ప్రయత్నం . రెండు నెలల్లో టిటిడి ఉద్యోగులకు ఇంటి స్థలాలు అన్నారు. నేను అనడం లేదు, ఛైర్మన్ ఇప్పుడు కేంద్ర మంత్రిగా వున్నవారు అన్నారు, వారికి వీరికి పొంతన అయితే ఉండాలి కదా? ఏమన్నా చెప్పండి, నిన్న మన సభానాయకుల వారు ఒక మాట చెప్పినారు. ఇవాళ ఎప్పుడు సత్యాలు చెప్పాలన్నా శాపం వుంది అని చెప్పినారు. మరి ఇక్కడ దేవుడికి సంబంధించిన విషయం 13 వేల మంది ఉద్యోగులు ఉన్నారు టన్నుల కొద్ది బంగారం వెంకన్న మోయలేకపోతున్నాడు. టన్నుల కొద్ది బంగారం, కోట్ల రూపాయాలు రావడానికి ఉద్యోగులు శ్రమ చేస్తున్నారు, సేవలు అందచేస్తున్నారు. సేవలు అందించే వాళ్లకి ఇవ్వడానికి ఈ రకమైనటువంటి చిత్తశుద్ది రాహిత్యం పనులు చేయడం ఎట్లా సమంజసం అవుతుంది? ఇప్పుడు ఐఎఎస్, ఐపిఎస్, ఎంఎల్ఎలు కూడా ప్లాట్లు తీసుకుంటున్నారు. ప్రయివేటు సంస్థలకు, పబ్లిక్ సంస్థలకు ఇస్తున్నాము. కుంట శిఖాలకు సంబంధించి 250 ఎకరాలు అలవేలుమంగ పేరుతో ఉన్న దానిని తమరు 58 ఎకరాలు సరిపోతుందని 200 ఎకరాలు అటు ఇటు పెట్టినారు. రోజు దేవుడు వెంకటేశ్వరస్వామి వారికి స్నానం చేయించకపోతే భక్తులు పోతారా అక్కడికి? అటువంటి వాడికి మీరు ఈ పనిచేస్తే, ఇప్పుడు అన్నం పెట్టిన వాడికి సున్నం పెట్టినట్లుగా వుంటుంది. అందుకు వివరాలు కావాలని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, ఓన్ యువర్ హౌస్ఒక దానిని 1981 నుంచి టిటిడి అమలు పరుస్తున్నది. ఇప్పటికే 1529 మందికి సొంత ఇళ్లు కట్టించే కార్యక్రమం జరిగింది. 1529 మంది అనుభవిస్తున్నారు. 6 వేల మంది రిటైర్డు వాళ్లు వీళ్లు పనిచేసే ఎంప్లాయిస్ అప్లికేషన్సు పెట్టినారు మాకు ఇళ్ల స్థలాలు కావాలని. హథిరామ్ మఠానిక సంబంధించి ఒక 27 ఎకరాలు స్థలాన్ని మేము ఎక్వైర్ చేసే దానికి కలెక్టరుగారిని అడిగాము. అట్లాగే మున్సిపాలిటి పరిధిలో ఒక 7 ఎకరాల టిటిడి స్థలాన్ని కూడా తీసుకున్నాము. ఇప్పుడు 1500 మందికి ఇళ్లు కట్టించాలనే ప్రతిపాదన మా దగ్గర వుంది. ఇది నో లాస్ నో ప్రాఫిట్ క్రింద చేయాలని తప్ప మరొకటి కాదు. చాలా స్పష్టంగా చెబుతున్నాను. ఇప్పుడు 1529 మందికి ఇళ్లు సమకూర్చడం మరొక 1500 మందికి చూస్తున్నాము. అన్ని ఒకే మారు చేయాలంటే ఎక్కడ ఎవరికి సాధ్యం కాదు. ఫేజ్లు మ్యానర్గా జరుగుతుంది . ఖచ్చితంగా మా ఉద్యోగస్థులు, అక్కడ పనిచేసే వాళ్లకి అన్ని సౌకర్యాలు కలుగ చేయాలనే ఉద్దేశ్యంతోటి టిటిడి ప్రయత్నం చేస్తున్ననది.

శ్రీ నోముల నర్సింహయ్య:అధ్యక్షా, మంత్రిగారు వారికి పనిచేసేటటువంటి మూడ్ వున్నట్టుగా చెబుతున్నారు. నేను అనేది ఏమంటే ఇప్పటికైనా ఈ ఉద్యోగులతోబాటు జాయింట్ యాక్షన్ కమిటి సంబంధించి పదే పదే సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. మీకు వస్తున్న చిన్న సమస్య అది వదిలించుకోవడం కోసం సమావేశాలు ఏర్పాటు చేయండి. అదనంగా రెవెన్యూ వాళ్లను ఏ రకంగా ఇన్‌వాల్వ్ చేయాలనేది చూడండి. ప్రత్యేకంగా మంత్రిగారు ఇన్‌వాల్వ్ అయితే తప్ప ఇది కాదు. ఎందుకంటే కావాలని కొంతమంది ప్రక్కన పెడుతున్నారు. నేను వేరే ఉద్దే శ్యంతో చెప్పడం లేదు. కోట్ల రూపాయలు సంపాదన సృ ష్టించేటటువంటి కష్టజీవులు ఆకలితో అల్లాడుతూ విలవిలలాడుతున్నారు. దేవుని సమక్షంలో టన్నుల కొద్దీ బంగారం తెచ్చే వాళ్లు వీళ్లని నిరంతరంగా ఇబ్బందులకు గురి చేయకండీ. వీళ్ల శ్రమ దోపిడికి గురికాకుండా వెంకటేశ్వరస్వామికి సంబందించిన దాంట్లో కొద్దిగా ఖర్చు పెట్టడంలో తప్పులేదు. మళ్లీ వాళ్లు పే చేస్తారు, ఫ్రీగా ఇచ్చేది ఏమి లేదు. ఎన్ని నెలలు, ఎన్ని సంవత్సరాలు చెప్పమనండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, టన్నులు కొద్దీ బంగారుం ఇచ్చేది ఎంప్లాయిస్ కాదు భక్తులు ఇస్తారు. వాళ్లు ఏది తెచ్చిపెట్టడం లేదు. కాని వాళ్లు అక్కడ పనిచేస్తున్నారు. వాళ్లకి సౌకర్యాలు చూడవలసిన బాధ్యత యాజమాన్యం పైన వున్నది. కాబట్టి 27 ఎకరాలు హాథిరామ్‌మఠం నుంచి భూములను తీసుకోవాలని ఇప్పటికే ఎక్వైర్ పెట్టాలని చెప్పి కలెక్టరుకు రాశాము. ఏమి పెద్ద సమస్య కాదు. అతి తొందర్లో జరుగుతుంది. కొద్ది ఫార్మాలిటీస్ ఉన్నాయి, ఆ ఫార్మాలిటిస్ ఫిలప్ చేయవలసింది తప్ప దాంట్లో ఏమి ఇబ్బంది లేదు. అట్లాగే టిటిడి దేవస్థానానికి ఒక 7 ఎకరాలు మున్సిపల్ ఏరియాలో వుంది. దానిలో కూడా మేము అక్కడ ప్లాట్సు కట్టి ఇవ్వాలని నిర్ణయం జరిగింది.
ఉ.11.50

10 ఎకరాలు అదనంగా ఐడెంటిఫై చేయటం జరిగింది. ఇక్కడ ఎవరికీ అభ్యంతరాలు లేవు, అడ్డంకులు అంతకంటే లేవు. ఒక కోర్టు జడ్జిమెంట్‌వలన ఆ హాథీరాంజీ మఠం భూములకు అప్లై చేయటం, వారు ఇవ్వటానికి, వారినుండి తీసుకోవటానికి వీలులేదు. ప్రొసీజర్ ఆవిధంగా ఉంది. నార్మల్‌గా కోర్టులో జరగవలసిన విషయం. దీంట్లో అడ్డంకులు ఏమీలేవు. మీరు మరలా చెబుతున్నారు కాబట్టి కలెక్టర్‌గారికి కూడా చెబుతాను. అతి తొందరలో కలెక్టర్‌గారితో నేను పర్సనల్‌గా మాట్లాడతాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు హాథీరాంజీ మఠం చూడనట్లుగా ఉన్నది. "వేసిన తాళం వేసినట్లే ఉంది, లోపల ఉన్న వస్తువులు మాయం అయ్యాయి" హాథీరాంజీ మఠంకు సంబంధించిన విషయం ఉంది. అన్నీ ఇళ్లయ్యాయి. ఆక్రమించినవారు పెద్దవారు. నేను చూశాను. కావాలంటే మంత్రిగారు, నేను ఇద్దరం కలసి తిరుపతి వెళతాము. అవి దురాక్రమణకు గురయ్యాయి. కోర్టు హర్డిల్స్‌ను తీసివేయటం కోసం ఒకసారి ఉద్యోగులను, అధికారులను ఇక్కడకు పిలవండి. లీగల్ ఒపీనియన్ తీసుకోండి. దీనిపై ఎవరైనా స్పెషల్ ఆఫీసర్‌ను నియమించండని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, వారేమి చూశారో నాకు తెలియటంలేదు. హాథీరాంజీ మఠంకు కొన్ని వేల ఎకరాల భూములు ఉన్నాయి. ఐడెంటిఫై చేసిన 27 ఎకరాలలో ఎటువంటి అడ్డంకులు లేవు, లీగల్‌గా ఎటువంటి అడ్డంకులు లేవు. ఈమధ్యన హైకోర్టు ఒక జడ్జిమెంట్‌ను ఇచ్చింది. By negotiations, you can do it అని చెప్పారు. కాబట్టి దీనిని క్లియర్ చేయవలసి వస్తుంది. నెగోషియేషన్స్‌కు అవకాశం ఉన్నట్లయితే ఒకటి, రెండు రోజుల్లోనే పూర్తిచేయవచ్చును. దీనిపై కలెక్టర్‌గారు ఆదేశాలు ఇవ్వటం జరిగింది. ఎటువంటి అడ్డంకులు లేవు. ప్రొసీజర్ ఎడాప్ట్ చేయాలి. అవసరమైతే నేను మాట్లాడటానికి కూడా సిద్ధంగా ఉన్నాను. ఎటువంటి భేషజాలు లేవు, తప్పనిసరిగా ప్రయత్నం చేస్తాను.

## గచ్చకాయల పొర - పల్లం గ్రామాల మధ్య భూమి పూడిక తీయుట

ప్రశ్న సంఖ్య. 125 (5294)

శ్రీ పి. విశ్వరూప్ (ముమ్మిడివరం )- గౌరవనీయులైన రెవెన్యూ, సహాయ, పునరావాసశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) ముమ్మిడివరం నియోజకవర్గంలోని గచ్చకాయలపొర-పాలెం గ్రామాల మధ్య ఉన్న 1600 ఎకరాల బంజరు భూమిలో మేటవేసుకుపోయిన విషయం ప్రభుత్వం దృష్టికి రావటం జరిగిందా?

ఆ) మేటను తొలగించటానికి ప్రభుత్వంవద్ద ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

ఇ) అయితే, ఎప్పటిలోగా మేటను తొలగించటమవుతుంది?

**రెవెన్యూ, సహాయ, పునరావాసశాఖామంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు):**

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. విశ్వరూప్: ఇది చాలా ముఖ్యమైన సమస్య. మంత్రిగారు సరిగా అర్ధంచేసుకోలేదు. ముమ్మిడివరం నియోజకవర్గంలోని గచ్చకాయలపొర-పాలెం గ్రామాల మధ్య ఉన్న 1600 ఎకరాల బంజరు భూమిలో మేటవేసుకుపోయిన విషయం ప్రభుత్వం దృష్టికి రావటం జరిగిందా అని అడిగాము. మంత్రిగారు సమాధానంలో "లేదండీ" అన్నారు. పర్ర భూమి అంటే సాల్ట్ లేక్. అధ్యక్షా, పర్రభూమి 1600 ఎకరాలు కాదు, 4000 ఎకరాలు ఉన్నది. దీంట్లో 2 ప్రధానమైన సమస్యలు ఉన్నాయి. ఒకటి మత్స్యకారుల గ్రామాలకు సంబంధించిన జీవన విధానం, రెండవది ముంపుకు సంబంధించిన సమస్య. ఇది చాలా ఇంపార్టెంట్ కాబట్టి మంత్రిగారు పరిష్కరించాలని కోరుతున్నాను. ఈ గచ్చకాయలపొర, చేర్యాల, కాట్రేనికోన, గద్దెనపల్లి, గొంతుగొర్రు, పాలెం గ్రామాలన్నింటిలో దాదాపు 4,000 పర్ర భూమి ఉన్నది. ఇది సాల్ట్ లేక్. ఇది సముద్రానికి అత్యంత సమీపంలో ఉన్నది. దగ్గరదగ్గర అర కిలోమీటరు దూరంలో సముద్రం ఉన్నది. ఈ ప్రాంతంలోగల మత్స్యకారుల కుటుంబాలు ఎస్.సి.లుగాని, బి.సి.లుగాని ఈ పర్ర మీదనే ఆధారపడి, మత్స్య సంపద మీదనే ఆధారపడి జీవన విధానం మెరుగుపరచుకుంటారు. సాల్ట్ లేక గత కొన్ని సంవత్సరాలుగా పూడిపోయింది. దీనిని క్లియర్ చేయాలి. కోనసీమలోని లక్షలాది ఎకరాలకు సంబంధించి కాట్రేనికోన, ముమ్మిడివరం, ఉప్పలగొట్టం మండలాలలో ఆల్టర్‌నేటివ్ డ్రెయిన్స్ ఉండాలి. డ్రెయిన్‌ద్వారా నీరు సముద్రంలో కలుస్తుంది. వరదలు, వర్షాలు అత్యధికంగా వచ్చినప్పుడు, డ్రెయిన్స్‌యొక్క ప్రవాహంకంటే గోదావరి ప్రవాహం ఎక్కువగా ఉన్నప్పుడు, గోదావరికి వరదలు వచ్చినప్పుడు ఈ ప్రాంతాలలో భూములు ముంపుకు గురవుతున్నాయి. దీనికి పరిష్కారం కూనవరం స్ట్రెయిట్ కట్. లక్షలాది ఎకరాల ముంపుకు సంబంధించిన సమస్య ఇది. ఇందులో 2 ప్రధానమైన సమస్యలు ఉన్నాయి. 4,000 ఎకరాలకు సంబంధించిన సాల్ట్ లేక్ మరియు లక్షలాది ఎకరాల ముంపుకు సంబంధించిన సమస్యలు దీంట్లో ఉన్నాయి. కూనవరంనుండి సముద్రానికి దాదాపు అరకిలోమీటర్ ఉంటుంది. దానిని సముద్రంలో కలిపితే తద్వారా 4,000 ఎకరాల పర్ర భూములకు ప్రయోజనం చేకూరుతుంది. సముద్రపు నీటిలో మత్స్య సంపద పెరగటానికి అవకాశం ఉన్నది కాబట్టి ఆ 4,000 ఎకరాలలోని రైతుల జీవన విధానం మెరుగుపరచటానికి అవకాశం ఉన్నది. ఈ పర్ర ప్రాంతానికి న్యాయంచేయాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఇది 1893 ఎకరాల 95 సెంట్స్‌లో ఉన్నది. ఇది infertile land. సర్వే నంబరు.971, కాట్రేనికోన విలేజ్ గచ్చకాయలపొర-పాలెం గ్రామాలమధ్య తూర్పుగోదావరి జిల్లాలో ఇది ఉన్నది. సభ్యుల ఆవేదన ఏమంటే ఇది పూడిపోవటంవలన చుట్టూ ఉన్న మత్స్యకారులుకు వృత్తిపోతుందనేది ఒకటి, చుట్టూ ఉన్న భూములకు డ్రెయిన్ సరిగా recede

కావటంలేదని చెప్పారు. ఈ సమస్య ఉంటే ఉండవచ్చు. తప్పకుండా సభ్యులు సంబంధించిన డిపార్ట్‌మెంట్‌కు, ఫిషరీస్ డిపార్ట్‌మెంట్‌కు విజ్ఞాపనపత్రం పంపిస్తే ఎగ్జామిన్ చేయటం జరుగుతుంది. డ్రెయినేజ్ బోర్డ్ ఉన్నది. కాలువలను ఇంప్రూవ్ చేయటానికి డ్రెయినేజ్ బోర్డ్ ఉన్నది కాబట్టి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, డ్రెయినేజ్ బోర్డ్‌కు వేర్వేరుగా విజ్ఞాపనపత్రాలు పంపిస్తే వారు సమగ్రంగా పరిశీలిస్తారు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించినంతవరకు ఈ ల్యాండ్ ఉన్న మాట వాస్తవం, సముద్రపు ఒడ్డునే ఇది ఉన్నది. దీనిని నేరుగా రెవెన్యూ డిపార్ట్‌మెంట్ అభివృద్ధిచేసే యాక్టివిటీ చేయదు. అటువంటి ప్రతిపాదన ఏదీ మావద్ద లేదు. ఈ విషయాన్ని సంబంధిత డిపార్ట్‌మెంట్‌లకు తెలియచేస్తే వారు తగినవిధంగా పరిష్కారం కోసం ఆలోస్తారు.

శ్రీ పి. విశ్వరూప్: అధ్యక్షా, 1969-70 ప్రాంతంలో గచ్చకాయలపోరవద్ద సహజసిద్ధంగా సముద్రంనుండి ఒక పాయ ఏర్పడింది. 4,000 ఎకరాల భూమి సస్యశ్యామలం అయ్యే అవకాశం ఉన్నది. కూనవరం స్ట్రెయిట్‌కట్ గత ప్రభుత్వం మూడు సార్లు తవ్వటానికి ప్రయత్నించటం జరిగింది. అది మరలా పూడిపోతోంది. ఇది ఎంత ఇంపార్టెంట్ అంటే లక్షలాది ఎకరాల పంట భూమిని ముంపుబారినుండి కాపాడే అవకాశం ఉన్నది. ఆ స్ట్రెయిట్‌కట్ తవ్వటానికి డ్రెడ్జింగ్ మెషిన్ కూడా అక్కడే ఉన్నది. గతంలో మూడుసార్లు ప్రయత్నించారు. డ్రెయిన్ తవ్వినట్లే తప్పనిసరిగా 4,000 ఎకరాల పర్ర భూమి సస్యశ్యామలం అవుతుంది. తప్పనిసరిగా కూనవరం స్ట్రెయిట్‌కట్ ద్వారా సముద్రంలో కలపాలని తద్వారా ముంపును నివారించాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, డీటెయిల్డ్ రిప్రజెంటేషన్ తయారుచేసి రెండు డిపార్ట్‌మెంట్‌లకు పంపిస్తే తప్పనిసరిగా ప్రభుత్వం వారి ఆవేదనను అర్థంచేసుకుని పరిశీలించటం జరుగుతుంది.

## ముస్లిం మహిళలకు మనోవర్తి నిధి

ప్రశ్న నెం.126 (4426)

శ్రీ పి. శశిధర్‌రెడ్డి (మెదక్) – గౌరవనీయులైన మైనారిటీల సంక్షేమ, వక్ఫ్, ఉర్దూఅకాడమీశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) రాష్ట్రంలో ముస్లిం మహిళలకోసం 1986, మహిళా విడాకుల రక్షణ చట్టంక్రింద నిర్వహణ నిధిని ప్రభుత్వం మంజూరుచేస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) ఈ పథకాన్ని సక్రమంగా ప్రచారం చేయకపోవటంవల్ల రాష్ట్రంలో ఇప్పటివరకు 10 కుటుంబాలు మాత్రమే లబ్ధిపొందిన విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేవి?

**మైనారిటీల సంక్షేమ, వక్ఫ్, ఉర్దూ అకాడమీశాఖా మంత్రి(శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్):**

అ) అవునండీ.

ఆ) లేదండీ. ప్రచారం లేకపోవటంవల్ల ఈ పథకం అమలు కుంటుపడటంలేదు. కోర్టులనుండి అందిన 100% కేసులకు నిర్వహణ గ్రాంటును ఇవ్వడమవుతున్నది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ.11.00

శ్రీ పి.శశిధర్ రెడ్డి: స్పీకర్ సర్, ఇది కేవలం మన రాష్ట్రానికి సంబంధించిన సమస్య కాదు. యావద్భారత దేశంలోని ప్రతి పేద ముస్లిం డైవర్సీ మహిళలకు సంబంధించినది. విడాకులు పొందిన ప్రతి పేద ముస్లిం మహిళకు ప్రస్తుతం ఇస్తున్న మనోవర్తిని కోర్టుల యొక్క డైరెక్షన్ ప్రకారం వక్ఫ్ బోర్డు చెల్లిస్తున్నదని మంత్రి గారు చెప్పారు.కాని నా యొక్క ప్రధానమైన ప్రశ్న ఏమిటంటే కోర్టు ఆదేశాల ద్వారా డైవర్స్ తీసుకున్న ప్రతి పేద ముస్లిం మహిళకు మెయింటెనెన్స్ నిమిత్తం డైరెక్ట్‌గా వక్ఫ్‌బోర్డ్ ద్వారా చెల్లించే ప్రతిపాదన ఏదైనా వుందా అని నేను మంత్రి గారిని అడుగుతున్నాను. అదేవిధంగా ఆమె యొక్క ఎకనమికల్ బ్యాక్‌గ్రౌండ్ ఆధారంగా అంటే ఎం ఆర్ ఒ సర్టిఫికెట్ ఇచ్చే విధంగా ఆలోచన చేయాలని నేను కోరుతున్నాను. అదేవిధంగా ఖాజీలు ఇష్యూ చేసిన సర్టిఫికెట్‌ను గౌరవ కోర్టులు అంగీకరించినప్పుడు వక్ఫ్ బోర్డులు ఖాజీలు ఇచ్చిన సర్టిఫికెట్‌ను ఎందుకు అంగీకరించడం లేదని మీ ద్వారా అడుగుతున్నాను. అదేవిధంగా ఖాజీస్ యాక్ట్,1880 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నియమించబడిన ఖాజీలకు మ్యారేజ్ సర్టిఫికెట్ ఇచ్చే అధికారం, అదేవిధంగా డైవర్స్ సర్టిఫికెట్ ఇచ్చే అధికారంతో పాటు పేపర్స్‌ను కూడా డైరెక్ట్‌గా వక్ఫ్‌బోర్డు ద్వారానే ఈ ఖాజీలకు పంపిస్తారు కాబట్టి ఈ ప్రభుత్వాన్ని నేను కోరేదేమంటే ఏ మాత్రం కూడా వెనుకంజ వేయకుండా to amend Muslim women Divorce Protection Act,1986 లో ఏవిధంగా వుండాలంటే ఖాజీలు ఇచ్చిన డైవర్స్ సర్టిఫికెట్స్ will also be accepted for the purpose of releasing of maintenance for poor Muslim divorced women by the Wakf Board అనే విధంగా దీనికి అమెండ్ చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మరీ ముఖ్యంగా వక్ఫ్ ప్రాపర్టీస్ అనేవి devoted in the name of Allah. సర్వ శక్తి సంపన్నుడైన అల్లా పేరు మీద ఎలాంటి ఆధారం లేని పేద డైవర్సీ ముస్లిం వుమెన్ కొరకు ఈ వక్ఫ్ ప్రాపర్టీస్‌ను ఆనాడు ధనవంతులు ఇచ్చారు. అదేవిధంగా దాదాపుగా ఈ రాష్ట్ర ప్రభుత్వం 40 వేల కోట్ల రూపాయల వరకు వక్ఫ్ ఆస్తులున్నాయని అంచనా వేయడం జరిగింది. అప్పటి ధనవంతులు అల్లా పేరు మీద పేద ముస్లిం మహిళలకొరకు, వారి యొక్క ఆర్థిక అవసరాల కొరకు మరియు రిలిజియస్ పర్పస్ కొరకు ఏవైతే వక్ఫ్ బోర్డుకు ఇచ్చారో ఆ వక్ఫ్ బోర్డు ద్వారానే డైరెక్ట్‌గా ఈ ముస్లిం పేద డైవర్సీ మహిళలకు చెల్లించే ప్రతిపాదన ఏమైనా వుందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్: అధ్యక్షా, ముస్లిం మహిళలు విడాకుల హక్కుల రక్షణ చట్టం, 1986 ప్రకారం విడాకులు పొందిన ముస్లిం మహిళలు వారి భర్త, లేకపోతే బంధువుల ద్వారా జీవనభృతి పొందుటకు హక్కుదారులు. సహజంగానే వారి భర్త లేదా బంధువులు ముస్లిం చట్టం ప్రకారం వారికి జీవనభృతి చెల్లించాలి. ఒకవేళ ఆమె వారి నుండి జీవనభృతి పొందని యెడల జిల్లా మెజిస్ట్రేట్‌కు అర్జీ దాఖలు చేసినచో వారు తగు విచారణ అనంతరం రాష్ట్ర వక్ఫ్‌బోర్డు వారికి చెల్లింపు నిమిత్తం ఆదేశాలు జారీ చేస్తారు. దానిని బట్టి జీవనభృతి చెల్లింపు జరుగుతుంది. సివిల్ కోర్టు నుండి జీవన భృతి చెల్లింపు విషయంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు విడాకులు పొందిన మహిళలకు నెలవారీ జీవనభృతి చెల్లింపునకు డబ్బు మంజూరు చేయుచున్నది. ఈ చెల్లింపుల నిమిత్తం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు 1998-99 సంవత్సరం నుండి నిధులు మంజూరు చేయుచున్నది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఇందుకు సంబంధించి ప్రముఖ దిన పత్రికలలో ప్రకటనలు జారీ చేయడం జరుగుతుంది. ఇంతవరకు రాష్ట్ర వక్ఫ్ బోర్డు పది మంది విడాకులు పొందిన ముస్లిం మహిళలకు జీవనభృతి విడుదల చేయడం జరిగింది. ఇది కాక 259 మంది వితంతువులకు కూడా రాష్ట్ర వక్ఫ్ బోర్డు నిధులు విడుదల చేయడమైంది. రాష్ట్ర ప్రభుత్వం 2005-06 ఆర్థిక సంవత్సరానికి పది లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఇదే కాకుండా మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా వితంతువులకు, విడాకులు పొందిన మహిళలకు బ్యాంకులు లేదా ఇతర ఆర్థిక సంస్థల ప్రమేయం లేకుండా నేరుగా గరిష్టంగా పది వేల రూపాయలు ఇందిరా మహిళా అభివృద్ధి యోజన ద్వారా రుణాలు అందజేయడం జరుగుతున్నది. 2004-05 సంవత్సరం మరియు 2005-06 సంవత్సరం ఫిబ్రవరి నెల వరకు రు. పది కోట్ల 44 లక్షల, 44 వేలను 12,882 మంది లబ్దిదారులకు ఈ పథకం ద్వారా రుణాలు అందజేయడం జరిగింది. కాకపోతే ఇప్పుడు గౌరవ సభ్యులు అడిగినట్లు కోర్టు ఆదేశాల ద్వారా కాకుండా నేరుగా ఎం ఆర్ ఒ సర్టిఫికెట్ బేస్ చేసుకొని ఈ డబ్బులు చెల్లించాలని వారు కోరడం జరిగింది. కాకపోతే యాక్ట్ ప్రకారం మనకు

అనుమతి లేదు. కోర్టు వారు నిర్ణయం చేసి వీళ్లకు మీరు ఇవ్వాలని ఆదేశాలు ఇస్తున్నటువంటి కేసులలో మాత్రమే మనం ఇవ్వగలుగుతాము.

శ్రీ పి.శశిధర్ రెడ్డిః స్పీకర్ సార్, మేము ఏమి చెబుతున్నామంటే మెజిస్ట్రేట్ అంటే జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్, మండల స్థాయిలో మండల రెవిన్యూ ఆఫీసర్.... ఎం ఆర్ ఒ సర్టిఫికెట్ ఆధారం చేసుకొని ఇచ్చేవిధంగా చట్టాన్ని కొంచెం అమెండ్ చేయాలి. దాదాపు 11 శాతంగా వున్న ముస్లిం మైనారిటీలకు సంబంధించి మంత్రి గారు కేవలం పది మందికి మాత్రమే ఇచ్చామని చెబుతున్నారు. నేను చెప్పేదేమంటే ఇది ముస్లిం డైవర్సీ మహిళలకు లాభం చేకూర్చేవిధంగా చట్టంలో మార్పులు తీసుకురావాలని కోరుతున్నాను. అదేవిధంగా ప్రభుత్వం దీని కోసం ఎంత అమౌంట్ కేటాయించారు? ఇంతవరకు ఎంత అమౌంట్ స్పెండ్ చేశారు? ఆ విషయాలు మంత్రి గారు స్పష్టంగా చెప్పలేదు. ఇది కేంద్రప్రభుత్వానికి సంబంధించిన అంశం కాబట్టి దీని కోసం రాష్ట్రం నుండి ఒక ప్రపోజల్ పంపించండి. ఎప్పుడైతే ఆ ఖాజీలను ప్రభుత్వమే నియమిస్తుందో, ఆ ఖాజీలకు మ్యారేజ్ సర్టిఫికెట్ మరియు డైవర్స్ సర్టిఫికెట్ ఇచ్చే అధికారం వున్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వ వక్ఫ్‌బోర్డు ద్వారా అపాయింట్ కాబడిన ఖాజీలు ఇచ్చిన సర్టిఫికెట్లను ఆధారంగాచేసుకొని ఎం ఆర్ ఒ లు ఇచ్చిన ఎకనమికల్ బ్యాక్‌గ్రౌండ్ ఆధారంగా వారికి మెయింటెనెన్స్ ఇస్తే దానికి చట్టబద్ధత వుంటుంది. ఎందుకంటే మంత్రి గారు కోర్టు డైరెక్షన్ ద్వారా వచ్చిన వారికి మాత్రమే చెల్లిస్తామంటున్నారు. కాని చాలమంది పేద ముస్లిం మహిళలు వాళ్ల యొక్క కల్చర్ దృష్ట్యా, పేదతనం దృష్ట్యా జిల్లా మెజిస్ట్రేట్‌ల దగ్గరకు కాని మండల మెజిస్ట్రేట్‌ల దగ్గరకు మరియు కోర్టుల చుట్టూ, కచేరీల చుట్టూ తిరగలేరు. అందువల్ల స్పీకర్ సార్ మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే కోర్టుల చుట్టూ, కచేరీల చుట్టూ తిరిగే విధంగా కాకుండా డైరెక్ట్‌గా ఖాజీలు ఇచ్చిన సర్టిఫికెట్ ఆధారంగా వారికి మెయింటెనెన్స్ చెల్లించే విధంగా చట్టాన్ని అమెండ్ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ః అధ్యక్షా, విడాకులు పొందిన మహిళలకు డబ్బులు కేటాయించే విషయంలో ప్రభుత్వం ప్రతి సంవత్సరం పది లక్షల రూపాయలు రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు కేటాయించడం జరుగుతున్నది. అందులో పది మంది కోర్టు ద్వారా ఆదేశాలు తీసుకువచ్చారు. వారికి రు. 66,779/-లు ఇప్పటి వరకు చెల్లించడం జరిగింది. మిగిలిన డబ్బు కేవలం ఈ పది మందికే కాకుండా డైరెక్ట్‌గా వచ్చిన 259 మందికి కూడా ఇవ్వడం జరిగింది.

## ఎస్.సి. కార్పొరేషన్‌లో అభివృద్ధి ప్రాజెక్టులు

ప్రశ్న నెం.127(4618)

సర్వశ్రీ/శ్రీమతి ఆనం రామనారాయణ రెడ్డి (రాపూరు), ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు), మాగుంట పార్వతమ్మ(కావలి), ఆదాల ప్రభాకర్ రెడ్డి(సర్వేపల్లి), యం.చంద్రశేఖర్ రెడ్డి (ఉదయగిరి) – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారాః

అ. రాష్ట్రంలో ఎస్‌సి కార్పోరేషన్ ద్వారా తోటల పెంపకం, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, డ్రైవింగ్ వరిటి వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, ఆ వివరాలు ఏమిటి ?

ఇ. నెల్లూరు జిల్లాలో ఇప్పటి వరకు ఖరారు చేసిన ప్రాజెక్టుల క్రింద ఏ మేరకు లబ్దిదారులను ఎంపిక చేశారు, వారికి సమకూర్చిన ప్రయోజనము లెవ్వి?

**సాంఘిక సంక్షేమం మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి(శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్)ః**

అ.	అవునండీ.

ఆ.	ఎస్‌సి కార్పోరేషన్ రాష్ట్రంలోని షెడ్యూలు కులాల ప్రయోజనదార్ల కోసం తోటల పెంపకం కార్యక్రమం క్రింద అరటి, బత్తాయి, జామ, సపోటా వంటి తోటల పెంపకం పథకాలను, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, డ్రైవింగ్ మొదలైన శిక్షణా కార్యక్రమాల పథకాలను అమలు చేస్తున్నది.

ఉ.11.10

ప్రస్తుత 2005-06 సంవత్సరానికి 2006 జనవరి వరకు రూ. 781.26 లక్షల వ్యయంతో 14,239 మంది షెడ్యూల్ కులాల వారికి ప్రయోజనం కల్పించడానికి 14,607.08 ఎకరాలలో తోటలను పెంచడమయింది.

శిక్షణా కార్యక్రమం క్రింద రూ. 276.45 లక్షల మొత్తంతో ఇంతవరకు 6877 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. 2006 జనవరి వరకు రూ. 25.00 లక్షల వ్యయంతో 2002 మంది షెడ్యూలు కులాల అభ్యర్థులకు ఎలక్ట్రికల్, ప్లంబింగ్, డ్రైవింగు లలో శిక్షణ ఇవ్వడమయింది.

ఇ)	2005-06లో రూ. 57.55 లక్షల వ్యయంతో 954 మంది షెడ్యూలు కులాల వారికి ప్రయోజనం చేకూర్చేందుకు నెల్లూరు జిల్లాలో తోటల పెంపకం కార్యక్రమం క్రింద 1050.00 ఎకరాలలో తోటలను పెంచడమయింది.

శిక్షణా కార్యక్రమం క్రింద 2415 మంది అభ్యర్థులను లక్ష్యంగా పెట్టుకుని ఇంతవరకు1595 మంది అభ్యర్థులను ఎంపిక చేయడమైంది. 2006 జనవరి వరకు ఎపిఎస్‌ఆర్‌టిసి ద్వారా, భారీ వాహనాల డ్రైవింగుతో సహా రూ. 24.41 లక్షల వ్యయంతో 872 మంది ప్రయోజనదార్లకు శిక్షణ ఇవ్వడమైంది.

శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యం (సూళ్లురుపేట): అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ, 14239 మంది షెడ్యూల్ కులాల వారికి ప్రయోజనం కల్పించడానికి 14607 ఎకరాలలో తోటలను పెంచామన్నారు, చాలా సంతోషం . కాని ఇంతవరకు సరైన నీటి వసతి లేక షెడ్యూలు కులాల వారు వంద ఎకరాలలో మాత్రమే ఫలసాయం పొందారని మాకు తెలిసింది. కావున వాటికి సరైన నీటి వసతి కల్పించబోతున్నారా? ఎలక్ట్రికల్, ప్లంబింగ్, డ్రైవింగు వంటి వివిధ ట్రేడ్స్‌లలో 6877 మంది అభ్యర్థులకు శిక్షణ ఇప్పించామ న్నారు. వారికి సంబంధించి ప్రభుత్వం ద్వారా ఏవైనా ఉపాధి అవకాశాలు కల్పించారా? ప్రభుత్వం నిర్మాణం చేసే భవనాలకు సంబంధించి ప్లంబింగ్, ఎలక్ట్రికల్ ట్రేడ్‌లలో శిక్షణ పొందిన వారికి నేరుగా వారికే ఆ పనుల కాంట్రాక్ట్ ఇచ్చి, వారే వాటిని నిర్వ హించేందుకు అవకాశం ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా వుందా? ఇప్పుడు ఎక్కడ చూసినా చాలా ఇళ్లలో గ్రానైట్స్, మార్బుల్స్, టైల్స్ ఫ్లోరింగ్ చేస్తూ నిర్మాణం చేస్తున్నారు. ఎక్కడో రాజస్థాన్, మహారాష్ట్రల నుంచి కార్మికులు వచ్చి మన రాష్ట్రంలో ఈ గృహ నిర్మాణంలో పాల్గొంటున్నారు. ఈ దిశలో షెడ్యూలు కులాల అభ్యర్థులకు గ్రానైట్స్, మార్బుల్స్, టైల్స్ ఫ్లోరింగులో శిక్షణ ఇచ్చే అవకాశం ప్రభుత్వం ద్వారా ఏమైనా వుందా? టార్గెట్స్ ఫిక్స్ చేశారు, కాని నెల్లూరు జిల్లాలో 1595 మందిని మాత్రమే ఎంపిక చేశారు. కేవలం 877 మందికే ఎపిఎస్‌ఆర్‌టిసి ద్వారా ట్రెయినింగ్ ఇప్పించారు. మిగతా అభ్యర్థులకు ఎప్పటిలోగా శిక్షణ ఇప్పించే ఏర్పాటు చేస్తారు? ట్రెయినింగ్ పొందిన వారికి ప్రభుత్వం ఏవిధంగా ఉపాధి కల్పిస్తుంది? దయచేసి ఈ విషయాలను తెలియజే యాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ, తోటలకు సరైన నీటి వసతిని కల్పిస్తారా అని అడిగారు. మేము లాభోక్తులను సెలెక్ట్ చేసేటపుడే ఎవరికైతే ఇరిగేషన్ ఫెసిలిటీ ఉందో అటువంటి ఎస్‌సి లాభోక్తు

లకే తోటలు పెంచమని నీటి పైపులు సమకూరుస్తున్నాం, మొక్కలు సమకూరుస్తున్నాం, తగిన సహాయం చేస్తున్నాం . యాక్షన్ ప్లానులో అటువంటి వారికే ఇస్తున్నాం . ఎక్కడైనా ఎవరికైనా లేనట్లుగా వుంటే ఆవిషయాన్ని మాదృష్టికి తీసుకరండి, వారికి బావి, బోరు, ఎలక్ట్రిక్ మోటార్లు ఇచ్చి తప్పకుండా సహాయం చేస్తాం . ట్రెయినింగ్ ఇచ్చిన వారికి ప్రభుత్వపరంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తారా అని అడిగారు. ఎవరైతే ట్రెయినింగ్ తీసుకుంటారో వారికి ఎన్ఎస్సిఎఫ్డిసి నిధులతో చేపట్టే కార్యక్రమాలలో ప్రాధాన్యత ఇస్తున్నాం . ప్రభుత్వపరంగా నిర్మాణాలు చేపడుతున్నపుడు వాటిలో ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనులకు సంబంధించి వీరికి ఏమైనా అవ కాశాలు కల్పిస్తారా? అని అడిగారు. ఎస్సి కార్పోరేషన్ ద్వారా గాని, సోషియల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు ద్వారా గాని, ఇతర డిపార్టు మెంటుల ద్వారా గాని భవనాలు కట్టేటపుడు వాటి నిర్మాణం టెండర్లను పిలిచి టేకప్ చేస్తారు. టెండర్ల ద్వారా పని తీసుకున్న వారు వారికి నచ్చిన వాళ్లను పెట్టుకుంటారు. వీరికి అందులో ప్రత్యేకంగా కల్పించే అవకాశాలు తక్కువ . అయినా కూడా ఆ విషయాన్ని పరిశీలిస్తాం . గ్రానైట్ లేయింగ్, మార్బుల్ లేయింగ్ లో ట్రెయినింగ్ ఇప్పిస్తారా? అని కూడా అడిగారు. అది కూడా పరిశీలించి అవకాశం వుంటే తగు చర్యలు తీసుకుంటాం . ఇంకా కొంతమంది లాభోక్తులకు ట్రెయినింగ్ ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు, ట్రెయినింగ్ ఇవ్వడానికి ప్రాసెస్ చేస్తున్నాం .

MR. SPEAKER : Question No.128(5133) has been postponed at the request of the Member. Now, Question No. 5186...

## వాణిజ్య పన్నుల శాఖలో రెవిన్యూ వసూళ్లు

ప్రశ్న నెం.129(5186)

సర్వశ్రీ/శ్రీమతి మాగుంట పార్వతమ్మ, ఆనం వివేకానందరెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డి, కె. విష్ణువర్ధన్ రెడ్డి (అల్లూరు), ఆనం రామనారాయణ రెడ్డి, ఎం . చంద్రశేఖర్ రెడ్డి – గౌరవనీయులైన వాణిజ్య పన్నుల శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలోని వాణిజ్య పన్నుల శాఖలో ప్రతీ సంవత్సరం రెవెన్యూ వసూలు తగ్గిపోతున్నదన్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, రెవెన్యూ వసూళ్లు పెంచేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**వాణిజ్య పన్నుల శాఖా మంత్రి(శ్రీ కొణతాల రామకృష్ణ) ః**

అ) లేదండీ
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి ః అధ్యక్షా, రాష్ట్రంలో వ్యాట్ను పూర్తిగా ఇంప్లిమెంటు చేసే విధంగా ఎటువంటి చర్యలు చేపడు తున్నారో మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను. స్థానిక సంస్థలకు రావలసిన వినోదపు పన్ను బకాయిలు వాణిజ్య శాఖ కలెక్ట్ చేసి ఇవ్వడం లేదనే ఒక అభియోగం వుంది. దాని మీద ఎటువంటి చర్యలు తీసుకుంటారో తెలియజేస్తే తర్వాత మళ్లీ అడు గుతాను.

శ్రీ కొణతాల రామకృష్ణ : అధ్యక్షా, గత సంవత్సరం ఏప్రిల్ నుంచి కొత్తగా రాష్ట్రంలో వ్యాట్ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత మనకు సుమారుగా ఫిబ్రవరి నెలాఖరు వరకు అన్నీ కలుపుకుని రూ. 10912 కోట్ల రెవెన్యూ కలెక్షన్ వచ్చింది. అంతకు ముందు సంవత్సరం 2005 ఫిబ్రవరి వరకు రూ. 9532 కోట్లు వచ్చింది. గత సంవత్సరం కంటే ఇంతవరకు రూ. 1380 కోట్లు అదనంగా ఈ ఏడాది ఆదాయం పెరిగింది. అదే 2003-04 తో పోల్చి చేస్తే 2004-05 లో రూ. 1824కోట్లు అదనంగా వచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ రెండు సంవత్సరాలలో సుమారుగా రూ. 3800 కోట్లు అదనంగా ఆదాయం పెరిగి నటువంటి పరిస్థితిని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ చట్టం పటిష్టంగా అమలు పరచడానికి కావలసిన అన్ని చర్యలను తీసుకుంటునానం, కంప్యూటరైజ్ చేయడం, ఎక్కడైతే సవ్యంగా ట్యాక్స్ వసూలు కావడం లేదో అక్కడ తగు చర్యలు తీసుకుని ట్యాక్స్ వసూలు చేసే కార్యక్రమం జరుగుతోంది. వాస్తవంగా వ్యాట్ వచ్చిన తర్వాత ట్యాక్స్ రేటు బాగా తగ్గి సుమారు రూ. 750 కోట్ల రెవెన్యూ ఆదాయం కోల్పోయే అవకాశం ఉన్నప్పటికీ దాదాపుగా 15శాతం గ్రోత్ రేటు రిజిస్టర్ అయింది. సభ్యులు అడిగిన వినోదపు పన్ను విషయంలో ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్లాబు సిస్టం పెట్టడం మూలంగా బాగా రేట్లు తగ్గించడం జరిగింది. దీని వల్ల రాష్ట్రం సుమారు రూ. 40 కోట్ల ఆదాయం కోల్పోవడం జరిగింది. వినోదపు పన్ను క్రింద వచ్చిన మొత్తాన్ని స్థానిక సంస్థలకు ఇచ్చే పరిస్థితి వుంది కాబట్టి స్థానిక సంస్థల ఆదాయం కూడా తగ్గే పరిస్థితి వుంది. ఎక్కడైతే వినోదపు పన్ను వసూలు చేస్తున్నామో , దాన్ని స్థానిక సంస్థలకు వెంటనే ఇచ్చే కార్యక్రమాలు చేస్తున్నాం .

శ్రీ ఆనం వివేకానందరెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వ ఆదాయం పెంచే మార్గంలో పన్నుల శాఖ గాని, ఎక్సైజ్ శాఖ గాని , రవాణా శాఖ గాని వీటిని గతంలో కన్నా నేడు సరైన దారిలో పెట్టడం లో ప్రభుత్వం చాలా వరకు కృతకృత్యమైంది. ఈ వ్యాట్ వచ్చిన దాని వల్ల ద్రవ్య లోటు లేకుండా పోయింది, ఇది ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతుందని మనవి చేస్తున్నాను. ఇంకొక రకంగా చెప్పాలంటే కమర్షియల్ ట్యాక్స్ విషయంలో తీసుకున్న నిర్ణయాల వల్ల గతం కన్నా ఈరోజు పదిహేను శాతం ఆదాయం పెరిగిన విషయాన్ని మనమందరమూ గమనించాలి, అందుకు ప్రభుత్వాన్నిఅభినందించవలసిన అవసరముంది.

ఉ.11.20

వాణిజ్య పన్నుల శాఖలో వినోదపు పన్ను విషయంలో మాత్రం సరైన మెకానిజమ్ ఇంకా రాలేదని మా అభిప్రాయం . స్థానికసంస్థలు , మున్సిపాలిటీలకు, పంచాయితీలకు మెయిన్ సోర్స్ వినోదపు పన్ను . దేశంలో రెండవ స్థానంలో కమర్షియల్ టాక్సెస్ ఉంది. ఇటువంటి మంచి శాఖకు రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఫిల్మ్ ఇండస్ట్రీకి ఇచ్చిన రాయితీల వల్ల మంచి వెసులుబాటు వచ్చింది. సినిమా హాల్సులో సరైన తనిఖీలు లేకపోవడం వల్ల ఈ డిఫరెన్సు వస్తుంది. వారి మీద చెక్ సరిగా లేనందు వల్ల ఈ కమర్షియల్ టాక్సెస్ తోబాటు మున్సిపల్ కార్పోరేషన్స్, మున్సిపల్ కమీషనర్స్ పంచాయితీ ఇ.ఓ.లు చెక్ చేసే అధికారం అయినా సరిగా ఉంటున్నాయా లేదా? టికెట్సు రీసైకిలింగ్ అవుతున్నాయో లేదో చూడాలి. ఆ దిశగా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఆలోచించాలి. నెల్లూరు కార్పోరేషన్‌కు జనవరి నాటి క్వార్టర్‌కు నిధులు విడుదల కాలేదు. 2005-6లో 88 లక్షల 85 వేలు పే చేశారు. ఈ క్వార్టర్ ఇంకా పే చేయలేదు. కార్పోరేషన్సు చాలా ఇబ్బందులలో ఉన్నాయి. గతంలో వారు చేసిన పాపాలు కడుక్కోవడానికి సరిపోతున్నాయి. ఈ నిధులు ఎప్పుడు రిలీజ్ చేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ: గత సంవత్సరం కంటే ఈ రెండు సంవత్సరాలలో రెవిన్యూ గ్రోత్ ఉంది. 2001-02లో 2 శాతం, 2002-03లో 9 శాతం, 2003-04లో 10 శాతం, 2004-05లో 19.83 శాతం, ఈ సంవత్సరం 15 శాతం గ్రోత్

ఉంది. వినోదపు పన్ను విషయంలో మెకానిజమ్‌లో ఎఫెక్టివ్‌గా చేయాలని అనుకుంటున్నాము. కమర్షియల్ టాక్సెస్ ద్వారా స్థానిక సంస్థలు కలెక్ట్ చేసేది. ఇప్పుడు ప్రభుత్వ పరిశీలనలో ఉంది. వారే టాక్సెస్ కలెక్ట్ చేసే అవకాశం మెకానిజం ట్రెయినింగ్ ఇవ్వడానికి ఈ డిపార్ట్‌మెంట్‌తో కోఆర్డినేషన్ పెట్టి ట్రెయినింగ్ ఇచ్చిన తరువాత మా డిపార్ట్‌మెంట్ ఆఫీసర్సుకు డిప్యుటేషన్ మీద ఇచ్చి వారికి పూర్తిగా బదలాయించే చర్యలు చేస్తున్నాము. వారు కలెక్ట్ చేయడానికి అవకాశం ఉంటుంది. చాలాచోట్ల వారు కట్టవలసిన శ్లాబ్ కంటే పాత సినిమాలకి తక్కువ శ్లాబ్ వచ్చే పరిస్థితి ఉంది. వాటి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మిగతా చర్యలు నెల్లూరు కార్పోరేషన్ గురించి అడిగారు. వాటికి మార్చి లోపల బకాయిలు ఇచ్చే ఏర్పాటు చేయడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ః 5426 హాజ్ బీన్ పోస్ట్‌పోన్డ్.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## రాష్ట్రంలో స్వచ్ఛంద సంస్థల పనితీరు

ప్రశ్న నెం 130-ఎ (5323-ఎన్.

శ్రీమతి ఎస్.స్వర్ణ సుధాకర్ (అమరచింత)-గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియచేస్తారాః

అ.రాష్ట్రంలో జాతీయ అంతర్జాతీయ సంస్థల సహాయంతో ఎన్ని స్వచ్ఛం ద సంస్థలు పని చేస్తున్నాయి?

ఆ. ఆ సంస్థలు ప్రభుత్వానికి తెలియకుండా నేరుగా పొందుతూ, వాటి నిర్వహణకు సంబంధించిన వ్యయం వివరాలు ప్రభుత్వానికి తెలుసా?

ఇ. అటువంటి స్వచ్ఛంద సంస్థలన్నింటినీ ఒకే సంస్థ క్రిందకు తీసుకువచ్చి, అవి ప్రభుత్వ పర్యవేక్షణ క్రింద పనిచేయాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?

**గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, ఉపాధికల్పనా శాఖా మాత్యులు(శ్రీ డి.శ్రీనివాస్)ః**

అ. స్వచ్ఛంద సంస్థలను, అవి జాతీయ, అంతర్జాతీయ సంస్థల ద్వారా తీసుకునే నిధులను పర్యవేక్షించే బాధ్యతను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని ఏ ఒక్క శాఖకు అప్పగించలేదు. అందుచేత రాష్ట్రంలో జాతీయ, అంతర్జాతీయ సంస్థల సహాయంతో పనిచేసే స్వచ్ఛంద సంస్థల సంఖ్యకు సంబంధించిన అంచనా ఏదీ లభ్యంగాలేదు.

ఆ. ప్రభుత్వానికి తెలియకుండా నేరుగా ఈ సంస్థలు తీసుకున్న నిధులకు సంబంధించిన వ్యయం వివరాలు ప్రభుత్వానికి తెలియవు.

ఇ. అటువంటి ప్రతిపాదన ఏదీ లేదు.

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్ః అధ్యక్షా, మంత్రిగారు సమాధానం విన్నాక ఒక విషయం గుర్తుకు వస్తుంది. తల్లిదండ్రులు పట్టించుకోకపోతే పిల్లలు ఎలా పక్కదోవ పడతారో, ప్రభుత్వ నియంత్రణ లేకపోవడం వల్ల చాలా ఘోరంగా ఉంది . ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో సంస్థలు చాలా విశిష్టమైన పాత్రలు పోషిస్తున్నాయి. పేదరిక నిర్మూలన, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్యం వంటి రంగాలకు స్వచ్ఛందసంస్థలకు వందల కోట్ల రూపాయలు ఫండింగ్ లభిస్తుంది. జాతీయ, అంతర్జాతీయ ఫండింగ్‌తోబాటు, ఏజన్సీస్‌తోబాటు, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల నుండి స్వచ్ఛంద సంస్థలు నిధులు తెచ్చుకుంటున్నాయి. కాని ఈ నిధులు ఏ మేరకు సద్వినియోగం అవుతున్నాయో అందరికీ సందేహంగా ఉంది. కొన్ని స్వచ్ఛంద సంస్థలు చాలా మంచిగా పని చేస్తున్నాయి. చాలా మంది సేవల ముసుగులో కోట్ల రూపాయలు స్వాహా చేస్తున్నారు. ప్రభుత్వానికి వీటి వివరాలు కూడా తెలియని పరిస్థితి ఉంది. ప్రాంతాల వారీగా విబేధాలు పెట్టుకుంటున్నాము. కాని పొరుగు రాష్ట్రాల వారు ఇటువంటి వారికి అధిపతులుగా వచ్చి తెలుగు ప్రజల మీద సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారు. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. సంస్థలలో టీమ్ లీడర్సుకు తెలుగు రాదు. తెలుగు మాత్రమే మాట్లాడే నిరక్ష్యరాస్యులతో పనిచేయాలి. వాటి పనితీరు ఎలా ఉంటుందో వారు అర్థం చేసుకోవాలి. పిఎస్‌యు లాంటి సంస్థల గతి ఇలా ఉంటే మిగతా సంస్థల పనితీరు ఎలా ఉంటుందో ఆలోచించండి. హెచ్‌ఎల్‌ఎఫ్, విపిసి అనే నాలుగు విభాగాలు ఇతర రాష్ట్రాల వారి ఆధీనంలోనే ఉన్నాయి. ఇవన్నీ ప్రభుత్వ ఆధీనంలోకి తేవాలి. చాలా స్వచ్ఛంద సంస్థలు తమకు తోచిన విధంగా ఎవరికి వారే యమునాతీరే అన్న విధంగా ఉన్నాయి. ప్రభుత్వం వాటిని ఒకే గొడుగు క్రిందకు తీసుకురావాలి. ఎక్కడెక్కడ ఏ ఏ స్వచ్ఛంద సంస్థల సేవలు అవసరమో ప్రభుత్వం జిల్లా యంత్రాంగాల ద్వారా ఒక నివేదిక తయారుచేయించాలి. ప్రతి జిల్లాలో ఒక ఐఎఎస్ అధికారి నేతృత్వంలో ఒక సెల్ ఏర్పాటు చేయాలి. ఏ స్వచ్ఛంద సంస్థలైనా నిధులు తెచ్చుకోవాలన్నా ఈ ప్రత్యేక విభాగం ద్వారా జరపాలి. వీటి పనితీరుపై ప్రభుత్వానికి నియంత్రణ ఏర్పడడమే కాకుండా నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలి. అలా అయితే ప్రజల అవసరాలకనుగుణంగా సేవలు లభిస్థాయి. చిత్తశుద్ధి తో పనిచేస్తేనే ప్రతి సంస్థను ప్రారంభించాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి .శ్రీనివాస్ః వాస్తవంగా ఎన్‌జిఓ ఆర్గనైజేషన్సుకు రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం కంట్రోల్‌లో లేదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎన్‌జిఒ ఫండ్స్ ఫ్లోయింగ్ బయటి నుండి వస్తాయి. ఫారెన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ ద్వారా వారు కంట్రోల్ చేస్తారు. వారి దగ్గర అకౌంట్సు ఉంటాయి. కేంద్ర ప్రభుత్వంలో సంబంధాలున్నాయి. వీరికి బయటి నుండి వచ్చే ఫండింగు వీరు చేపట్టే కార్యక్రమాలను బట్టి వారి యొక్క ఇన్ఫర్మేషన్ ప్రకారం ఫండింగ్ చేస్తున్నారు. స్వర్ణ సుధాకర్‌గారు చెప్పినట్లు వాస్తవంగా ఎన్‌జిఓస్ చాలా చక్కగా పని చేస్తున్నాయి. కొన్ని ఎన్‌జిఓలలో మిస్ అప్రాప్రియేషన్సు జరుగుతూ, ఫండ్సు దుర్వినియోగం జరుగుతున్న ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల కాలంలో మన రాష్ట్రంలో సాధ్యం అయినంత వరకు బాగా పనిచేసే ఎన్‌జిఓస్‌తో యాక్టివిటీస్ కోఆర్డినేట్ చేయాలని ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిగారు ఛైర్మన్‌షిప్‌లో కోఆర్డినేషన్ కమిటీ వేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం చేసే ప్రయత్నం చేస్తుంది. కాని బేసిక్‌గా అది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కంట్రోల్‌లో ఉంది. రాష్ట్ర ప్రభుత్వంలో వచ్చేలా చేయమని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించడం జరుగుతుంది.

Ms. CHRISTINE LAZARUS (Nominated) : Mr. Speaker, Sir,I thank you for giving me this opportunity. The NGOs are the arms of the Government. They are serving the poor. There is a great opportunity of hearing the discussion that they need monitoring agency of the Government to monitor the NGOs and their various activities. There is deeper research and resource centre for the NGOs because they are unaware as to what are the policies of the Government - either the Central or the State Government.

ఉ.11.30

I request through you Sir, the Hon'lble Minister for Rural Development to take up this issue and create a monitoring device plus a Research and Resource Centre, wherein the N.G.Os. can get all the

services and a certificate from the Government, as every N.G.O. must obtain a certification from the Government to carry out whatever service they do,Sir.

డాక్టర్ కె. నగేష్: అధ్యక్షా, డబ్బు జాతీయం అయినా, అంతర్జాతీయం అయినా , ఆ డబ్బును ఖర్చు చేసేది మన రాష్ట్రంలో , మన ప్రాంతంలో , మన గ్రామాలలో, మన పల్లెలలో. కాబట్టి ఆ డబ్బును ఖర్చు చేసే విషయంలో ఒక సమగ్ర విధానం అవసరం . డబ్బు ఎక్కడి నుండి వచ్చినప్పటికీ ఒక కాంప్రెహెన్సివ్ ప్లాన్ చేసుకొని ఆ డబ్బును నూటికి నూరు శాతం సద్వినియోగం అయ్యే విధంగా చూడాలి. మంత్రిగారు జవాబిస్తూ సరియైన పరిస్థితులు లేవని, కోఆర్డినేషన్ కమిటీని వేశామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం యిచ్చే డబ్బు నుండి ఎన్ని ఎంజివోలకు ఎంతెంత డబ్బు కేటాయించాము? ఇందిర ప్రభ, సియన్‌డిపి పేరల్ల్ ఆర్గనైజేషన్స్‌కు ఎలాట్ చేశాము. అంతర్జాతీయ సంస్థల నుండి, కేంద్రం నుండి వచ్చే నిధుల విషయం పక్కకు పెట్టినా , మన రాష్ట్రం నుండి యిచ్చే నిధులను ఏయే సంస్థలకు యిచ్చారనేది వివరాలు యివ్వవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఒక నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేసి మన రాష్ట్రానికి వచ్చే డబ్బు ఏ సంస్థల నుండి వచ్చినా ,రాష్ట్రప్రభుత్వ ప్లానింగ్ ప్రకారం ఖర్చు చేసే విధంగా చేస్తే బాగుంటుంది. ఇతర ఏజెన్సీస్ నుండి వచ్చే డబ్బు , మన రాష్ట్ర ప్రభుత్వం పెట్టే డబ్బు ఒకే ఏజన్సీకి లేదా ఒకే వర్గానికి, ఒకే ప్రాంతానికి చెందే పరిస్థితులు వున్నాయి కాబట్టి ఖచ్చితంగా ఒక నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేసి ప్రజలకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను. లేదా ప్రజలకు న్యాయం చేయడం కోసం, ప్రస్తుతం జరుగుతున్న అవకతవకలను రెక్టిఫై చేయడం కోసం ఒక హౌస్ కమిటీని వేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో అనేకమైన యన్‌జీవోస్ స్వచ్ఛంద సేవా సంస్థల ముసుగులో పెద్ద ఎత్తున కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేస్తున్న విషయం మనకు తెలుసు. ఈనాడు మన దేశం నుండే కాదు, ఇతర దేశాల నుండి కూడా పెద్ద ఎత్తున నిధులు వస్తున్నాయి. ఆ నిధులు ఏవిధంగా ఖర్చు చేస్తున్నారు? మంత్రిగారు జవాబులో ఏ రకమైన అజమాయిషీ లేదని, ఎంతెంత నిధులు వస్తున్నదీ, ఏయే సంస్థలు పని చేస్తున్నది తెలియదని చెప్పడం చాలా విచారకరం . ఈనాడు అనేక యన్‌జీవో సంస్థలు కోట్లాది రూపాయలు దేశంలోకి తెచ్చుకుంటున్నారు. కానీ ఆ నిధులను సరియగు పద్ధతుల్లో ఖర్చు చేస్తున్నారా, లేదా అనేది చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చినా, కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చినా, అంతర్జాతీయ సంస్థల నుండి వచ్చినా జిల్లా కలెక్టర్ క్లియరెన్స్ లేకుండా డబ్బు ఆ జిల్లాలోకి రాకూడదనే చట్టం వుంది. ఆ చట్టాన్ని ఎందుకు సక్రమంగా యింప్లిమెంట్ చేయడం లేదు? రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సమన్వయంతో వ్యవహరించడం లేదు. ఏయే దేశాల నుండి ఎంత డబ్బు వస్తున్నదీ, దాన్ని ఎలా ఖర్చు చేస్తున్నదీ, ఆ సంస్థల బ్యాక్ గ్రౌండ్ ఏమిటనేది కేంద్రంతో సమన్వయం వుంటేనే తెలుస్తుంది. యన్‌జీవోల పైన అజమాయిషి వుండడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక చట్టం తెచ్చి అయినా సరే వాటిపై అజమాయిషీ వుండే విధంగా ఎందుకు చేయడం లేదు? ఈనాడు సామాజిక సేవ ముసుగులో , ప్రజల పేదరికాన్ని అడ్డు పెట్టుకొని సామూహిక మత మార్పిడులు చేస్తున్న నేపథ్యంలో యిదంతా చూస్తూ ప్రభుత్వం ఎందుకు వూరుకుంది? ఇతర దేశాల డబ్బును అడ్డు పెట్టుకొని సామూహిక మత మార్పిడులు చేస్తూ వుంటే ప్రభుత్వం ఎందుకు ఆలోచన చేయడం లేదు అని అడుగుతున్నాను. కొన్ని యన్‌జీవోస్ దేశ వ్యతిరేక కార్యక్రమాలు,సంఘ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నాయంటూ పోలీసు రిపోర్టులు కూడా వున్నాయి. హోం డిపార్ట్‌మెంట్, సంబంధిత డిపార్ట్‌మెంట్స్ సమన్వయంతో వ్యవహరించి , యన్‌జీవో ఆర్గనైజేషన్స్ వెచ్చించే డబ్బు నిజంగా రాష్ట్రాభివృద్ధికి, పేదరిక నిర్మూలనకు, అందుకు సంబంధించిన సామాజిక కార్యక్రమాలకే వెచ్చిస్తున్నారా, లేదా అనేది అజమాయిషీ చేయవలసి వుంటుంది. సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు, మత మార్పిడులకు ఆ డబ్బును దుర్వినియోగం చేయకుండా వుండడం కోసం ప్రభుత్వం చట్టం తేవాలని, అవసరమైతే హౌస్‌కమిటీ వేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్ అన్నీ ఇండిపెండెంట్ ఆర్గనైజేషన్స్. కేంద్రప్రభుత్వం బయట దేశాల నుండి వచ్చే డబ్బును రెగ్యులేట్ చేస్తుంది. యఫ్‌సిఆర్‌ఐ ద్వారా దాన్ని అదుపు చేయడం, వాచ్ చేయడం, ఈ అధికారాలు మాత్రమే కేంద్రప్రభుత్వానికి వున్నాయి. యన్‌జీవోస్ చేపట్టే కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని కేంద్ర ప్రభుత్వానికి యిస్తారు. యన్‌జీవోస్ కొన్ని యాక్టివిటీస్ చేస్తున్నాయి. వాస్తవంగా కొన్ని సంస్థలు చక్కగా పని చేస్తున్నాయి. కొన్ని సంస్థలు కొన్ని యాక్టివిటీస్ చేస్తూ మరికొంత డబ్బును స్వంతానికి వాడుకుంటున్నారు. మనకు పత్రికల ద్వారా, రిప్రజెంటేషన్స్ ద్వారా కొంత సమాచారం తెలుస్తోంది. శ్రీమతి లాజరస్, కిషన్‌రెడ్డి గారు, డాక్టర్ నగేష్, వీరంతా మానిటరింగ్ ఏజన్సీ వుండాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు ఏ రకమైన యాక్టివిటీస్ చేపట్టాలనేది, వారి యిష్టానుసారం కాకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏ విధంగా చేపట్టాలనేది, ఆ విధంగా వుండే విధంగా కంట్రోల్ చేయాలనే భావనతో రాష్ట్ర స్థాయిలో కొన్ని స్వచ్ఛంద సంస్థలను పట్టుకొని ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ద్వారా కోఆర్డినేషన్ కమిటీని ఫార్మ్ చేయడం జరిగింది. మరొక విషయం కూడా నేను చెప్పాను. ప్రతి దానికి హౌస్ కమిటీ వేయడం వల్ల లాభం లేదు. హౌస్ కమిటీ వల్ల సమస్య పరిష్కారం కాదు. It is not the issue. It does not necessitate the appointment of House Committee or anything like that. కేంద్రప్రభుత్వానికి యింతవరకు సూచించలేదు. మరలా పర్స్యూ చేస్తాము. ప్రాపర్ కోఆర్డినేషన్ బిట్వీన్ గవర్నమెంట్ అండ్ యన్‌జీవోస్ వుండే విధంగా, డూప్లికేషన్ లేకుండా , గౌరవసభ్యులు పాయింట్ అవుట్ చేసిన విధంగా ఒకే పట్టణంలో, ఒకే గ్రామంలో ప్రభుత్వ యాక్టివిటీ, యన్‌జీవోస్ యాక్టివిటీస్ రెండూ డూప్లికేట్ కాకుండా , ఒకే బెనిఫిషరీ రెండు విధాలా లబ్ది పొందకుండా కోఆర్డినేషన్ చేయవలసిన అవసరం వుంది. నేను వాస్తవాన్ని ఒప్పుకుంటున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశలో, కేంద్రప్రభుత్వంతో సంప్రదింపులలో వుంది. ఏది ఏమయినప్పటికీ కేంద్రప్రభుత్వ నిర్ణయం మేరకు చేయవలసి వుంటుంది. We are pursuing it with the Government of India for issue of some guidelines.

MR.SPEAKER: Question No.130-B(5326) is postponed.

## జీరో అవర్

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ): అధ్యక్షా, మన రాష్ట్ర ప్రభుత్వం విప్లవ రచయితల సంఘం మీద నిషేధం విధించింది. ఆ తరువాత ప్రభుత్వం ఆ నిషేధాన్ని రద్దు చేయడం జరిగింది. ఆ నిషేధం సందర్భంలో అరెస్టు చేయబడి యింకా జైల్లో వున్నటువంటి వరంగల్ జిల్లా, మా స్వంత మండలం స్టేషన్ ఘనాపూర్‌లోని చిన్న పెండ్యాల గ్రామస్థుడు, నా నియోజకవర్గంలోని ప్రముఖ మేధావి, విప్లవ రచయితల సంఘం సభ్యుడు, పెండ్యాల వరవరరావు గారిని యింకా విడుదల చేయలేదు. నేను ఈ సందర్భంగా ప్రభుత్వానికి సవినయంగా మనవి చేస్తున్నాను. నేను వరవరరావు యొక్క పదజాలాన్ని , ఆయన సిద్ధాంతాన్ని పూర్తిగా వ్యతిరేకించే ఏకాత్మ మానవతా వాదాన్ని నమ్మే వ్యక్తిని. 55 సంవత్సరాలుగా రాజకీయాల్లో మార్క్సిస్టు పదజాలాన్ని వ్యతిరేకిస్తూ వచ్చాను. ఒక మేధావిని యింకా జైల్లో కొనసాగనివ్వడం మన సమాజానికి, మన రాష్ట్ర ప్రభుత్వానికి కీర్తిదాయకం కాదని మా పార్టీ భావిస్తున్నది. మన పక్క దేశం అయిన నేపాల్‌లో మావోయిస్టులు యింతకంటే చాలా ఎక్కువ భీభత్సాలను సృష్టించినా, అక్కడి మావోయిస్టులలో ఎంత మార్పు వచ్చిందంటే, శాంతియుతంగా ఆయుధాలను విసర్జించి, ప్రభుత్వంతో రాజీ చర్చలకు వారు సిద్ధం అవుతున్నట్లు పత్రికల ద్వారా తెలుస్తోంది. మన రాష్ట్ర ప్రభుత్వం వరవరలావు వంటి మేధావుల ద్వారా నక్సలైట్స్‌తో చర్చించడం కోసం ఒకటి, రెండు సార్లు ప్రయత్నించడం జరిగింది.

మ.11.40

సరే, అర్ధాంతరంగా ఆ ప్రయత్నాలు కూడా ఫలితాన్ని ఇవ్వలేకపోయాయి. నేను రాష్ట్ర ప్రభుత్వానికి మీ ద్వారా సవినయంగా మనవి చేసేదేమంటే విప్లవ రచయితల సంఘం మీద నిషేధం తొలగించి ఇంక ఆ మేధావిని జైలులో కొనసాగించడం మంచిది కాదని బవిస్తూ వారి మీద పెట్టిన కేసులను ఉపసంహరించి వారిని నిర్బంధం నుండి బయటకు తీసుకవచ్చి మన దగ్గర ఉన్న మార్కిస్టు మేధావులు కూడా ఆత్మవిమర్శ చేసుకొని వారుకూడా ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రజా ఉద్యమంలోకి తీసుకొచ్చే శ్రీకారం చుట్టాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కె .జానారెడ్డిః అధ్యక్షా, ప్రభుత్వం పరిశీలిస్తుంది.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, తమరి ద్వారా ప్రస్తావించే అంశం రెవిన్యూ మంత్రి గారికి సంబంధించిది. ఎందుకంటే ఇది గ్రామసేవకులకు సంబంధించిన అంశం . బ్రిటీష్ కాలంనుండి పూర్వం గ్రామాలు, గ్రామవ్యవస్థ ఏర్పడ్డ తరువాత వీరిని రకరకాల పేర్లతో పిలిచేవారు. పెట్టోళ్లు , వెలోళ్లు, సేత్‌సింగ్‌లు. గ్రామస్వేకులు బ్రిటీష్ వారి కాలంనుండి ఇప్పటిదాకా పనిచేస్తూ వారి దగ్గర ఉన్న కట్టె పోలేదు. ఆ కట్టెకు ఉన్నటువంటి షార్ప్ కత్తి పోలేదు. కాని వారికి గత ప్రభుత్వం ఏమాత్రం వెసులుబాటు ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం రెండు వందల రూపాయల వేతనం పెంచింది. అందుకు మేము ధన్యవాదాలు కూడా చెప్పాము. డి .ఏ పెంచారు కానీ సర్వీసు నిబంధనలు తీసుకొస్తామన్నారు. కానీ ఇంతవరకు జరగలేదు. వీరికి సర్వీసు నిబంధనలతోబాటు అర్హులైనవారికి ఉద్యోగాలు ఇస్తామన్నారు. 60 సంవత్సరాలు పైబడినవారికి ప్రక్కన పెట్టేస్తామన్నారు. చాలా కాలంనుండి సేవ చేస్తున్నవారు కనుక దయచేసి వారి పిల్లలకైనా ఇవ్వమంటున్నాను. ఇకపోతే చనిపోయినవారి స్థానంలో ఎవరినీ పెట్టడంలేదు. బోలెడన్ని ఖాళీలున్నాయి. నిషేధం ఉందని చెబుతున్నారు. నియామకాల మీద నిషేధం ఉందన్నారు. గ్రామసేవకులు మొత్తం 50 వేల మంది ఉన్నారు. వీరిలో 90 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలున్నారు. అణగారిన వర్గాల వారే అందరూ ఉన్నారు. పెత్తందారీ వర్గంనుండి ఇప్పటిదాకా చేస్తున్నారు. వీరి డి.ఏను వెంటనే అమలుచేయడానికి ప్రభుత్వం తక్షణం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వవలసిన అవసరం ఉంది. వారికి ఇస్తామన్న ఇళ్ల స్థలాలు, ఇండ్లు గాని ఇంతవరకు ఇవ్వలేదు. కనీసం ఆ ఇండ్ల స్థలాలైనా ఇవ్వాలి. వారికి ఇవ్వవలసిన డి.ఏను చెల్లించి తక్షణం ప్రభుత్వోద్యోగులుగా గుర్తించడం కోసం ఒక ప్రత్యేకమైన ఆలోచనతో ముందుకు రావాల్సిందిగా కోరుతున్నాను. వారికి 60 సంవత్సరాలు కాగానే ఇంటికి పంపిస్తే ఎలా. దయచేసి రోశయ్యగారూ, రూ .25 డి.ఎ పెంచి వెంటనే ఇప్పించడానికి తగు ఆదేశాలు ఇవ్వవలసిన అవసరం ఉంది.రెవిన్యూ మినిస్టర్‌గారు, ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు కాబట్టి గ్రామసేవకులకు, నౌకర్లకు మీరు చేసిన వాగ్ధానాన్ని అనుసరించి తగు ఆదేశాలిస్తే వారి వాగ్ధానాలలో కొంత భాగం నెరవేరుతుందని ఆలోచించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె .రోశయ్యః వారి ఆలోచన సావధానంగా విన్నాను. తగు చర్య తగిన సమయంలో తీసుకొంటాము.

جناب محمد مقتداء خان۔ (MR. MOHD. MUQTADA KHAN) جناب اسپیکر صاحب میں آپ کے ذریعہ وزیر صحت و طبابت کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ شہر حیدرآباد میں مچھروں کی کثرت ہوگئی ہے ۔ میرے حلقہ کاروان میں قلعہ گولکنڈہ' معراج کالونی' محمدی لائن' ندیم کالونی وغیرہ میں مچھروں کی کثرت ہوگئی ہے ۔ مچھروں کے کاٹنے کی وجہہ سے معصوم بچے اور عوام مختلف بیماریوں میں مبتلاء ہورہے ہیں۔ ان مچھروں کے کاٹنے کی وجہہ سے جان لیواء بیماریاں بھی پیدا ہورہی ہیں۔ بلدیہ کا عملہ مچھروں کو مارنے میں کوتاہی برت رہا ہے اور اس کام میں ناکام ہوگیا ہے ۔ شاہ اتم تالاب کے پانی میں پتے جمع ہوگئے ہیں اور ان پتوں کی کثرت کی وجہہ سے بھی اس تالاب میں مچھر پیدا ہورہے ہیں ۔ لوگ اس سے بھی متاثر ہورہے ہیں ۔ اس تعلق سے بارہا ہماری جانب سے نمائندگی کی گئی لیکن ہماری نمائندگیوں پر توجہہ نہ دیتے ہوئے اس پر کوئی کاروائی نہیں کی گئی ۔ مچھروں کی کثرت چندرائن گٹہ' یاقوت پورہ' چارمینار' آصف نگر اور شہر کے مختلف علاقوں میں ہونے کی وجہہ سے مختلف بیماریاں پھیل گئی ہیں ۔ میں میڈیکل اینڈ ہلت منسٹر صاحب سے گزارش کرتا ہوں کے بلدیہ کے عملہ کو ہدایات جاری کریں کے وہ فوری مچھروں کو ختم کرنے کے لئے مچھر کش ادویات کا چھڑکاؤ کریں۔ آٹھ دن میں صرف دو گاڑیاں مچھر کش ادویات کے چھڑکاؤ کیلئے روانہ کی جارہی ہیں ۔ منسٹر صاحب سے خواہش کرتا ہوں کہ آدھا گھنٹہ ہمارے علاقوں میں گزارے تو معلوم ہوگا کہ مچھر بات کرتے وقت منہ میں گھس جارہے ہیں ۔ لہذا میرا آپ سے مطالبہ ہیکہ مچھروں کو مارنے کیلئے فوری اقدامات کرتے ہوئے روزانہ دو گاڑیاں مچھر کش ادویات کے چھڑکاؤ کیلئے روانہ کریں ۔

---

MR.SPEAKER: Special drive to drive away mosquitoes.

SRI K.ROSAIAH: I would like to know what our Hon'ble Friend said, through Akbaruddin Garu and try to do whatever is necessary.

మిస్టర్ స్పీకర్ః అది నేను ట్రాన్స్‌లేట్ చేసి పంపిస్తాను. వారికి అవసరం లేదుగానీ, అక్బరుద్దీన్ ఒకసారి చెప్పాలని చెప్పారు.

శ్రీ జి.కిషన్‌రెడ్డిః అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశం టి.టి.డికి సంబంధించిది. గత సంవత్సరం మన రాష్ట్రంలో ఏర్పాటుచేసిన వెటర్నరీ యూనివర్సిటీకి రూ .33 కోట్ల టి.టి.డి నిధులు ప్రభుత్వం మళ్లించింది. మరల పద్మావతి మెడికల్ కాలేజీలకి మరో 30 కోట్లు మళ్లించడానికి ప్రయత్నిస్తున్నారని ఈ రోజు పేపర్లో వచ్చింది. తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి హుండీ నిధులు మళ్లించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ రోజు టిటిడికి రాష్ట్రంలోని ఎండోమెంట్ డిపార్టుమెంటుగాని రాష్ట్రంలో ఉన్న దేవాలయాలకు మన బడ్జెట్‌లో ఒక్క నయాపైసా కూడా కేటాయించడంలేదు. ప్రభుత్వం తరఫున ఈ దేవాలయాల నిర్వహణ కోసం నిధులు కేటాయించనప్పుడు, టి.టి.డి . నిధులు ప్రభుత్వానికి గానీ, ఇతర కార్యక్రమాలకుగానీ మళ్లించే అధికారం లేదని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో ఉన్న దేవాలయాలలో ధూప, దీప, నైవేద్యాలకు నోచుకోక శిధిలావస్థకు చేరాయి. అవసరమైత్ టి.టి.డి నిధులను ఈ దేవాలయాలకు ఉపయోగించాలి తప్ప, మిగతా కార్యక్రమాలకు తిరుమల తిరుపతి దేవస్థానం నిధులను మళ్లించకూడదని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ రోజు హుండీకి గండి పెట్టే విధంగా ఆ నిధులను ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఖర్చు చేయాలని మీద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. టిటిడి నిధులను పెద్దఎత్తున ఇరిగేషన్ బాండ్లకోసం మళ్లించడంకోసం ప్రయత్నాలు చేస్తున్నారని ఈ రోజు పత్రికలలో "హుండీకి గండి" పేరుమీద రావడం జరిగింది. దయచేసి దేవాలయ నిధులను ఎట్టి పరిస్థితులలోనూ మళ్లించకండి. గతంలో దేవాలయ నిధులను దేవాలయాల నిర్వహణకోసం టిటిడి సహాయం చేసేది ఇది ఇప్పుడు ఆగిపోయింది. దయచేసి దానిని పునరుద్ధరించి రాష్ట్రంలో దేవాలయాల నిధులను అనగా టిటిడి నిధులను మళ్లించకుండా చర్యలు తీసుకోవలసిందిగా, ఈ విషయంలో సహకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె.సి.దివాకరరెడ్డిః అధ్యక్షా, శ్రీ కిషన్‌రెడ్డిగారు ఏదో పేపర్లో వచ్చిన మాటను చెబుతున్నారు. ఆ పేపర్లు ఏమన్నా భగవద్గీతనా, రాజ్యాంగమా నాకు అర్థం కావడంలేదు.

ఉ.11.50

పేపర్లో వచ్చింది మెన్షన్ చేస్తున్నారు అంటే ఎలా? నా దగ్గరకు వచ్చి క్లారిఫై చేసుకోవాలి తప్ప పేపర్లో వచ్చింది కనుక మీరు చేస్తున్నారు అన్న మాట సరైనది కాదు. టిటిడి నిధులు ఎక్కడా, ఏమీ దుర్వినియోగం చేయడం లేదు.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- వెటర్నరీ యూనివర్సిటీకి తీసుకోలేదా? రు.33 కోట్లు ఎట్లా తీసుకున్నారు?

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- అది ప్రజాహితమైన కార్యక్రమాలకు మాత్రమే ఉపయోగిస్తున్నాము తప్ప మరొకటి, మరొకటి కాదు. ఇవ్వాళ కిషన్ రెడ్డి గారు చెప్పిన విషయం సత్య దూరం. ఆ ఆలోచన ఇప్పటికైతే ప్రభుత్వానికి లేదు.

శ్రీ షేక్ నాసర్ వలి (విజయవాడ పశ్చిమ ):- అధ్యక్షా, కొండ ప్రాంతంలో నివాసం ఉండే పేద వారి పట్టాదారుల ఇళ్లను రిజిస్ట్రేషన్ చేయాలని కోరుతున్నాను. ఎటువంటి జీవనాధారం లేని పేద ప్రజలు విజయవాడ నగరంలో గత 40 సంవత్సరాల పైబడి కొండ ప్రాంతంలో చిన్న చిన్న స్థలాలలో నివాసాలు ఏర్పరచుకుని జీవస్తున్నారు. వీరి ఇళ్లను క్రమబద్ధీకరించడంలో భాగంగా గతంలో కీ.శే. ఇందిరాగాంధీ ప్రధాన మంత్రిగా, కీ.శే. ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి కాలంలో మరియు తర్వాత కాలంలో కూడా బి ఫారమ్ పట్టాలు ఇవ్వడం జరిగింది. కానీ ఆ పట్టాలు రిజిస్ట్రేషన్ లేనందున బ్యాంకు లోన్ ద్వారా ఎలాంటి సౌకర్యాలు లేని ఇంటిని అభివృద్ధి చేసుకోవడానికి వీలు లేకుండా సదరు పట్టాలు కేవలం గుర్తింపునకే పరిమితమై ఉన్నాయి. వీటిని రిజిస్ట్రేషన్ నామినల్ రేట్లకే చేయించాలని కోరుతున్నాను. వీటి అభివృద్ధికి నోచుకోకపోవడం వలన పేద ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తున్నది. కావున రాష్ట్ర ప్రభుత్వం, రెవిన్యూ శాఖ వారు పట్టాదారుల ఇళ్లను రెగ్యులరైజేషన్ చేసేందుకు విజయవాడ నగరంలో నగరపాలక సంస్థవారు ఊర్మిళానగర్, పాయంకాపురం, కండ్రిక ప్రాంతములలోని పట్టా లబ్ధిదారులకు నామ మాత్ర ధరకు రిజిస్ట్రేషన్ చేసిన విధంగా కొండ ప్రాంతవాసుల పట్టాలను కూడా నామమాత్రం ధరలకు రిజిస్ట్రేషన్ చేసి పేద ప్రజలను ఆదుకోవలసినదిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్:- గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగు చర్య తీసుకుంటాము.

శ్రీ ఎల్. రాజారావు (పాడేరు):- అధ్యక్షా, నాకు సమయం కొంచెం ఎక్కువ ఇవ్వాలి. నేను ఇందాక అడ్జర్న్‌మెంట్ మోషన్ అనుమతించాలని కోరాను. ఇది చాలా ముఖ్యమైన విషయం. 18 రోజులుగా మహబూబ్ నగర్ జిల్లాలో పోలీసుల అదుపులో ఉన్న బండారి రమేష్, వడ్డెర మనోహర్, వీరు దళిత విద్యార్థులు. వీరి ప్రాణాలను కాపాడాలని నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అధ్యక్షా, ఎందుకంటే స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి గారి హత్య కేసుకు సంబంధించిన కేసులో బండారి రమేష్ , ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి. షెడ్యూలు కులానికి చెందిన విద్యార్థి. వడ్డెర మనోహర్ బి.ఎస్.సి చదివి బి.ఇడి కి ప్రిపేర్ అవుతున్నాడు. వీరు ఇద్దరు 6 వ తేదీన బెయిల్‌పై విడుదల అయ్యారు. అదే రోజున పోలీసులు ఈ విద్యార్థులతోబాటు వారి బంధువులను కూడా పట్టుకున్నారు. వారిని అందరినీ రాత్రంతా అడవులలో తిప్పి మరుసటి రోజు ఉదయం 7 గంటల

సమయంలో నల్గొండ అడవుల దగ్గర బంగారు మల్లేష్‌ను, వడ్డెర మనోహర్‌ను పోలీసులు వారి అదుపులో ఉంచుకుని మిగతా వారిని విడిచిపెట్టడం జరిగింది. ఆ విధంగా వారిని వెంట పెట్టుకుని పోయి 18 రోజులు అవుతున్నది. వారి బంధువులు, తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వారి ఆచూకీ చెప్పాలని అడుగుతున్నారు. వీరి జాడ చెప్పమని అడుగుతున్నారు. ఒకవేళ ఎన్‌కౌంటర్ చేసినట్లయితే ఆ శవాలను అప్పగించమని అడుగుతున్నారు. అయినా పోలీసులు వారిని అరెస్టు చేయలేదని, వారి అదుపులో లేరని బుకాయిస్తున్నారు. మా అదుపులో వాళ్లు లేరని చెప్పి వారు జవాబు ఇస్తున్నారు. నేటికి 18 రోజులు కావస్తున్నా విద్యార్థులు ఎక్కడున్నారో తెలియదు. పోలీసుల అదుపులో లేరని బుకాయిస్తున్నారు. మరి విద్యార్థులు ఏమయ్యారు? సజీవంగా ఉన్నారా? లేక పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారా? ఎన్‌కౌంటర్ చేస్తే శవాలను వారి కుటుంబ సభ్యులకు ఎందుకు అప్పగించలేదు? ఇదే విధంగా సంగంబండ క్రిష్ణంరాజు, సంగంబండ రాజు, వడ్డే వెంకటేష్ అనే విద్యార్థులు దళిత కులానికి చెందిన వారు. వారికి కూడా గతంలో నక్సలైట్లతో సంబంధం ఉందని చెప్పి ఆరోపణలు చేసి చదువుకుంటున్న విద్యార్థులను తీసుకు పోయి ఎన్‌కౌంటర్ చేశారు. ఇదే విధంగా ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్న బంగారు మల్లేష్ వడ్డెర మనోహర్‌లను నక్సలైట్లతో సంబంధం ఉందని చెప్పి పోలీసులు ఎన్‌కౌంటర్ చేసే ప్రమాదం ఉంది. వీరి ప్రాణాలకు హాని జరిగే ప్రమాదం ఉంది. అందుకని వీరి ప్రాణాలను కాపాడడానికి హోం మంత్రి గారు మరియు ముఖ్యమంత్రి గారు కూడా స్పందించాలని తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మంత్రి గారు దీని పైన స్టేట్‌మెంట్ ఇస్తే బాగుంటుంది. ప్రాణాలకు సంబంధించినది. దళితులందరూ కూడా పోలీసుల దృష్టిలో నక్సలైట్లేనా? చదివే దళిత విద్యార్థులందరూ పోలీసుల దృష్టిలో నక్సలైట్లేనా? అసలు నక్సలైట్లతో సంబంధం ఉన్నదా, లేదా, అని పోలీసులు ఎంక్వయిరీ చేశారా? దర్యాప్తు చేశారా? మల్లేష్ అనే విద్యార్థి ఉస్మానియాయూనివర్శిటీలో ఎమ్.ఎస్.సి ఫిజిక్స్ చేస్తున్నాడు. అతనితోబాటు రూములో ఉన్న మనోహర్ అన్న విద్యార్థి కూడా బి.ఇడికి కూడా ప్రిపేర్ అవుతున్నాడు. వారిని ఇద్దరినీ తీసుకుపోయి మరి నక్సలైట్లని చెప్పి ఎన్‌కౌంటర్ చేస్తే ఎంతవరకు న్యాయం? ఈ విధంగా దళితులందరూ పోలీసుల దృష్టిలో నక్సలైట్లయితే మరి బహుజన ఓట్లతో అధికారం పొందిన ప్రభుత్వం ఆ అధికారంతో బహు జనుల ప్రాణాలు తీస్తారా? మీకు అధికారం ఇచ్చినందుకు ప్రజలకు మీరు ఇచ్చే ప్రతిఫలం ఇదేనా? ఇది అన్యాయం కాదా? అందుకని ఈ హత్య కేసుకు సంబంధించిన కేసుల విషయంలో దళితులు కానీ, దళిత విద్యార్థుల మీద పెట్టిన కేసుల విషయంలో సిటింగ్ జడ్జ్‌తో దర్యాప్తు చేయాలని చెప్పి తమరి ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డి:- గౌరవ సభ్యులు వివరించిన విషయాన్ని మేము పరిశీలనలోకి తీసుకుని వారు పోలీసుల దగ్గర ఉన్నారా, లేదా, ఏమయ్యింది అన్న విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తాము.

శ్రీ షేక్ సుభాని (గుంటూరు 1):- అధ్యక్షా, ఈ హౌసింగ్ లోన్ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు పేద ప్రజల కోసం 40 లక్షల ఇళ్ల స్కీమ్ పెట్టారు. అలాగే కొంతమంది రక్త సంబంధం ఉన్న పేదవారి పిల్లలు తీసుకుంటే అధికారులు వారికి లోన్ ఇవ్వకుండా పొసెషన్ సర్టిఫికెట్ కావాలని చెప్పి లోన్స్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. అందుచేత ముఖ్యమంత్ర గారు జోక్యం చేసుకుని అధికారులకు ఆదేశాలు ఇచ్చి అర్హులైన వారికి ఈ రక్త సంబంధం ఉన్న వారికి లోన్స్ ఖాయం చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను. గత 25 సంవత్సరాల క్రితం ఇందిరమ్మ రాజ్యంలో బి ఫారాలు ఇవ్వడం, స్థలాలు ఇవ్వడం జరిగింది. దానిలో పూరి గుడిసెలు వేసుకున్న వారు వర్షంలో తడుస్తున్నారు. రేకులు వేసుకున్న వారు సమ్మర్‌లో కాలుతున్నారు. అదే విధంగా పూర్తి స్వతంత్రం ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయడానికి అధికారాలు ఇవ్వాలని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. అలాగే గతంలో బి ఫారాలు లేని కొన్ని మిగిలిపోయిన పేద వారు ఉన్నారు. అర్హులైన పేద వారికి ఆ బి ఫారాలు ఇప్పించాలని నేను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. జానా రెడ్డి:- అధ్యక్షా, ఈ విషయం కొంత భాగం రెవిన్యూకు సంబంధించి ఉంది. కొంత భాగం హౌసింగ్‌కు సంబంధించి ఉంది. విషయాన్ని పరిశీలనలోకి తీసుకుని పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ ఎ. బుల్లిఅబ్బాయి రెడ్డి (సంపర):- అధ్యక్షా, నా సంపర కాన్‌స్టిట్యుయన్సీలో కొత్తపల్లి మండలంలో ఎస్‌ఇజడ్‌కి 10 వేల ఎకరం, కాకినాడ రూరల్ మండలంలో మెపస్రీ కి 1200 ఎకరాలు, ఎ.పి.ఐ.సి వారు 250 ఎకరం తీసుకున్నారు. ఎ.పి.ఐ.సి బోర్డు వారు తీసుకున్న సైట్ 250 ఎకరాలు 178 మంది సన్నకారు రైతులకు సంబంధించినది. వారు చిన్న పడవలు వేసుకుని ఆ పొలంలోకి వెళుతున్నారు. అయితే ఆ హౌస్ సైట్స్ తీసుకుని బిల్డింగులు కట్టి వేలం వేసి అమ్ముతారట.
మ.12.00

దానిలోకి వెళ్లాలంటే ఈరోజు రు. 2 కోట్లతో బ్రిడ్జ్ కట్టాలి. మంత్రిగారు యిన్‌స్పెక్షన్ చేసి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, ఇది సగంభారీ పరిశ్రమల శాఖకు సంబంధించింది.

మిస్టర్ స్పీకర్: మీకు అన్నీ సగం సగం వస్తున్నాయి.

శ్రీ కె. జానారెడ్డి: కొంత భాగం హౌసింగ్ బోర్డ్‌కి సంబంధించింది. సన్న, చిన్నకారు రైతుల విషయంలో పరిశీలిస్తున్నాము. నిన్నటి రోజు ముఖ్యమంత్రిగారు నాకు తెలియజేశారు. వారికి న్యాయం చేయడానికి పరిష్కారం చేస్తాము.

## స్పెషల్ మెన్షన్

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, A.P. Private Medical and Establishment Registration and Regulation Bill, 2005 కి సవరణ కోసం స్పెషల్ మెన్షన్ తమ ద్వారా ప్రతిపాదిస్తున్నాను.

రాష్ట్రంలో చిన్న, మధ్యతరగతి వైద్యులలో వున్న అనుమానాలను, అభద్రతా భావాలను తొలగించడానికి వీలు కలుగుతుందనే భావంతో ఈ క్రింది అంశాలను మీముందు వుంచుతున్నాను. నగరాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను ఒకే రకమైన నిబంధనలను అమలుచేయడంవల్ల వారు అనేక రకాల యిబ్బందులను ఎదుర్కుంటున్నారు. రెండు , ప్రస్తుత చట్టాన్ని ఉల్లంఘించారని జైలు శిక్ష విధించే క్లాజు మరియు కాగ్నిజబుల్ అఫెన్స్ అనే పదం ఈ క్లాజులో వున్నందున వైద్యులు మనోవేదనలకు గురి అవుతున్నారు. మూడు, వైద్యశాలలను పరిశీలించే కమిటీలో సభ్యులుగా డాక్టర్లను నియమించడం సబబుగా వుంటుంది. నాలుగు, మినిమం స్టాండర్డ్స్ మన పరిస్థితులకు అనుగుణంగా వుండాలి. అమెరికాలోని స్టాండర్డ్స్ అమలు ఇక్కడ సాధ్యం కాదు. ఐదు, సామాన్య ప్రజానీకానికి వైద్య సేవలు అందించే అత్యధిక డాక్టర్లను కార్పొరేట్ డాక్టర్లతో పోల్చరాదు. నిబంధనలను సడలించడం ద్వారా ఈ చట్టానికి సవరణ తీసుకురావాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని స్పెషల్ మెన్షన్ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: వారు అడిగింది చట్టానికి ఎమెండ్‌మెంట్స్ . He has just made a mention. మీరు నోటీసు యివ్వండి. ఆ ఎమెండ్‌మెంట్స్ They will be forwarded to the Government.

శ్రీ కె. జానా రెడ్డి: ఇది ఆరోగ్య శాఖ మంత్రిగారికి సంబంధించింది. సభ్యుల సూచనలు, సవరణల విషయం పరిష్కరించడం కోసం వారికి తెలియజేస్తాను.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

Annual Report of the Central Power Distribution Company of A.P Ltd., for 2004-05:

"A copy of the Annual Report of the Central Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2004-05 in compliance with Section 619-A of the Companies Act, 1956."

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2006, ఆంధ్రప్రదేశ్ ఆక్వా కల్చర్ విత్తనాల (నాణ్యత నియంత్రణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI MOHAMMED FAREEDUDDIN: Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Aqua Culture Seed (Quality Control) Bill, 2006."

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Aqua Culture Seed (Quality Control) Bill, 2006."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

### 2. 2006, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ (సవరణ)బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI J.C. DIWAKAR REDDY: Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2006."

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2006."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## 3. 2006, ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI K. JANA REDDY: Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Fire Service (Amendment) Bill, 2006."

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Fire Service (Amendment) Bill, 2006."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

MR. SPEAKER: Tea break for ten minutes.

(The House then adjourned at 12.05 P.M for Tea break)

**The House Re-assembled at 12-24 PM with (Sri Nadendla Manohar in the Chair)**

**CHAIRMAN** : I am to announce to the House that the following bills will be taken up in the Evening Session of 23rd March 2006.

The amendments to the said bills will be received by the Legislature Secretariat upto 5-00 PM, today.

**Bills**

1. The Andhra Pradesh Mutually Aided Co-operative Societies (Amendment) Bill, 2006. (LA Bill No.2 of 2006).

2) The Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2006 (LA Bill No.3 of 2006).

3) The Andhra Pradesh Fire Service (Amendment) Bill, 2006 (LA Bill No.10 of 2006)

4) The Andhra Pradesh Advocates' Welfare Fund (Second Amendment) Bill, 2006 (LA Bill No.4 of 2006).

5) The Andhra Pradesh Private Aided Collegiate and Technical Education Employees (Regulation of Pay) Bill, 2006. (LA Bill No.5 of 2006).

**CHAIRMAN** : Now, Statement by the Minister for Revenue.
మ. 12.30

## వివరణ

## 2006, మార్చిలో సంభవించిన భారీ వర్షాలు వడగళ్ల వాన వలన కలిగిన హాని/నష్టాలకు సంబంధించి

(అనుబంధము -1)

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మినిస్టరు గారిచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం ఏ ఏ జిల్లాలలో ఎంత నష్టం జరిగిందో, రెయిన్ ఫాల్ వివరాలు చూపించారు. మినిస్టరు గారిని కేటగారికల్‌గా అడిగేది, పశువుల నష్టం 5,176 అంటున్నారు. దీనిలో గొర్రెల సంఖ్య ఎంత? గొర్రెల, మేకల సంఖ్య ఉందా ? ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? మీరు ఇచ్చింది, పుచ్చుకుంది ఆ విషయం తర్వాత.

అట్లాగే ఇళ్లు దెబ్బ తిన్నవి 29 లక్షలు పైచిలుకు అంటున్నారు. రిహేబిలిటేషను విషయం ఆలోచిస్తే ఉదాహరణకు నా నియోజకవర్గంలో కూలిపోయిన ఇళ్లు వందలలో ఉన్నాయి. ఇప్పటి వరకూ ఒక్కటీ మంజూరు చేయలేదు. అన్నీ ఉన్నాయి గాని అడిగిందే లేదు అంటే ఎట్లా? 29 లక్షలు కూలిపోయాయి అంటున్నారు, ఒక్కటి కూడా ఇవ్వలేదు. ఎస్‌సిలా, బిసిలా అంటున్నారు ఇంకా మీరు. దీని మీద వివరణ కావాలి.

పంటకు సంబంధించి, క్రాప్ డ్యామేజికి సంబంధించి మొన్న వరంగల్ అబ్బాయి చెబుతున్నాడు, ఇంగ్లీషులో వచ్చిందట దేనికెంత అనేది. ఐదారు సార్లు తిరిగితే రూ.35 మాత్రం వచ్చిందట. నిండా రూ.35. మీరు ఇస్తున్న క్రాప్ డ్యామేజి ఎకరం పొలానికి రూ.500, 600 వస్తాయి. అన్నీ కలుపుకుని రూ.800 అవుతాయి. మనం ఏ పద్ధతి అయితే అవలంభిస్తున్నామో కనీసం 10 శాతం ...

ఒక వైపు ఇన్సూరెన్సు పగటి దగా. ఇన్సూరెన్సు కట్టించుకుంటున్నారు. బ్యాంకుల్లో క్రాప్ లోనుల్లో మనం వద్దన్నా కట్ చేస్తున్నారు. సింగిల్ నయాపైసా రావడం లేదు. కేంద్ర ప్రభుత్వం చూడాలి. రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలి. ప్రభుత్వం ఇచ్చే ఒక 5 శాతం 10 శాతం ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్ ఇస్తారు, వేరేది కాదు. పంట నష్టపోయి మొత్తానికి మొత్తం కునారిల్లుతున్న రైతుని ఆదుకోడానికి ఎప్పుడో బ్రిటిష్ వారి నుంచి సాంప్రదాయంగా వస్తోంది. ఆ రోజులలో అయితే అది సరిపోయింది. మనం కూడా ఆ సంప్రదాయాన్ని ... వ్యవసాయం పై పెట్టుబడులు బాగా పెరిగిపోయాయి. రైతులు మీరిచ్చే ఐదారు వందల రూపాయల కోసం ఆశ పడరు. ఒక వైపు తాము ఇస్తున్న పంట సబ్సిడీ , ముఖ్యమంత్రి గారైతే వచ్చిన తర్వాత విద్యుత్ బకాయిలు రద్దు చేసి, ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పారు, ఇస్తున్నారు బాగానే ఉంది, ఇది ఉచితం కాదు సార్. రైతు పండించిన పంట అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే వ్యవసాయం దండగ అనే రోజులు ఉన్నాయి. మీరు వ్యవసాయం మీద ఆధారపడమని అంటున్నారు. మీరిచ్చేది చాలా తక్కువ. క్రాప్ డ్యామేజి చాలా నామ మాత్రంగానే ఉంటుంది. దీనిని పున:పరిశీలించండి. నిపుణుల కమిటీని వేయండి. ఏ జిల్లాలో ఎంత పోయింది? ఎన్ని కోట్లు నష్టం వచ్చింది? కాంపెన్సేషన్ చేసింది ఎంత?

అధ్యక్షా, ఇంకొకటి. సన్నకారు రైతులు నష్టపోయారంటున్నారు. వ్యవసాయ మంత్రి గారిక్కడ లేరు. 5 నయాపైసల బిళ్ల, విత్తనాలు ఏమీ ఫ్రీగా ఇవ్వలేదు. కన్నీళ్ల తుడుపా? మా వద్ద చెబుతారు, ఏడ్చేదాని భర్త వస్తే, నా భర్త కూడా వస్తాడని. ఎలాగంటే, ఇద్దరు మగవాళ్లు కట్టెల కోసం అడవికి పోయి తిరిగి రాలేదు. ఒకాయన భార్య ఏడుస్తూ కూర్చుంది. ఏడవకుండా కూర్చున్న మరొకామెను అడిగితే, ఎందుకు ఏడవటం, ఏడ్చేదాని భర్త వస్తే నా భర్త కూడా వస్తాడని అందట. అట్లా ఉంది మీ రిచ్చింది. కన్నీటి తుడుపు కంటే అధ్వాన్నంగా ఉంది. ఒకసారి శాస్త్రీయంగా ఆలోచించండి. నిన్న, మొన్న జీరో అవర్లో చెప్పారు పంటల

గురించి. నిమ్మకాయలు, బత్తాయి పిందెలు రాలిపోయాయి. వాటికి సంబంధించి వివరాలు ఇవ్వడానికి కంప్యూటర్సు ఉన్నాయి. మీ జిల్లా కలెక్టర్సును అడగండి ప్రాంతాల వారీగా. వరి పంట మొత్తం నాశనం అయిపోయింది. దొంగలు పడ్డ ఆరు నెలలకు అన్నట్లు, 6 నెలల కిందట పోయిన దానికి నష్ట పరిహారం ఇప్పుడిస్తున్నారు. అది ఎప్పుడు వస్తుంది? మీరిచ్చిన స్టేట్‌మెంటు, ఇమీడియెట్‌గా స్పీడీ రెమిడీ లాగా ఉండాలి. అప్పుడు రెయిన్‌ఫాల్‌కు సంబంధించి ఇచ్చి, ఇప్పుడు వడగండ్ల వానకు సంబంధించిన రిపోర్టు తెప్పిస్తామంటే భావ్యం కాదు. మీది రైతు ప్రభుత్వం అంటున్నారు, ఖచ్చితంగా ఆలోచించాలి ఈ విషయంలో. రైతుకు కొద్దో గొప్పో కాంపెన్సేషను అందేలా ఉండాలి. రైతుకు సంబంధించి ఎక్స్‌పర్టు ఆఫీసర్సును పిలవండి. జిల్లాల వారీగా అంచనాలు వేయండి. ఏ విధంగా పోయాయో చూడండి. అది వదిలివేసి, రెవెన్యూ మినిస్టరు గారు పైసా ఖర్చు చేసే కార్యక్రమం కాకుండా వేరే ఏదో చేయడం సరైనది కాదు, దయచేసి ప్రభుత్వం ఆలోచించాలి.

శ్రీమతి ఎం. పద్మాదేవేందర్ రెడ్డి (రామాయంపేట) : అధ్యక్షా, మినిస్టరు గారి స్టేట్‌మెంటులో 3,5,9,10 తేదీలలో రాష్ట్రం అంతటా కురిసిన భారీ వర్షాలు అని చెప్పారు. దాని తర్వాత మెదక్‌లో వడగండ్ల వాన కురిసింది. అన్ని జిల్లాలలో దాని తర్వాత వర్షాలు కురిశాయి. అవి ఇందులో యాడ్ కాలేదని అనిపిస్తోంది. మొన్న నా నియోజకవర్గంలో కురిసిన వడగండ్ల వాన ప్రభావం ఆ ఇన్ఫర్మేషను ఇంత వరకూ రాలేదు. కాని స్టేట్‌మెంటులో మెదక్ 17 అని ఇవ్వడం జరిగింది. పూర్తి వివరాలు ఇందులో లేవనిపిస్తోంది. అదే కాకుండా వడగండ్ల వానలు తెలంగాణాలో ఎక్కువ. అట్లాంటప్పుడు మార్చి, ఏప్రిల్ నెలల్లో వడగండ్ల వానలు పడితే ప్రతిసారీ మేము అసెంబ్లీలో లేవనెత్తడమో, లేక మంత్రి గారి దగ్గర మొర పెట్టుకోవడమో చేస్తున్నాం. అలా కాకుండా తెలంగాణాలో వడగండ్ల వానలు తప్పకుండా కురుస్తాయి కాబట్టి, నష్టపరిహారం ప్రతిసారీ ఒక ప్యాకేజీలాగా ప్రకటిస్తే బాగుంటుంది. ఎందుకంటే ప్రకటించిన ప్యాకేజీ చాలా తక్కువ. లెక్క పెడితే ఎకరానికి రూ.500 కంటె ఎక్కువ రావడం లేదు. పోయిన జులై, సెప్టెంబరులో కురిసిన వర్షాలకు నష్టపరిహారం రాలేదు. అంటే ఇప్పుడు కురిసిన వర్షాలకు వచ్చే సంవత్సరం ఇస్తారా? రైతు ప్రభుత్వం అంటున్నారు, రైతులను ఎక్కడ ఆదుకుంటున్నారు? ఆంధ్ర ప్రాంతంలో సునామీ వస్తే ఇమీడియెట్‌గా వెళ్లి అక్కడ తక్షణ చర్యలు తీసుకుంటున్నారు. అలా తెలంగాణాలో ఎందుకు చేయరు? వడగండ్ల వానలు ప్రతిసారీ కురుస్తాయి. మొన్న మినిస్టరు గారు చెప్పడం జరిగింది. మా నియోజకవర్గంలో పెద్ద పెద్ద రాళ్ల లాంటి వడగళ్లు పడి, కొందరికి దెబ్బలు తగిలేయి. వారిని ఏ విధంగా ఆదుకుంటారు? ఇంతవరకూ ఏ విధమైన చర్యలూ తీసుకోలేదు. స్టేట్‌మెంటులో మాత్రం అన్ని చర్యలూ తీసుకున్నామన్నారు. ఏమనాలి? రైతులకు గతంలో వర్షాలు లేకపోవడం వల్ల పంటలు వేసుకోలేకపోయారు. ఇంట్లో కూర్చుని బాధలు పడ్డారు. పస్తులున్నారు. పుస్తెలు తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పంటలు వేసుకుంటే, కన్న బిడ్డ లాంటి పంట చేతికి వచ్చే టైములో నష్టపోయారు.

ఛైర్మన్ : త్వరగా పూర్తి చేయండి.

శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి : టి ఆర్ ఎస్ అంటే ఏమిటి సార్? తెలంగాణా ఆవేదన. వడగండ్ల వాన. ఇది పద్మాదేవేందర్ రెడ్డి స్వంత విషయం కాదు. మాట్లాడనివ్వండి. వడగండ్ల వాన పడి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నష్టపోయారు. నష్టపోయిన వారికి ప్రతిఫలం ఇవ్వలేకపోతున్నారు. దీనికి ఏ చర్యలూ చేపట్టాలో ఆలోచించాలి. అంతే గాని, పూర్తి చేయండి అంటే? ఎన్నో అనవసర విషయాలు హౌసులో మాట్లాడుకుంటున్నాము. అత్యవసర విషయం మాట్లాడాలంటే, రైతులకు సంబంధించి అంటే టైము ఇవ్వం అంటారా?

అధ్యక్షా, ఇంకొకటి, ఆరుతడి పంటలు వేసుకోమని అంటున్నారు. తెలంగాణాలో కరెంటు సరిగా ఇవ్వలేకపోతున్నారు. రాత్రులు ఇస్తున్నారు. రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సరిగ్గా నీళ్లు కూడా పారించలేకపోతున్నాము. మొన్న పడిన వర్షాల ప్రభావం వల్ల పొద్దు తిరుగుడు పంట పూర్తిగా నష్టపోయింది. టమాటా నష్టపోయింది. వారికి ఎంత లోపల చెల్లిస్తాము? సభలో

మాట్లాడటం, స్టేట్మెంటు ఇవ్వడం వల్ల కాదు. ఇంతవరకూ జిల్లాల వారీగా ఇన్ఫర్మేషను తెప్పించలేకపోయాము. వాస్తవం కాదా? మినిస్టరు గారు అడిగితే మెదక్ జిల్లాకు సంబంధించిన ఇన్ఫర్మేషను మా ఎమ్మార్వో లెక్కల్లోకి తీసుకోవడం లేదు. (కం) ము .12 . 40

50 శాతం కంటే ఎక్కువ నష్టం జరిగిన ప్రాంతాలలో నష్టపరిహారం వచ్చే అవకాశం ఉంది . దానికంటే తక్కువ ఉన్న దానిని కూడా పరిగణన లోకి తీసుకుని ఇవ్వమని అడిగితే అధికారులు సక్రమంగా స్పందించడంలేదు . గృహాలకు సంబంధించి వడగళ్ల వర్షం వలన పార్షియల్గా ఇండ్లు కూలిపోయిన వారికి సత్వరమే ఎటువంటి సహాయం అందించలేకపోయారు . పూర్తిగా ఇల్లు కూలిపోవాలి . అయితే ఎంతో కొంత ఇప్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది తప్ప పార్షియల్గా ఇంతవరకు సాయం చేయాలనే పరిస్థితి లేదు . చివరకు కమర్షియల్ బ్యాంకులు వన్టైం సెటిల్మెంట్ ఇస్తున్నాయి . వడగళ్ల వానవలన నష్టపోయిన తెలంగాణా రైతులు బాధపడుతున్నారు . వారి పంటలకు కోపరేటివ్ బ్యాంకుల ద్వారా రు . 5 వేలు తీసుకుంటే రు.. 20 వేలు అయింది . వాళ్లకు వారికి వన్ టైం సెటిల్మెంట్ ఇస్తే రైతులను ఆదుకున్నట్లుగా అవుతుందని కోపరేటివ్ మినిస్టరుగారు అటువంటి చర్యలు చేపడుతూ, తెలంగాణా రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాను . నష్ట పరిహారం ఇప్పించడంతో పాటు, దానిని తప్పకుండా పెంచాలని గతంలో ప్రతిపక్షంలో ఉన్నపుడు మన గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం మీద వత్తిడి తేవడం జరిగింది . వారే ప్రభుత్వంలో ఉన్నారు కాబట్టి వారు వెంటనే ఈ చర్యలు చేపట్టవచ్చు . నష్ట పరిహారం తప్పకుండా పెంచి తెలంగాణా రైతులను ఈ వడగళ్ల వర్షం ద్వారా బాధపడ్డ రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను .

శ్రీ వి . సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్)ః అధ్యక్షా, మార్చి 2 నుండి 7 వరకు మా మెదక్ జిల్లాలో భారీ వడగళ్ల వాన పడింది . నా నియోజకవర్గంలో 2 వ తేదీన 6 గ్రామాలలో బ్రాహ్మణపల్లి, బ్రాహ్మణపల్లి తాండాలు, సుజాల్పూర్, తిరుమలాపూర్ తాండాలు, లింగోజి గూడా తాండాలు, పిల్లుట్ల, కొత్తపేట, మగ్దుంపూర్ గ్రామాలలో దాదాపు అరకిలో నుండి 4 కిలోల బరువు వరకు వడగళ్ల వాన పడింది . 12 వందల ఎకరాలలో నష్టం జరిగింది . ఆ గ్రామాలలో కనీసం పంట చేతికి వచ్చే పరిస్థితి లేదు . మొత్తం వడగళ్ల వర్షం పడడం వలన పంట చేతికి వచ్చిన తరువాత కోసిన విధంగా భూములు తయారయినాయి . ఈ నాలుగయిదు గ్రామాలలో వరి, చెరకు, మొక్కజొన్న, కూరగాయలు మొదలైన పంపటలకు పూర్తిగా నష్టం వచ్చింది . రైతు జీవనం ప్రశ్నార్థకంగా మారింది . పంట చేతికి వచ్చే సమయంలో అనుకోని విధంగా ఈ నష్టం జరిగింది . ఇండ్ల దగ్గర పరిస్థితి దారుణంగా ఉంది . పెంకు ఇండ్లు లేచిపోయి మరొక వర్షం పడితే ఇండ్లు మొత్తం కూలిపోయే పరిస్థితి ఉంది . ఈపంట నష్టం దాదాపు 1 హెక్టారుకు రు . 11 వందల నుండి రు . 12 వందల వరకు ఇవ్వడం జరిగింది . ఇది సరిపోదు, పెంచాల్సిన అవసరం ఉంది . అలాగే గ్రామాన్ని యూనిట్గా తీసుకుని ఇన్స్యూరెన్స్ వారికి అందించే విధంగా ప్రయత్నం చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను . పూర్తిగా డ్యామేజ్ జరిగిన ఇండ్లకు ఐ ఎ వై ద్వారా శాంక్షన్ చేయడం జరిగింది కానీ పెంకుటిండ్లకు ఐ ఎ వై ద్వారా ఇవ్వలేదు . వీరు నివశించడానికి ఆ ఇండ్లు యోగ్యంగా లేవు కాబట్టి ఇటువంటి వాటికి కూడా ఐఎవై క్రింద ఇండ్లు శాంక్షన్ చేయాలని పూర్తి డ్యామేజ్ ఇచ్చి నష్ట పరిహారం చెల్లించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను . పశువులకు కూడా బాగా దెబలు తిగిలాయి . వీటికి వైద్యానికి సంబంధించి సరైన మెడిసిన్స్ లేకపోవడం వలన వెటర్నరీ డాక్టర్లు సరైన వైద్యం అందించలేకపోతున్నారు . మందులకు సెపరేట్గా ఫండ్స్ ఇచ్చి పశువులకు వైద్యం చేసే విధంగా , పశువులు చనిపోయిన వారికి సబ్సిడీపైన పశువులు ఇప్పించే విధంగా ప్రయత్నం చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను . ఈ సహాయం త్వరగా అందించితే రైతులకు ఉపయోగంగా ఉంటుంది కాబట్టి త్వరగా రిలీఫ్ అందించేవిధంగా మంత్రిగారు ప్రయత్నం చేయలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ పి . వెంకట రెడ్డి (మునుగోడు)ః అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రప్రభుత్వం తరఫున గౌరవ రెవిన్యూ శాఖ మంత్రిగారు ఒక నోట్ పెట్టారు . వాస్తవంగా జరిగిన నష్టాన్ని ప్రభుత్వం సకాలంలో గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు . కానీ సహాయక చర్యలు సకాలంలో అందక ఇబ్బందులకు గురౌతున్న సంఘటనలు మనం చూస్తున్నాము . మార్చిలో జరిగిన వర్షాన్ని ప్రస్తావన చేయడం జరిగింది . అంతక్రితం వర్షాకాలం సెప్టెంబరు, అక్టోబరు మాసాలలో ఇదే పద్ధతిలో జరిగింది . గతంలో అనావృష్టి వలన ఇబ్బంది పడ్డాము . ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అతివృష్టి కలగడం వలన కొంత వత్తిడి తగ్గినా తాత్కాలికంగా రైతులు ఇబ్బందులకు గురౌతున్నారు . రాంగ్‌టైంలో వచ్చిన ఈ అకాల వర్షాల వలన రైతులకు వచ్చిన ఇబ్బందిని ప్రభుత్వం గుర్తించి తక్షణమే ఆదుకోవలసిన బాధ్యత ఉంది . ఉదాహరణకు గత వర్షాకాలంలో జరిగిన నష్టపరిహారం రైతాంగానికి సక్రమంగా ఇంకా రాలేదు . నామినల్ నష్ట పరిహారం గా ఎకరానికి రు 2 వేలు ఇస్తే కనీసం రైతు తట్టుకోగలుగుతారు . సెప్టెంబరు, అక్టోబరు వర్షాలు గానీ, మొన్న వచ్చిన వడగళ్ల వర్షానికి రైతాంగానికి ఎకరానికి రు . 2 వేలు ప్రస్తుతం నష్టపోయిన వారికి ఇవ్వాలి . బ్యాంకు రుణాలు పెంచాలి . ప్రధాన కారణం పంట బీమా పథకం సక్రమంగా లేకపోవడం వలన రైతులను ఆదుకోవడంలో వైఫల్యం చెందుతున్నాము . గ్రామాన్ని, సర్వే నెంబరును యూనిట్‌గా తీసుకుని పంటల బీమా పథకం చేస్తే ప్రభుత్వం మీద కొంత వత్తిడి తగ్గుతుంది . జరిగిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకుని పంటల బీమా పథకం రైతులకు వర్తించే విధంగా ఆలోచించితే వారికి ఇబ్బంది లేకుండా ఉంటుంది . ఈ వర్షాలలో నష్టపోయిన రోడ్స్ మరమ్మతు లకు సరిపడ నిధులు మంజూరుచేయాలి . బ్రిడ్జిలు కూలిపోయాయి . పోయిన వర్షాలలో నల్గొండ – దేవరకొండ నియోజవర్గంలోని నేషనల్ హైవే లోని కనగల్ బ్రిడ్జి తెగిపోయింది . నల్గొండ మునుగోడు బ్రిడ్జి కూడా తెగిపోయింది . యుద్ధ ప్రాతిపదిక మీద సర్వే చేయించి ఇటువంటి బ్రిడ్జిలకు వెంటనే పనులు ప్రారంభంచకపోతే వర్షాకాలం వచ్చే లోపల వీటి నిర్మాణం పూర్తి కాదు . దీనిని చేపట్టాల్సిన అవసరం ఉంది . ఇంతకుముందు ఏమి జరిగినా, జరగకపోయినా ఇండ్లు ఇస్తారు అనే అభిప్రాయం ఉండేది . ఈ సంవత్సరంలో అది కూడా అమలు కాలేదు . వేలాది ఇండ్లు కూలిపోయాయి . నల్గొండ జిల్లాలో 8 వేల ఇండ్లు నా మునుగోడు నియోజకవర్గంలో 25 వందల ఇండ్లు పూర్తిగా కూలి, 25వందల ఇండ్లు పాక్షికంగా పోవడం జరిగింది . అధికారులలో ఇంతవరకు చలనం లేదు . రాష్ట్రవ్యాప్తంగా కూలిపోయిన ఇండ్లను ఐ ఎ వై ద్వారా కూలిపోయిన ఇండ్లను కట్టించాలని విజ్ఞప్తి చేస్తున్నాను . మంచినీటి పథకాలు కూడా చేపట్టాలి . గొర్రెలు, మేకలు, బర్రెలు, పశువులు లను చనిపోయిన వాటిని పరిగణనలోకి తీసుకోవడంలేదు . దీనిని పోయిన శాసనసభ సమావేశాలలో కూడా ప్రస్తావించాను . ఇప్పుడు కూడా ప్రస్తావించుతున్నాను . దీనిని కూడా పరిగణన లోకి తీసుకుని పశువులు నష్టపోరిన వారికి నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరు తున్నాను .

మ.**12.50**

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Mr. Chairman Sir, in the statement given by the Hon'ble Minister, a mention was made about the total losses. Sir, through you, I would like to ask you, one question. With regard to the immediate relief measures, the Minister had stated that the relief assistance will form cash, 20 Kgs, rice, kerosene, utensils have been provided to each affected family. Sir, I would like to know the district-wise break up in this regard. How much cash was given, how many litres of kerosene has been given and the total number of beneficiaries in this regard, have to be kindly made available to this House.

Sir, again, in the next paragraph, the Hon'ble Minister has been stated that the district administration has been asked to undertake detailed enumeration of crop damage together with the details of small and marginal farmers , house damages and damages to public property and furnish the final report to the Government for further action. I would like to know as to when this final report would be given to the Government. Is there any

time frame given for submitting this final report? I would also like to know the compensation amount that has been paid till today. When the rains came in the month of March the farmers have lost their first crop and now the second crop has come. In order to compensate the farmers, is the Government contemplating to give farmers free seed, free electricity or provide them with some other benefit? Sir, rains and floods that occurred in the month of July and September, 2005 have also caused lot of damage. At that time also there were lot of complaints and people expressed their anguish, as compensation was not paid to them. If the Hon'ble Minister has the details as to how much compensation was given in 2005 floods, he may kindly give those details while giving his reply.

Sir, in the recent rains even Hyderabad City was also affected and the Hon'ble Minister gave the details of rainfall in the statement. But unfortunately the Hyderabad City was neglected as usual. The people, who have lost their properties and the localities that were submerged in the rain and floodwater were not paid any compensation. For example; in my constituency Relief Camps were opened but the people, who had spent the Shaadikhana money and food money etc., have not yet been paid by the Government. In the recent rains, Hyderabad City was also effected just like other areas of the state but no compensation was given. I would like to know from the Hon'ble Minister about the relief measures that were extended to the effected people of Hyderabad City in the recent rains.

శ్రీ ఎ. ప్రభాకర రెడ్డిః మొన్న వర్షాలు అనుకోకుండా కురవడం జరిగింది. కానీ నెల్లూరు జిల్లాలో జనవరి నుండి మార్చ్ వరకు 23 మి.మీ. యావరేజ్ వర్షపాతంఅని వ్రాశారు. మూడు రోజుల్లో 27 మి.మీ. వర్షం పడడం వరి పంట విపరీతంగా నష్టపోవడం జరిగింది. మంత్రిగారి స్టేట్‌మెంట్‌లో రెండు వేల హెక్టార్లని ఇచ్చారు. మా జిల్లాలో 12 నుండి 15,000 ఎకరాల వరకూ నష్టం జరిగిందని లోకల్‌గా అంచనాలు వేయడం జరిగింది. చెఱకు పంట కూడా నష్టపోయింది. అరటి చెట్లు పడ్డాయి. వాటి వివరాలు సేకరించలేదు. తిరిగి సేకరించి వారందరికి కూడా నష్ట పరిహారం ఇవ్వాలని కోరుతున్నాను. గత నవంబర్‌లో కురిసిన వర్షాలకు అన్ని పంటలకు నష్టపరిహారం ఇచ్చారు. చేపల గుంటలు తెగిపోయాయి. నష్టం జరిగింది. ఇంతవరకూ ఎటువంటి నష్టపరిహారం చెల్లించలేదు. దానిని పరిశీలించాలని కోరుతున్నాను. పంటల కోతల సీజన్ ఇప్పుడు. చాలా వరకు కోతలయిన తరువాత తడిసిపోయి వడ్లు నల్లగా మారాయి. వాటన్నింటిని ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయడానికి ఏర్పాటు చేయాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె. రత్నాకరరావు (బుగ్గారం ): మొన్ననే అనుకోకుండా, మా కరీంనగర్ జిల్లాలో వడగండ్ల వాన వల్ల చాలా నష్టం సంభవించింది. చిన్న, సన్నకారు రైతులు 10,638 మంది రైతులకు సంబంధించి 1,78,179 ఎకరాల పంట నష్టం జరిగింది. మనుషులు చనిపోయారు. పశువులకు నష్టం వాటిల్లింది. తరువాత అంచనాలు ప్రభుత్వం తెప్పించింది. కొంత వ్యత్యాసం ఉన్నప్పటికీ మా వద్ద మిరప కల్లంలో ఆరబోస్తారు. పోసిన దాని మీద వడగండ్ల వాన కురియడం వల్ల అదంతా ముక్కలు ముక్కలుగా అయింది. ఆ కుప్పలకు నష్టపరిహారం ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రిగారు మా కరీంనగర్ జిల్లాకు వచ్చినప్పుడు రిప్రజెంటేషన్ ఇచ్చాము. వారికి అటువంటి నష్టపరిహారం ఇవ్వాలి. మామిడి తోటలకు సంబంధించి విపరీతంగా నష్టం జరిగింది. అవన్నీ కూడా కాయలతో ఉన్నాయి. వాటికి తీవ్ర నష్టం వాటిల్లింది. మొక్క జొన్న పంట తీవ్రంగా నష్టపోయింది. హెక్టార్‌కి రు.1200 ఇచ్చే కార్యక్రమం చాలా రోజుల నుండి ఉన్న కార్యక్రమమే. హెక్టార్‌కి రు.1200 ఇచ్చే కార్యక్రమాన్ని పంటలవైజ్ చూస్తే, మిరప తోటలు, మామిడి తోటలకు ఎక్కువ నష్టం జరుగుతోంది కాబట్టి ఈ నష్టానికి హెక్టార్‌కి కాకుండా ఎకరానికి రు.2,000 చొప్పున ఇస్తే కనీసం వారికి ఊరట కలుగుతుందనే మాట చెబుతున్నాను. ఈ వడగండ్ల వాన పడిన వారి పరిస్థితి ఏమిటి? మా తెలంగాణాలో ప్రత్యేకత ఏమిటో, ఫిబ్రవరి, మార్చ్ నెలల్లోనే ఈ వడగండ్ల వాన కురుస్తుంది. నష్టం జరుగుతుంది. ఇళ్లు కాలిపోయాయి. గుడిసెలు కొట్టుకుపోయాయి. వారికి ఐ.ఏ.వై.లో ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. మనుషులు

చనిపోయారు. వారికి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి. ఏమి ఇస్తున్నారో చెప్పవలసిన అవసరం ఉంది. మంత్రిగారు చెప్పలేదు. చనిపోయిన మనుషులకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి. చనిపోయిన పశువులకు కొద్దో, గొప్పో బ్యాంక్ నుండి రుణాలు ఇప్పించాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యం.మహీధర్ రెడ్డి (కందుకూరు)ః మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఫిగర్స్ నూటికి నూరు శాతం కరెక్ట్ కాకపోయినా కొన్ని ఫిగర్స్‌పెట్టారు. గతంలో అక్టోబర్‌లో కురిసిన వర్షాల్లో షుగర్‌కేన్ లాస్ గురించి చూపించారు. కానీ ఆ రైతులకు మీకు జీ.ఓలో ఇంక్లూడ్ కాలేదు, కాబట్టి షుగర్ కేన్ లాసెస్ కాంపెన్‌సేట్ చేయవలెనని ఇంతవరకూ మా ప్రాంతంలో వారికి ఇవ్వలేదు. రైతులకు సంబంధించి స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కి కొద్ది కొద్ది ఎక్స్‌టెంట్ లాస్ డ్యామేజ్ జరిగింది. మారుమూల గ్రామాల్లో వారికి క్రాస్‌చెక్స్ రు.50, రు.100 చెక్కులు ఇస్తున్నారు. బ్యాంకులో వాటిని మార్చుకోవాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దానిని మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. టొబాకోని క్రాప్ డ్యామేజ్‌లో చూపించారు. పేమెంట్ విషయంలో నాటు పొగాకు మాత్రమే ఇస్తామన్నారు. వర్జీనియా పొగాకును ఇంక్లూడ్ చేయలేదు. వర్జీనియా పొగాకువారికి ఎటువంటి నష్ట పరిహారం ఇవ్వడం లేదని చెప్పడం జరిగింది. ఈ రోజు ప్రకాశం జిల్లాలో, పక్కనున్న గుంటూరు జిల్లాలో చాలావరకు పూర్తిగా నూటికి 99 శాతం భూముల్లో వర్జీనియా పొగాకు పండిస్తున్నారు. కానీ వారు దీనిని పరిగణనలోకి తీసుకోవడం లేదు. క్రాప్ డ్యామేజ్‌లో దీనిని పరిగణనలోకి తీసుకోవడం లేదు. తీసుకోవాలి. దీనికి కూడా కాంపెన్‌సేషన్ ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను. హార్టీ కల్చర్‌కి సంబంధించి సపోట పంట అక్టోబర్‌లో కురిసిన వర్షాలకు పూతంతా రాలిపోయింది. ఇప్పుడు కురిసిన వర్షాలకు రెండవ క్రాప్ కూడా పూర్తి నష్టానికి గురైంది. సంవత్సర కాలం దాదాపు రు.25,000, రు.30,000 పెట్టుబడి పెడుతూ ఉంటే, ఒక్క రూపాయి కూడా రాలేదు. మామిడికి సంబంధించి సంవత్సరానికి ఒకటేసారి వస్తుంది. మొన్న కురిసిన వర్షాల వల్ల అంతంత మాత్రం పూత, పిందెల దశలోనే అంతా రాలి పోయింది. అక్టోబర్‌లో కూడా ఎటువంటి కాంపెన్‌సేషన్ ఇవ్వలేదు. ప్రకాశం జిల్లాలో పరిస్థితి ఏమంటే, ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. కానీ మా కందుకూరు నియోజకవర్గంలో ఒక మండలంలో సుమారు 14 గ్రామాలకు అక్టోబర్‌లో కురిసిన వర్షాల నష్టపరిహారానికి ఇంతవరకూ పేమెంట్ ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. సంబంధిత జాయింట్ డైరెక్టర్, డెప్యూటీ డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్ ఎవరూ లేరు. మా నియోజక వర్గంలో అసిస్టెంట్ డైరెక్టర్ లేరు. అప్పుడు, ఇప్పుడు రైతులు సతమతమవుతున్నారు. ఇప్పుడు వరదల, భారీ వర్షాల కారణంగా జరిగిన నష్టపరిహారానికి ఎప్పటిలోపు చెల్లిస్తారు. ఎన్యుమరేషన్ ఎంత త్వరితగతిన చేస్తారో అంత త్వరగా చేయమనండి అది ఇప్పుడు సందేహాస్పదంగా తయారు అయింది. వరికి సంబంధించి అక్టోబర్‌లో జరిగిన నష్టపరిహారం చెల్లించలేదు. వరి ఇప్పుడు వేసినవి కూడా ఈనాడు కురిసిన వర్షాలవల్ల పూర్తిగా తడిసి ధాన్యమంతా రంగు మారింది. కాబట్టి వాటిని కొనుగోలు చేయడానికి రైతులకు అందుబాటులో మన కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆ విధంగా ఇందులో మార్పులు చేయాలని కోరుతున్నాను.

మ.1.00

శ్రీ ఎమ్. శశిధర్‌రెడ్డి (సనత్‌నగర్) :– అధ్యక్షా, మొన్న 14వ తేదీన కురిసిన వడగళ్ల వానకు సంబంధించి జరిగిన నష్టాన్ని తెలియజేస్తూ మంత్రి గారి వివరణ సభలో పెట్టడం జరిగింది. తుది నివేదిక వచ్చిన తరువాత నార్మ్స్ ప్రకారం సహాయం అందిస్తామని చెప్పడం జరిగింది. గౌరవ శాసనసభ్యులు వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ, మునుగోడులో 250 ఇళ్లకు నష్టం వాటిల్లినట్లు చెప్పారు. మంత్రి గారు ఇచ్చిన వివరణ ప్రకారం 1517 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని చెప్పారు. గత సెప్టెంబరు మాసంలో కురిసిన వర్షాల వల్ల నష్టపోయిన ఇళ్లకు సంబంధించిన వివరాలు మంత్రి గారు ఈ స్టేట్‌మెంట్‌లో ఇవ్వలేదు. ఈ ఇళ్ల విషయంలో జిల్లా యంత్రాంగం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఈ ఇళ్లకు సంబంధించిన వివరాలను మంత్రి గారు ఇచ్చినట్లైతే బాగుండేది. పాక్షికంగా, పూర్తిగా నష్టపోయిన ఇళ్లు ఎన్ని ? వీటిని అసెస్ చేసి ఒక స్టాండర్డ్ ప్రొసీజర్ ప్రకారం నార్మ్స్ ఎస్టాబ్లిష్ చేసి చేస్తే బాగుంటుంది. సహాయాన్ని అందించేప్పుడు, ఎంత తొందరగా అందిస్తే, బాధితులకు అంత ఊరట

కలుగుతుంది. ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. గత సంవత్సరం సెప్టెంబరులో సంభవించిన వర్షాల వల్ల, నందిగామ నియోజకవర్గంలో వందలాది ఎకరాల్లో ఇసుక మూడు, నాలుగు అడుగులు పేరుకుపోవడం జరిగింది. కృష్ణా జిల్లా కలెక్టర్‌గార్ని వివరాలు అడిగి నాలుగు మాసాలు కావస్తున్నా ఇంత వరకు పంపలేదు. దేశంలో 'జాతీయ విపత్తుల నివారణ అథారిటీ' ని ఏర్పాటు చేసిన విషయం అందరికి తెలిసిందే. డిసెంబరు మాసంలో, పార్లమెంట్ ఆమోదించిన బిల్ ప్రకారం, రాష్ట్రంలో కూడా స్టేట్ డిజాస్టర్‌మేనేజ్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేస్తే బాగుంటుందని మీ ద్వారా ముఖ్యమంత్రి గార్ని కోరుతున్నాను. అనేక శాఖలకు సంబంధించిన కార్యక్రమాలు దీంట్లో ఉంటాయి. దీనికి ముఖ్యమంత్రి గారు ఛైర్మన్‌గా ఉంటారు. ఫుల్‌టైమ్ ఛైర్మన్‌గా పెట్టి నిర్వహిస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. ఇటీవల అన్ని రాష్ట్రాల్లో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శాఖ విధులు ఏమిటి, బాధ్యతలు ఏమిటి అన్నవి లేవు. దీనిపైన కూడా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. నష్ట పరిహారాన్ని నార్మ్స్ ప్రకారం అందచేయాలని అనుకొంటున్నారు. గతంలో ఉన్న నార్మ్స్‌ని మార్చాల్సిన అవసరం ఉంది. తప్పకుండా దీనిపై ఆలోచించాలి. తొందరగా నష్టపరిహారం అందించినట్లైతే సరైన విధంగా న్యాయం చేసిన వారమౌతామని తెలియజేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి :- అధ్యక్షా, మార్చి మొదటి వారంలో కురిసిన వడగళ్ల వాన వల్ల రైతులు గ్రామీణ ప్రాంతంలో నష్టపోవడం జరిగింది. కరీం నగర్, ప్రకాశం, నల్గొండ జిల్లాలల్లో చాలా పెద్ద ఎత్తున నష్టం జరిగింది. కొన్ని కుటుంబాలు సర్వస్వం కోల్పోయారు. ఇళ్లుకు, పంటలకు బాగా నష్టం జరిగింది. మా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడానికి నేను నల్గొండ వెళ్లి అక్కడ 16 గ్రామాలను సందర్శించడం జరిగింది. గతంలో కురిసిన వర్షాల వల్ల చాలా చోట్ల రైతులు ఇళ్లను కోల్పోయారు. అక్కడ ఉన్న దళితులు, బలహీన వర్గాల రైతులు ఇళ్లను కోల్పోవడం జరిగింది. వాటిని పునరుద్ధరిస్తామని ఎమ్.ఆర్.ఓ. సర్వే చేసి నివేదికను కలక్టర్‌కి పంపించడం జరిగింది. కానీ ఇంతవరకు ఫైలు అక్కడే ఉంది. ఈ విషయమై రైతులు అడిగారు. గతంలో వర్షాలు, వరదలు వచ్చినప్పుడు కూలిపోయిన ఇళ్ల విషయంలోనూ, పునరావాసం కల్పించే విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఈ విషయమై ప్రభుత్వం ఆలోచించి గతంలో ఇళ్లు కోల్పోయిన వారికి ఇళ్లు తిరిగి నిర్మించే విషయంలో చర్యలు తీసుకోవాలి. 16 మంది చనిపోయినట్లు ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఈ 16 మందికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఇవ్వడమే కాకుండా, ఈ ప్రకృతి వైపరీత్యాల వల్ల చనిపోయే కుటుంబాలకు ఆటోమెటిక్‌గా ఎక్స్‌గ్రేషియా వచ్చే విధంగా ఒక నియమాన్ని పెట్టుకొంటే బాగుంటుంది. 16 మంది చనిపోయారు, వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి అని అనే విధంగా కాకుండా, ప్రభుత్వం రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌ని తయారు చేసి జిల్లా కలక్టర్స్‌కి అధికారం ఇచ్చి, ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు చనిపోయిన వారి కుటుంబాలకు తక్షణమే ఎక్స్‌గ్రేషియా అందించేట్లు నియమావళి రూపొందించాలని కోరుతున్నాను. 57వేల మంది సన్నకారు, చిన్నకారు రైతాంగం నష్టపోయినట్లు ప్రభుత్వం వివరణ ఇచ్చింది. వీరిని ఎట్లా ఆదుకొంటారు. జిల్లాకలెక్టర్స్ నుండి ఎప్పటి లోపు నివేదికలు తెప్పించుకొంటారు. వీటన్నిటి విషయంలో యాక్షన్ ప్లాన్ తయారుచేసి సభ ముందు పెడితే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి (బాపట్ల ):- అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారు 16.3.2006న కురిసిన వడగళ్ల వానవల్ల కలిగిన నష్టాలకు సంబంధించి నివేదిక ఇచ్చారు. గత సెప్టెంబరు, ఆక్టోబరు మాసాల్లో కురిసిన వర్షాల వల్ల జరిగిన నష్టం విషయంలో ఎంత నష్టపరిహారం చెల్లించారో తెలియజేసే నివేదిక ఇస్తే బాగుండేది. 16.03.2006న కురిసిన వడగళ్ల వానవల్ల కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ లోని నాలుగు జిల్లాలు, తెలంగాణా జిల్లాలో నష్టం జరిగింది. కాని మంత్రి గారు అడిగిన రిపోర్టు ని ఒకసారి రెఫర్ చేసుకోవాలి. The District Collectors of Karimnagar, Medak, Nizamabad, Adilabad, Nalgonda, Anantapur have been asked to take immediate action on the issues raised during Zero hour by the Hon'ble Members of Legislative Assembly and submit action taken report to the Government. ఇది ఈ నాలుగైదు జిల్లాలకు సంబంధించి మాత్రమే రిపోర్టు అడిగారు. అంటే, మిగతా జిల్లాల నుండి రిపోర్టు తెప్పించుకోకుండా

ఇచ్చినప్పుడు ఇది సమగ్రమైన స్టేట్‌మెంట్ కాదని చెప్పక తప్పదు. గత సంవత్సరంలో కలిగిన హార్టికల్చర్ పంటలు, పూలు, కూరగాయలు వేసుకొనే చిన్న సన్నకారు రైతులు నష్టపోతే వారికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు బాపట్ల వచ్చినప్పుడు, ఈ వర్షాల వల్ల నష్టపోయిన వారికి 5 లీటర్ల కిరోసిన్ ఇస్తామని వారు చెప్పారు. అది ఇవ్వలేదని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. మేము అక్కడికి వెళ్లినప్పుడు దీని విషయమై ప్రజలు అడుగుతున్నారు. ముఖ్యమంత్రి గారు చెప్పిన ఈ విషయంలో కూడా చెప్పాలని కోరుతున్నాను.

మ. 1.10

ఇరిగేషన్ ఛానెల్స్, రోడ్స్, పంచాయతీ రోడ్స్ అన్నీ డ్యామేజ్ అయ్యాయి. వాటికి సంబంధించిన రిపేర్స్ చేయాలని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. పంటలు నష్ట పోవడంలో ఎకరానికి రైతులు దాదాపు రూ. 5 వేలు లేక 6 వేలు నష్టపోవడం జరిగింది. దాని ప్రభుత్వం వారు రూ. 500 లేక 600 ఇవ్వడం కాకుండా పెంచాలని తమ ద్వారా కోరుతున్నాను. అలాగే నేను పాయింటౌట్ చేసిన విధంగా రిపేర్స్ ఆఫ్ రోడ్స్, రిపేర్స్ ఆఫ్ ఇరిగేషన్ ఛానెల్స్, రిపేర్స్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ సప్లయ్ విషయాలపై ఆలోచించ వలసిందిగా కోరుతున్నాను. ఒక విధంగా మనం గవర్నమెంటును అభినందిచాల్సి ఉంది. కారణం ఇదివరకు, అంటే గత ప్రభుత్వంలో చేసినట్లుగా కాకుండా వెంటనే ఈ హెవీ డ్యామేజెస్‌ను గుర్తించి, అక్కడ నష్ట పోయిన వారికి కావలసిన గుడ్డలు, ఆహారం ఇవ్వడం , ఇళ్లు పడిపోయిన చోట్ల , నష్ట పోయిన వారికి డబ్బు ఇవ్వడం వంటివి చర్యలు వెంటనే చేపట్టడం, చాలా స్పీడ్‌గా చర్యలు తీసుకోవడం జరిగింది. అలాగే నేను మనవి చేసిన విషయాలను గురించి ఆలోచించి తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం ): అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు నా ప్రత్యేక కృతజ్ఞతలు. ఇటీవల కురిసినటువంటి వడగళ్ల వానకు మా ఖమ్మం జిల్లాలో అపారమైన నష్టం జరిగింది. మా వెంకటాపురం మండలంలో మిర్చి పంటకు అపారమైన నష్టం జ రిగింది. వేలాది ఎకరాలలో పంటలు నష్టం జరిగిన చోట నష్టపరిహారం ఇచ్చేందుకు ఇంతవరకూ పరిశీలించ లేదు. గత సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాలకు గోదావరి వరదల కారణంగా ఖమ్మం జిల్లాలో భద్రాచలం నియోజకవర్గం శబరి గోదావరి సీలేరు తదితర ప్రాంతాలలో అపారమైన పంట నష్టం జరిగింది. ఇళ్లు కూలిపోయాయి. సెప్టెంబరు 21వ తేదీన వరదలు వచ్చినపుడు స్వయంగా ముఖ్యమంత్రి గారు అక్కడకు వచ్చి, ఆ ప్రాం తాలను పర్యటించి, నష్టపరిహారం ఇచ్చారు. ఈ మండలాలలో భద్రాచలం, కూనవరం, విఆర్ పురం, చింతలూరు నాలుగు మండలాలలో రైతాంగానికి పంట నష్టం జరిగిన దానికి నష్ట పరిహారం ఇస్తామని అధికారులు చెప్పారు. ఇంతవరకూ 50 శాతం కూడా వారికి అందలేదు. ఇళ్లు కూడా బాగా దెబ్బ తిన్నాయి. 50 శాతం కూడా వాటిని నమోదు చేసుకోలేదు. నమోదు అయిన వాటికి ఇచ్చామంటున్నారు. మా మండలాలల్లో ఇంకా నమోదు చేసుకోలేదు. ప్రత్యేకంగా నష్ట పోయిన వారు వెయ్యి కళ్లతో ప్రభుత్వం తమకు సహాయం చేస్తుందని ఎదురు చూస్తున్నారు. ఎ.జి. కోడేరు, సీతంపేట, చింతరేగుపల్లి, మల్లె తోట నాలుగు గిరిజన గ్రామాలలో నష్ట పరిహారం ఇవ్వాలని అంటున్నారు. ఇంతవరకూ ఆ గ్రామాలలో సగం నష్టం జరిగిన చోట కూడా ఇవ్వలేదు. చెక్కులు వచ్చేయని కలెక్టరు గారు చెప్పారు. ఇంత వరకూ అధికార యంత్రాంగం రిలీజు చేయలేదు. వెంటనే వాటిని రిలీజు చేయాలని కోరుతున్నాను. సెప్టెంబరులో వచ్చిన గోదావరి వరదల వల్ల వరసగా దెబ్బ తిన్నటువంటి పంట నష్టం జరిగిన ఆ 4 గ్రామాలకు కావలసిన బియ్యం, ఇళ్లు, నష్ట పరిహాం ఇవ్వాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి (కోవూరు): అధ్యక్షా, గౌరవ రెవెన్యూ మినిస్టరు గారు స్టేట్‌మెంటు ఇక్కడ ఇవ్వడం చాలా మంచి పరిణామం. వాస్తవానికి వస్తే మా నెల్లూరు జిల్లాలో వరి ధాన్యం కోతకు వచ్చిన పరిస్థితి ఉంది. అకాల వర్షాల వల్ల పెద్ద ఎత్తున పంట నష్టం జరిగింది. ఇది అతి దారుణమైన పరిస్థితి. వాళ్లను ఆదుకోవడం కోసం ప్రభుత్వం తరపున సన్నకారు, చిన్నకారు రైతులకు తప్పకుండా సహాయం చేయాలని, నేను అభ్యర్థిస్తున్నాను. మామిడి తోటలు ఉన్న చోట పూత, పిందె

వచ్చినటువంటి పరిస్థితులలో ఈ అకాల వర్షాల వల్ల పంట బాగా దెబ్బ తింది. అలాగే అరటి తోటలు కూడా బాగా దెబ్బ తిన్నాయి. గత సంవత్సరం నవంబరులో తుఫాను వచ్చిన సందర్భంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నపుడు అరటి తోటలకు చెట్టుకు రూ.50 చొప్పున పరిహారం ఇవ్వడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు రైతు బాంధవుడు కాబట్టి, ఆయన రైతు పక్షపాతంతో వాళ్లకు చెట్టుకు రూ.125 చొప్పున ఇచ్చారు. అదే విధంగా అరటి తోటలకు భారీగా నష్ట పోయిన దానికి పెద్ద ఎత్తున గౌరవ ముఖ్యమంత్రి గారు నష్ట పరిహారం ఇప్పించాలని, ఆ విధంగా సహాయం చేయడం పట్ల వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదే విధంగా చిన్నకారు, సన్నకారు రైతులు ఒక ఎకరంలో చేపలు, రొయ్యల కుంటలను వేసుకుని భారీగా నష్టపోయిన పరిస్థితులు ఉన్నాయి. వారికి కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు సహాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే మత్స్య కార్మికులకు. వారు ఉప్పు కయ్యలు వేయడానికి పూనుకున్నారు, పెద్ద ఎత్తున నష్టపోయారు, వారిని కూడా ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను. అకాల వర్షాలలో మరణించిన వారి కుటుంబాలను ఆదుకోడానికి ప్రభుత్వం తరపున పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని కోరుకుంటున్నాను.

శ్రీ జి. మురళీ రామకృష్ణ (చింతలపూడి): అధ్యక్షా, వడగళ్ల వాన, సైక్లోను గతంలో వచ్చినపుడు ప్రభుత్వం చాలా స్పందించింది. గ్రామీణ ప్రాంతాలలో వారికి సరైన అకౌంట్సు, జవాబుదారీ తనం లేకుండా పోవడంతో పొరపాట్లు చేస్తున్నారు. గత నవంబరులో సైక్లోను వచ్చినపుడు ఉదాహరణకు మా చింతలపూడి నియోజకవర్గంలో చింతలపూడి నియోజకవర్గానికి బదులు చింతలపూడి పంచాయతీ అని పడితే, దాదాపు 19 పంచాయతీలకు నష్టపరిహాం ఫస్ట్ ఫేజ్ ఇవ్వకుండా ఒక పంచాయతీకే నష్ట పరిహారం ఇచ్చారు. దానితో ఆ నియోజకవర్గంలో ఎంతో అలజడిగా ఉంది. మళ్లీ రెండవసారి, సెకండ్ ఫేజ్ పరిహారం వచ్చిందని, చెక్కులు రాసినా గ్రాంట్లు రాలేదని ఆపివేశారు. అలాగే ఇటీవల వచ్చిన సైక్లోను, వడగళ్ల వాన సందర్భంలో సన్ ఫ్లవర్, కాటన్, మేజ్, మ్యాంగో, కాజు అన్నీ కూడా నష్టపోయాయి. కనీసం వాటికి రికార్డులు కూడా తయారు చేయలేదు. ఈ విషయమై ప్రభుత్వం ప్రత్యేకంగా స్పందించాలి. అలాగే సైక్లోనులో గొర్రెలు చనిపోతున్నాయి. ఇటీవల వచ్చిన వ్యాధులకు కూడా చాలా గొర్రెలు చనిపోయాయి. వాటికి కూడా బీమా పెట్టాలి. మనం ఇంతవరకూ పై లెవెల్లోనే చూస్తున్నాము. గ్రామీణ ప్రాంతాలలో సరైన అకౌంట్సు రావడం లేదు. దీని పైన యాక్షను తీసుకుని, ఫస్ట్ ఫేజ్ కాంపెన్సేషన్ వచ్చేటట్లు చేయాలని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, దీనికి సంబంధించి నేను ప్రత్యేకంగా అడ్జర్నుమెంటు మోషనుకు ఈ సభలో ఇచ్చాము. ఏది ఏమయినప్పటికీ మంత్రి గారు స్టేట్మెంటు ఇచ్చారు. అందులో పూర్తి సమాచారం లేకపోవడం కొంత ఆవేదన కలిగిస్తున్నది. మొత్తం మీద రాష్ట్రం మీద 2 లక్షల 58 వేల 152 హెక్టార్సులో పంట నష్టం జరిగింది. అది ఒక్క కరీంనగరు జిల్లాలో 1 లక్షా 79 వేల 419 హెక్టార్సు పంటకు నష్టం అయింది. చాలా దారుణమైన వడగండ్ల వాన పడిన పరిస్థితి ఉంది. నేను స్వయంగా ఇందుర్తి నియోజకవర్గం వెళ్లి చూశాను. అక్కడ పడిన ఒక్కొక్క రాయి, 10 – 15 కేజీల బరువు ఉండే పరిస్థితి ఉంది. దీని వల్ల రైతాంగం కడగండ్ల పాలై నిరాశా నిస్పృహలు అల్లుకుపోయి ఉన్నారు. వాళ్లు మొత్తం దు:ఖ సాగరంలో మునిగిపోయారు. వాళ్ల పరిస్థితి హృదయ విదారకంగా ఉంది. బ్రహ్మాండంగా మామిడి పిందెలు వచ్చే సందర్భంలో ఈ రాళ్లు పడటం మూలంగా మొత్తం రాలిపోయిన పరిస్థితి ఏర్పడింది. బత్తాయి, మిర్చి, ఇతర కూరగాయలు కూడా చాలా నష్టపోవడం జరిగింది. ఒక చోట 20 ఎకరాలలో పొదుపు సంఘాల వారు దోస పంటను వేసుకున్నారు. ఒక ఎకరానికి లక్ష రూపాయలు వస్తాయని ఆశించారు. ఈ వడగండ్ల వాన మూలంగా దోస కాయలకు రంధ్రాలు పడ్డాయి. అంతటి దారుణమైన పరిస్థితి ఉంది. వేయి గొర్రెలు, మేకలు చనిపోయాయి. ఈ పరిస్థితిని చూస్తే హృదయ విదారకంగా ఉంది. ఎక్కడికి వెళ్లినా అక్కడ భోరున ఏడుస్తున్నారు. పశువులు చనిపోయాయి. ఇదివరకు ఎప్పుడూ కూడా ఇంతటి దారుణమైన వడగండ్ల వాన ఎప్పుడూ రాలేదు. ఇళ్ల మీద పెంకులు పగిలిపోయాయి. అలాంటి పరిస్థితులు నేను చూశాను. అంటే ఈ వడగండ్ల వాన ప్రకృతి వికటాట్టహాసం చేసిన తరుణంలో ప్రభుత్వం మానవతా దృక్పథంతో రైతాంగానికి, నష్టాల పాలైన వారికి పాక్షికంగా , పూర్తిగా ఇళ్లు కూలిపోయిన వారిని ఆదుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను. నష్ట పరిహారానికి సంబంధించి, ఇన్పుట్స్ ద్వారా లేదా ఏదో పద్ధతిలో ఇవ్వడం పద్ధతి కాదు. నష్ట

పరిహారం బత్తాయి, మామిడికి హెక్టారుకు రూ.5000 ఇవ్వవలసిన అవసరం ఉంది. వరి పంటకు సంబంధించి రూ.2000 ఇవ్వాలి. పశువులకు, మేకలు, గొర్రెలకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా తప్పనిసరిగా ఆర్థిక సహాయం ఇచ్చి, సబ్సిడీ ఇచ్చి, ఆదుకోవడం ద్వారా ఈ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వ మని, తప్పనిసరిగా వారి ఉనికిని ప్రజలలో కాపాడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, మార్చి నెలలో 3,5,9,10 తేదీలలో పడ్డ వడగళ్ల వాన వలన జరిగిన నష్టం మీద వివరాల స్టేట్‌మెంటు లెజిస్లేచర్ మినిస్టరు గారు ఇస్తామని ఆ రోజు చెప్పడం జరిగింది. ఆ మేరకు ఆ పర్టిక్యులర్ నష్టాలను బేస్ చేసుకుని, వివరాలు ఎంత మేరకు ఉంటే అన్ని వివరాలు తెప్పించడం జరిగింది.
మ.1.20

అందుకని స్టేట్‌మెంటులో ఏమి చెప్పామంటే సర్వేవైజ్ చిన్న, సన్నకారు రైతుల తాలుకా వివరాలు సహాయం పూర్తి వివరాలను మళ్లీ చేయిస్తుంది. ప్రభుత్వం ఆ వివరాలు వచ్చిన తరువాత సిఆర్ఎఫ్ నార్మ్స్ ప్రకారం తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది. ఇవి అన్నీ సభ్యులకు చెప్పడం జరిగింది. అందుచేత స్టేట్‌మెంట్‌లో ఇచ్చిన వివరాలు సమగ్రమైనవని ఈ స్టేట్‌మెంటులోనే చెప్పలేదు. అందుచేత సమగ్రమైనవి కాకపోవచ్చు, సమగ్రమైన సమాచారం వచ్చిన తరువాత సమగ్రమైన సమాచారం మేర వారికి అవసరమైన ఇన్‌పుట్సు సబ్సిడి సిఆర్ఎఫ్ నార్మ్స్ పరిధిలో ఇవ్వడం జరుగుతుంది. అన్నిటికంటే సభ్యులకు ఒక విషయాన్ని నేను మనవి చేయదల్చుకున్నాను. ఈ కెలామిటిస్ వచ్చినప్పుడు, ఇప్పుడు నేను అందరి ఆవేదనను చూశాను. డిఫరెంటు పార్టీస్‌కు సంబంధించిన సభ్యులు వ్యక్తం చేసిన ఆవేదనను అంతా ప్రభుత్వం అర్థం చేసుకుంది. రాష్ట్రంలోనే కాదు దేశంలో కూడా అనేక రాష్ట్రాలలో జరిగినటువంటి విపత్తులవల్ల నష్టాన్ని పూర్తిగా పూడ్చడం అనేది సాధ్యం కాదు. ఇది ఎవరైనా చెబితే సత్యదూరం అని నేను నమ్ముతున్నాను. రాష్ట్ర ప్రభుత్వాలు ఏమి చేస్తాయంటే విపత్తులు జరిగినప్పుడు మళ్లీ యాక్టివిటిస్ ప్రారంబించుకోడానికి అవసరమైనటువంటి ఇన్‌పుట్సుకి కొంత సబ్సిడీ రూపేణా సహాయం చేయడం జరుగుతుంది. నష్టపరిహారం అంతటిని వారికి ఇచ్చేటటువంటి సందర్భం గతంలోకూడా లేదు. ఆ సాంప్రదాయం కూడా లేదు. నిజానికి ప్రభుత్వాలు ప్రకృతి పరంగా వచ్చినటువంటి బీభత్సాల్ని నష్టపరిహారం ద్వారా సమీకరించడం అసాధ్యమని నేను చెప్పదల్చుకున్నాను. మనం కొన్ని నార్మ్స్ రూపొందించుకున్నాము, ఆ నార్మ్స్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం దగ్గర కొన్ని నిధులు ఎవైలబుల్‌గా వుంటాయి. ఈ నిధికి కేంద్ర ప్రభుత్వం వాటా కొంత వుంటుంది, రాష్ట్ర ప్రభుత్వం వాటా కొంత వుంటుంది. ఈ ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు సమకూర్చిన మొత్తం అంతా ఖర్చు అయిపోగా అడిషనల్‌గా కూడా మీట్ అయ్యే పరిస్థితి ఈనాడు వున్నది. ఈ సంవత్సరం మీకు తెలుసు అనేకమైనటువంటి వర్షాలు, వరదలు వచ్చాయి, ఇటువంటి బీభత్సాలవల్ల జరిగినటువంటి సందర్భంలో కొద్దోగొప్పో సహాయాన్ని అందిస్తున్నప్పుడు ఇవి చాలాకపోతే రాష్ట్ర ప్రభుత్వం అడిషనల్‌గా కొంత మొత్తాన్ని అందించే కార్యక్రమం జరిగింది. తెలంగాణా ప్రాంతంలో కొద్దిగా ఎక్కువ వున్నది. కోస్తా ప్రాంతంలో 1, 2 జిల్లాలు, రాయలసీమ ప్రాంతంలోకూడా వుంది. వీటి అన్నిటికి సహాయం చేయడానికి సిఆర్ఎఫ్ నార్మ్స్ పరిధిలో తప్పకుండా చేస్తాము. నోముల నర్సింహయ్యగారు అడిగారు, మేకలు, గొర్రెలు చనిపోయాని, ఈ వివరాలు అన్ని జిల్లా వారిగా తెప్పించవలసిన అవసరం వున్నది. దాంట్లో కొన్ని ఆవులు, ఎడ్లు, వగైరా 2,347 ఇప్పటికే సమాచారం వున్నది. ఇతర జంతువులు కొన్ని 2029 చెప్పారు. బ్రేకప్‌లు కూడా మళ్లీ తెప్పించి సభ్యులకు తెలియచేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. అనేక మంది సభ్యులు ఇళ్ల గురించి ప్రస్తావన చేశారు. ఇళ్ల కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం కెలామిటితో సంబంధం లేకుండానే బీద వాళ్లకి ఇళ్లు కట్టే కార్యక్రమం ఒక వైపున నడుస్తుంది. అది ఐవైపై ఇళ్లు అన్నారు, ఐవైపై ఇళ్లు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చినటువంటి కోటా ఉంటుంది. ఆ కోటా ప్రతి జిల్లాకు మనం బైఫర్‌కేట్ చేస్తాము. జిల్లాలకు యాలకేషన్ చేస్తాము. ఎక్కడైతే జిల్లాలో ఎవైలెబుల్ ఉన్న ఇళ్లు వుండవు ఇట్లాంటి కెలామిటిస్ వచ్చినప్పుడు తప్పనిసరిగా వీరికి ప్రాధాన్యత ఇవ్వమని జిల్లా కలెక్టర్సును కోరడం జరుగుతుంది. ఎబౌవ్ నష్టాలు ఉన్నప్పుడు ఐవైపై నుంచి ఇవ్వడం సాధ్యం కాదు. కనుక మనం ఎలాగు

ఇందిరమ్మ అనేటటువంటి ప్రోగ్రాములో బీదలకు ఇళ్లు ఇచ్చే కార్యక్రమం జరుగుతుందని నేను మనవిచేస్తున్నాను. డిజాస్టర్ మేనేజ్‌మెంటు అథారిటిని ఏర్పాటు చేయమని శశిధరరెడ్డిగారు చెప్పారు, ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి అలాంటి కమ్యునికేషన్ వున్నది. దేశ స్థాయిలో ఒక డిజాస్టర్ మేనేజ్‌మెంటు సంస్థ ఏర్పడింది. రాష్ట్రంలో కూడా ఏర్పాటు చేయాలనే దాని మీద ఒక ఫైల్ సర్క్యులేషన్‌లో వున్నది. పరిశీలన వుంది కనుక సందర్భం వచ్చినప్పుడు దాని మీద నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. నష్టపరిహారం చెక్కుల రూపేణా ఇచ్చారు అంతా ఇబ్బంది అవుతుందని చెప్పారు. అసలు గతంలో ఇచ్చినప్పుడు వాటిలో కొన్ని ఆరోపణలు వచ్చినప్పుడు గౌరవముఖ్యమంత్రిగారు అనేక మంది సభ్యుల అభిప్రాయలు తీసుకొని ఇన్‌పుట్ సబ్సిడి కూడా చెక్‌ల రూపేణా ఇస్తే అవినీతి మధ్యవర్తుల తాలుకా దోపిడి అరికట్టే అవకాశం వుంటుందని చెప్పి ఇట్లాంటి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇవాళ రూరల్ స్థాయిలో కూడా చాలా బ్యాంకు శాఖలు వచ్చాయి. వీలున్నంతవరకు అది మనం కంటిన్యూ చేయడంవల్లనే విమర్శలకు అవకాశం లేకుండా వుంటుందని నా అభిప్రాయం . మీ అందరి సలహాల మేరకు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని నేను మనవిచేస్తున్నాను. అలాగే సిఆర్‌ఎఫ్ నార్మ్స్ ఇన్‌క్రీజ్ చేయమని అడిగారు. గత సంవత్సరంలోనే ముఖ్యమంత్రిగారు మీ అందరి అభిప్రాయలు తీసుకున్నప్పు డు వివిధ ప్రాంతాలలో జరిగిన నష్టాన్ని పరామర్శించడానికి పశ్చిమ గోదావరి జిల్లా వెళ్లినప్పుడు ఒక ప్రకటన చేశారు. దాని ప్రకారంగా జి.ఒ.ఎం .ఎస్.నెం . 1703 తేదీ 30.9.2005 నాడు వచ్చింది. ఈ జి.ఒ ప్రకారంగా గతంలో ఉండే నార్మ్స్ మీద 25 శాతం ఇన్‌క్రీజ్ చేస్తూ ఈ జి.ఒ. వచ్చింది. మళ్లీ ఇది ఇన్‌క్రీజ్ చేయడం సాధ్యం కాదు. ఎవైల్‌బుల్ ఫండ్స్ కూడా చూసుకోవలసిన అవసరం వుంది. పెంచినా దానిని మనందరికి కూడా ఇవ్వలేకపోయినప్పుడు మిగతా వాళ్లకి అన్యాయం చేయడం జరుగుతుంది. ఇట్లాంటి సందర్భాలు రాకుండా మనం ఇప్పుడు ఆగుదాము సందర్భం వచ్చినప్పుడు ఎవైల్‌బుల్ ఫండ్స్ నిర్ధారణ చేసుకొని కేంద్ర ప్రభుత్వం వాటా పెరిగినప్పుడు మనం పెంచే విధంగా చేద్దాము. ఇదే విషయంలో ఎంత నష్టం ఇచ్చారు, ఎన్ని గింజలు పంచినారని అక్బర్‌దుద్దీన్ ఓవైసీ అడిగారు. ఇటువంటి సందర్భంలో బియ్యం గింజలు ఎట్లా ఇస్తామంటే ఒక ప్రాంతంలో కె లామిటీవల్ల ఎవరైనా ఒక పూటో, కూలో నష్టపోతే 10, 20 కిలోలో బియ్యం ఇవ్వమని జిల్లా కలెక్టరుకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ సందర్భంలో ప్రకాశం జిల్లాలో, అనంతపురం జిల్లాలో 4,5 రోజుల క్రితం పంపిణీ చేయడం జరిగింది. ఈ వివరాలు తరువాత సభ్యులకు తెలియచేయడం జరుగుతుంది. వడగండ్ల వాన పడేటటువంటి సందర్భాలు తక్కువ వుంటాయి కనుక ఇది పెద్దఎత్తున బియ్యం గింజలు పంపిణీ చేసే అవకాశం ఇలాంటి సందర్భంలో వుండదు. ఫ్లడ్స్ వచ్చినప్పుడు ఇండ్లలో నుంచి బయటకు పోయే అవకాశం వుండదు కనుక కూలి పనులు దొరకవు కనుకు అలాంటి సందర్భంలో బియ్యం గింజలు ఇచ్చే అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను. 5 లీటర్ల కిరోసిన్ ఇస్తారని ముఖ్యమంత్రిగారు ప్రకటన చేశారని అమలు జరగలేదని వెంకటరెడ్డిగారు చెప్పారు. జిల్లా యంత్రాంగాన్ని అడగడం జరుగుతుంది అలాంటి అస్యూరెన్సు వుంటే అర్హులైనటువంటి వారి అందరికి ఇచ్చేటటువంటి కార్యక్రమం చేయడం జరుగుతుంది. అనేక మంది సభ్యులు వ్యక్తం చేసిన విషయాలు దృష్టిలో పెట్టుకొని 4 రోజుల్లో వచ్చిన వడగండ్లవాన ఇతర వివరాలను సమగ్రంగా పరిశీలన చేసి రాష్ట్ర ప్రభుత్వం తగిన విధంగా నార్మ్స్ ప్రకారం ఆదుకొనే కార్యక్రమం చేస్తుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇతర విషయాలన్నిటిని పరిగణనలోకి తీసుకుంటాము. మీకు తెలుసు రాష్ట్ర ప్రభుత్వం గడచిన 2 సంవత్సరాలుగా గతంలో స్పందించని సందర్భాలు వుండేవి, కాని ఈనాడు మారు మూ ల ప్రాంతాలలో కూడా రైతుని ఆదుకొనే విధంగా ప్రయత్నం జరుగుతోంది.

శ్రీ జి.దేముడు (చింతపల్లి): అధ్యక్షా, వడగండ్ల వాన అనేది ఈ సంవత్సరం పడ్డది కాదు. ప్రతి సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా ఏదో ఒక చోట కంపల్‌సరిగావేసవి కాలంలో పడుతుంది. వేసవి కాలంలోపడడం వల్ల పంటలకు నష్టం వస్తుంది. జంతువులు చచ్చిపోతున్నాయి. రకరకాల సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి, ఎంత నష్టం వస్తుందో మనందరికి తెలుసు. ఏజన్సీలో సీజనల్ జ్వరాలు ఎలా వస్తాయో, ఎండా కాలంలో కూడా వడగండ్ల వాన ఖచ్చితంగా పడుతుంది.

మ.1.30

ఇది ఒక సంవత్సరం కాదు, ప్రతి సంవత్సరం పడుతుంది కనుక తమరిద్వారా గౌరవ మంత్రిగారిని అడిగేదేమంటే ఇటువంటివి సంభవించినప్పుడు రైతులను, ప్రజలను ఆదుకోవటానికి ఏదైనా ప్రత్యేక నిధిని ఏర్పాటుచేస్తారేమో తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ జె. రత్నాకరరావు: మా ప్రాంతంలో మనుష్యులు చనిపోయారు. ఆ చనిపోయిన మనుష్యులకు ఎక్స్‌గ్రేషియా ఇస్తారా అని అడిగాను. దానికి సమాధానం రాలేదు. దయచేసి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. మహీధర్‌రెడ్డి: అధ్యక్షా, షుగర్‌కేన్‌కు గత అక్టోబర్‌లో వచ్చిన వరదలలో నష్టపరిహారంక్రింద ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. షుగర్‌కేన్‌కు విపరీతమైన నష్టం జరిగింది. అది ఒకటి అడుగుతున్నాను. అదేవిధంగా వర్జీనియా పొగాకును ఈరోజు మనం పండిస్తున్నాము. నాటు పొగాకుకు తప్ప వర్జీనియా పొగాకుకు ఒక్క రూపాయి నష్టపరిహారం కూడా ఇవ్వలేదు. దానిగురించి చెప్పాలి. హార్టీ కల్చర్ రెండుసార్లు దెబ్బతినింది. ఉద్యానవనశాఖకు సంబంధించిన ఉత్పత్తులు ఉత్పత్తిచేసే రైతులు కోలుకోవటానికి రెండు, మూడు సంవత్సరాల టైమ్‌పడుతుంది. దానిగురించి కూడా ఒక్క ముక్క చెప్పలేదు. వడ్లు కొనుగోలు కేంద్రాలగురించి అడిగాము. చేతికి వచ్చిన శెనగలపంట చేతికి అందకుండా పోయింది. దానిగురించి కూడా చెప్పాలి.

డా. జి. విజయరామారావు: ఛైర్మన్‌గారూ, మంత్రిగారి రిపోర్ట్‌లో తెలంగాణా 10 జిల్లాలగురించి మెన్షన్ చేశారు. వరంగల్ జిల్లాలోని పంట నష్టం, ఇళ్ల నష్టం, పశువుల నష్టంగురించి ఎక్కడా మెన్షన్ చేయలేదు. రిపోర్ట్ రాలేదా? తెప్పించుకుంటారా? అక్కడ విపరీతమైన పంట నష్టం జరిగింది. మొక్కజొన్న, మామిడి, వరి మొదలగు పంటలకు రాళ్లవానవలన తీవ్రమైన నష్టం జరిగింది. వరంగల్ జిల్లాలో జరిగిన నష్టంపై రిపోర్ట్ తెప్పించుకుని ఆ రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: రత్నాకరరావుగారు హ్యూమన్ లాసెస్‌గురించి చెప్పారు. ఆ సందర్భంగా 16 మరణాలు రిపోర్ట్ అయ్యాయి. ఈ 16 మరణాలు బిలో ది పావర్టీలైన్ ఉంటే ఆపద్బంధు పథకంక్రింద సహాయం అందచేయమని కలెక్టర్‌కు చెప్పటం జరుగుతుంది. అదికానటువంటివారు ఉంటే సి.ఎమ్.ఆర్.ఎఫ్. నుండి వారికి కొద్దోగొప్పో సహాయం అందించే ఏర్పాటుచేస్తాము. డెత్ అనేది ఈ సందర్భంగా కాదని ఎస్టాబ్లిష్ అయితే నిబంధనలు అనుమతించవు కాబట్టి చేయలేము. వరంగల్ వివరాలు లేవని గౌరవసభ్యులు చెప్పారు. వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. కెలామిటి నష్టాన్ని వరంగల్‌నుండి తీసుకుంటాము. తప్పనిసరిగా వారందరినీ సి.ఆర్.ఎఫ్. నార్మ్స్ ప్రకారం ఆదుకుంటాము. దేముడుగారు మాట్లాడుతూ ప్రత్యేకంగా ఈ కెలామిటీకి సంబంధించి సి.ఆర్.ఎఫ్. నార్మ్స్‌క్రింద ఒక ఫండ్ ఉండాలన్నారు. దీంట్లో వడగండ్ల వానకు కేటాయించటం సాధ్యంకాదు, అవసరం లేదు. డబ్బు ఒకదానినుండే తీసుకోవాలి కాబట్టి దీంట్లో మరొక హెడ్ పెట్టినా ఉపయోగం ఉండదు. వడగండ్లవానకు, వరదలకు, గాలికి ఒక్కొక్కటి పెట్టటానికి వీలుండదు. ఒక్కొక్క సందర్భంలో ఒక్కొక్క రకమైన నష్టం జరుగుతుంది. జరిగిన నష్టాన్నిబట్టి సందర్భం వచ్చినప్పుడు ఇన్‌క్రీజ్‌చేసుకోవటానికి అవకాశం ఉంది.

మహీధర్‌రెడ్డిగారు మాట్లాడుతూ షుగర్‌కేన్, టొబాకో మరికొన్నింటిగురించి ప్రస్తావించారు. షుగర్‌కేన్ వడగండ్ల వానవలన పెద్దగా నష్టపడిందని అనుకోను. ఏదిఏమైనప్పటికీ వారు చెప్పిన విషయాలను నోట్‌చేసుకున్నాను, పరిశీలిస్తాను.

శ్రీ ఎమ్. మహీధర్‌రెడ్డి: అధ్యక్షా, షుగర్‌కేన్‌కు నష్టం జరిగిందని నోట్‌లో చూపించారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఒక రాష్ట్రంలో జరిగిన సంఘటనలను అంచనా వేసేది నష్టం. నష్టం అంతా కూడా సి.ఆర్.ఎఫ్. కాన్‌సెప్ట్స్ పర్మిట్ చేయవు. ఉదాహరణకు రూ.5,000 దాటినవారికి నష్టపరిహారంగాని, ఇన్‌పుట్ సబ్సిడీగాని

చెల్లించము.  నష్టపరిహారం లెక్కవేయటం ఒక అంశం, ఎలిజిబిలిటి ప్రకారం ప్రభుత్వం సహాయం అందించటం మరొక అంశం. అందువలన నష్టపరిహారాన్ని లెక్కవేయటానికి, దీనికి సంబంధం లేదు.

CHAIRMAN:  The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, i.e., Thursday, the 23rd day of March, 2006.

(Then the House adjourned at 1.35 p.m. to meet again at 8.30 a.m. tomorrow, i.e., Thursday, the 23rd day of March, 2006.)